ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారము, సెప్టెంబర్ 04, 2008

ఐదవ సమావేశము, సంపుటము V నంబరు 7

సర్వధారి నామ సంవత్సర భాద్రపద శు. 5.

**THURSDAY, THE 4TH SEPTEMBER, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.7**

**13 BHADRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## గురువారము, సెప్టెంబర్ 04, 2008

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము ః

వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. ప్రకటనలు ః

 1. 2008, సెప్టెంబర్ 4వతేదీ మధ్యాహ్నం 3 గం.లకు జరుగనున్న సెమినార్ గురించి.
 2. వైద్య విద్యా శాఖ మంత్రిగారి సబ్జెక్టు ఆరోగ్య శాఖామంత్రిగారు చూడడం గురించి.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః
4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు.
5. 70వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు.

కృష్ణా జిల్లా, కాట్రేనిపాడులో అటవీ భూమి ఆక్రమణ గురించి.

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః
7. పత్యేక ప్రస్తావనలు ః

 1. కులాంతర వివాహం చేసుకున్నవారి సంతానానికి రాజకీయ రిజర్వేషన్లు వర్తించడం గురించి.
 2. ఏ.పి. ట్రాన్స్‌కో సి.ఎమ్.డి. (అజయ్ కలాం) పై చర్య గురించి.

8. లఘు చర్చ ః

ప్రభుత్వ భూముల అమ్మకం, కోస్టల్ కారిడార్, ప్రత్యేక ఆర్థిక మండళ్ళపై చర్చకు మంత్రుల సమాధానం.

9. సభా కార్యక్రమం ః

ఉపాధ్యాయుల సమస్యపై సంబంధిత మంత్రితో సమావేశం గురించి.

10. ప్రభుత్వ బిల్లులు ః

 1. 2008, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.
 (శాసన సభ ఆమోదించిన విధంగా) (ఆమోదించబడినది.)
 2. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు.
 (శాసన సభ ఆమోదించిన విధంగా)
 3. 2008, ఆంధ్రప్రదేశ్ నరగరాభివృద్ధి సంస్థ ( సవరణ) బిల్లు.
 (శాసన సభ ఆమోదించిన విధంగా)
 4. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక ట్రామ్ మార్గాల (నిర్మాణం, నడుపుట, నిర్వహణ) బిల్లు.
 (శాసన సభ ఆమోదించిన విధంగా.)
 ... ఆమోదించబడినది.

11. అనుబంధము.


* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2008, సెప్టెంబరు 4వ తేదీ, గురువారం**

**(సభ ఉ. 10.00 గం.లకు ప్రారంభమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి.**

ఉ. 10.00

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, I have given one adjournment motion. సార్, కొత్తగా భారత దేశంలో ఆత్మ గౌరవానికి సంబంధించినటువంటి సమస్య . భారత దేశం సార్వభౌమాధికారంలో మనం కూడా భాగస్వాములమే . పార్లమెంటరీ చరిత్రలో మనం కూడా అంతర్భాగమే . నేను కూడా మలేషియా వెళ్లి వచ్చాను అధ్యక్షా . మన భారత దేశం యొక్క ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా మనకు అన్ని విషయాలు చెప్పకుండా ఒప్పందం చేసుకుంటున్నారు, దీని వల్ల వచ్చే నష్టం మనం అనుభవించవలసి వస్తుంది .

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, రైతుల ఋణ మాఫీ గురించి ఇంకా రైతులలో ఆందోళన ఎక్కువగా ఉంది, ఈ యొక్క సెషన్ కూడా అయిపోతోంది కాబట్టి రైతులు ఋణ మాఫీ గురించి కోరారు . ఇది ఏమిటంటే instructions ఇచ్చారు, ఆ instructions ప్రకారంగా 31.3.2007 వరకు loans బకాయిలు ఉన్న వాళ్లందరికీ కూడా షెడ్యూల్డ్ బ్యాంక్సు వాళ్లందరికీ వర్తింపజేశారు . కాని కో-ఆపరేటివ్ బ్యాంక్సు మాత్రం 2006 డిశంబర్ 31 తేది నాటికి over-due ఉన్న వాళ్లను మాత్రమే allow చేశారు . దానివల్ల మొత్తం అంతా కూడా నష్టపోయే పరిస్థితి ఉంది .

MR.CHAIRMAN: Tomorrow we are taking up this matter

శ్రీ దాడి వీరభద్రరావు: ఈ మ్యాటర్ లేదు సార్ . అధ్యక్షా, కో-ఆపరేటివ్ సంస్థలు దీనివల్ల దెబ్బ తిన్నాయి. రైతులు కూడా 80% ఇంకా రాలేదు . దీనివల్ల APCOB కూడా చాలా నష్టపోయే పరిస్థితి వచ్చింది, మొత్తం రైతులంతా నష్టపోతున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఈ సబ్జెక్టు రేపటికి పోస్టు చేస్తాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, ఏకోపాధ్యాయ ఫెడరేషన్ వాళ్లు పది వేల మంది ఉపాధ్యాయులతో పెద్ద ప్రదర్శన చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల నుంచి గవర్నమెంటు ఒప్పుకొని ఒక్క అగ్రిమెంటు మీద కూడా జి.ఓ లు రాలేదు . మంత్రిగారు స్వయంగా హౌజ్‌లో ఇచ్చిన వాగ్దానాలు కూడా ఎయిడెడ్ ఆక్ట్‌కు ప్రాస్‌పెక్టస్ అంతా కూడా దాని మీద రాలేదు . దాని మీద రాష్ట్రంలో ఉండే ఉపాధ్యాయులు మొత్తం ఆందోళన చేస్తున్నారు . ఆ విషయాన్ని చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం, దాన్ని ఆమోదించాలని కోరుతున్నాం అధ్యక్షా .

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, నేను కూడా వాయిదా తీర్మానం ఇచ్చాను . ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి . ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడం కోసం చర్చించాలని వాయిదా తీర్మానం ఇచ్చాను .

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, మా వాయిదా తీర్మానం గురించి అడుగుతున్నాను .

MR.CHAIRMAN: I have dis-allowed already.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, వాయిదా తీర్మానానికి అవకాశం కల్పించనందుకు మేం నిరసన తెలియజేస్తున్నాం .

**ప్రకటనలు**

1. 2008 సెప్టెబరు,4వతేదీ మ.300 గం.లకు జరుగనున్న సెమినారు గురించి.
2. వైద్య విద్యాశాఖ మంత్రిగారి సబ్జెక్టు ఆరోగ్య శాఖామంత్రి చూడటం గురించి.

MR.CHAIRMAN: .1) I am to announce to the House that the Seminar on "Sanitation Challenge and International year of Sanitation" is arranged under the auspices of Andhra Pradesh Legislators' Forum for Human Development and MDGs at 3.00 p.m. today the 4th September, 2008 in Committee Hall Ino.1 Andhra Pradesh Legislative Assembly. The Officials of UNICEF are participating in the Seminar. All the Members are requested to attend and participate in the Seminar.

2) I am to announce to the House that I have received a communication from Hon'ble Chief Minister informing that Smt. Galla Aruna Kumari, Minister for Medical Education & Health Insurance will not be able to attend the Council on 4.9.2008 and her subjects are assigned to Sri S. Chandrasekhar,, Minister for Health & Family Welfare for the purpose of business in the Council during her absence.

నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

**ప్రైవేటు జూనియర్ కళాశాలలలో రిజర్వేషను నియమావళి**

ప్రశ్న నెం . 61(1419)

శ్రీ పాలడుగు వెంకటరావుః

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రైవేటు జూనియర్ కళాశాలలు అడ్మిషన్లలో రిజర్వేషను నియమాన్ని అమలుపరచడం లేదనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ ఆర్ . చెంగారెడ్డి )**

అ ) అటువంటి ఫిర్యాదు లేవీ ప్రభుత్వానికి అందలేదు .

ఆ ) రీజినల్ ఇన్‌స్పెక్షన్ అధికారులు ఈ విషయంలో ప్రైవేటు కళాశాలల అడ్మిషను రిజిష్టర్లను తనిఖీ చేస్తున్నారు .

శ్రీ పాలడుగు వెంకటరావుః అధ్యక్షా, నేను అడిగింది ఈ రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్సు ఇంటర్మీడియట్ కానివ్వండి లేక పదవ తరగతి కానివ్వండి, వీళ్లందరు రిజర్వేషన్ నియమాన్ని పాటించకపోవడం వల్ల

EAMCETలో కాని, ఇంజనీరింగులో కాని, మెడికల్‌లో కాని కుర్రాళ్లందరు అవకాశాలు deprive అవుతున్నారు . నేను గవర్నమెంటును ఏమడుగుతున్నానంటే కొంత రెస్పాన్సిబిలిటీ వాళ్లను తీసుకోమనండి, దాంట్లో మీరు rule of reservation 14% పెడతారా లేక 20% పెడతారా? వాళ్ల దగ్గర ఎంత డబ్బు ఉందనేది మీరు add చూస్తే మీకు అర్థమౌతుంది . లేకపోతే T.Vలలో వచ్చే add చూస్తే మీకు అర్థమవుతుంది . దీనికి సంబంధించి మీరు చెప్పిన సమాధానం రిలవెంటుగా లేదు . గవర్నమెంటు ఒక stand తీసుకోవలసిన అవసరం ఉంది . వెంకట్రాం గా రి హయాంలో stand తీసుకున్న దశలో వచ్చి మీరు తప్పకుండా rule of reservation అమలు చేస్తామని చెప్పినందువల్ల ఆగిపోయింది . ఇప్పుడు కనీసం రెండు సెక్షన్స్‌గా చీలిపోతున్నటువంటి ఈ సమాజంలో కొంతమందికైనా మీరు కనుక rule of reservation పాటిస్తే కనీసం లక్ష మంది కుర్రవాళ్లకు అయినా మంచి ఎడ్యుకేషన్, మంచి ఆహారం దొరికే అవకాశం ఉంది . మనం చేసే రెసిడెన్షియల్ స్కూల్స్ (నవోదయ స్కూల్స్) మనకు ఉన్నాయి . కాబట్టి మిమ్మల్ని నేను అడిగేదేమిటంటే rule of reservation ఏ పర్సెంటేజ్ పెడతారు అనేది మీరు మరియు మీ డిపార్టుమెంటు మాట్లాడుకోండి . కాని ఖచ్చితంగా rule of reservation ఉండాలి . బీద పిల్లలు పరీక్ష ద్వారానా లేక ఏ విధంగా అన్నది మీ మొడాలిటీస్ మీరు చేసుకోవచ్చు . అసలు ఏమీ లేదు వాళ్ల ఇష్టం వచ్చినట్లు వాళ్లు చేసుకోవచ్చు, వాళ్లకు ఏ రకమైన బాధ్యత లేదు అంటే Income Tax తప్ప ఇంకొక బాధ్యత ఇందులో ఎవరికీ లేదు . కాబట్టి తప్పకుండా మీరు దీని మీద ఆలోచించాల్సిన అవసరం ఉంది .

శ్రీ బి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రివర్యులు ఫిర్యాదు లేదు అని అంటున్నారు . ఇక్కడ ఫిర్యాదు క్వశ్చన్ కాదు అధ్యక్షా . రోజు రోజుకు ప్రైవేట్ యాజమాన్యంలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల సంఖ్య పెరిగిపోతోంది . రిజర్వేషన్ ఇచ్చి SC, ST, BC పిల్లలను అందులో చేర్పించడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా లేదా? కాబట్టి ఫిర్యాదు ఇచ్చారా లేదా అన్నది ముఖ్యం కాదు. అలాంటిది ఉంటే బీద విద్యార్థులకు మంచి లాభం జరుగుతుందనేదే మా ఉద్దేశ్యం . ప్రభుత్వానికి ఆ ఉద్దేశం ఉన్నదా లేదా అనేది తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం కూడా ఎవరైతే పేద పిల్లలు SC,ST, BC ఉన్నారో వాళ్లందరికి కూడా ప్రోత్సాహ పథకాన్ని ప్రవేశపెట్టి కార్పోరేట్ కళాశాలల్లో వాళ్లకు కూడా భాగస్వామ్యం ఏర్పాటు చేయడం గురించి ప్రభుత్వమే ప్రత్యేక పరిశీలన చేస్తున్నది . ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తూ దీన్ని మరింత పెంచి అంటే ఎవరైతే వెనుకబడిన వర్గాలు, ఎవరైతే పేద విద్యార్థులు ఉన్నారో వాళ్లకు ప్రభుత్వమే ఫీజులు భరిస్తూ ప్రైవేటు కళాశాలలను అభినందిస్తూ దీన్ని మరింత పెంచవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని రిక్వెస్ట్ చేయడం ఏమిటంటే మనం ఎలాగూ ప్రైవేటు కాలేజెస్‌ను పోగొట్టుకునే పరిస్థితిలో లేము . ఇప్పుడు ప్రభుత్వం SC,ST, BC లకు సంబంధించిన రిజర్వేషన్స్, స్కాలర్‌షిప్స్ ప్లస్ ఫీజు రీయింబర్స్‌మెంటు కూడా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది . మనం పర్మీషన్ (recognition) ఇచ్చేటప్పుడే ఒక పాయింట్‌గా ఇది పెట్టి రిజర్వేషన్ పాటిస్తేనే మీ అనుమతిని మంజూరు చేస్తాం అనేటటువంటి కండీషన్ పెట్టి ఇచ్చేటటువంటి పద్ధతిలో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను .

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కలాశాలల యొక్క నిబంధనలను రిజర్వేషన్ పాటించాలన్నట్లుగా ఎక్కడా నిబంధన లేదు . మంత్రిగారు మాకు అటువంటి ఫిర్యాదులే రాలేదు అనే మాట చెబుతున్నారు . మనం రికగ్నీషన్ ఇస్తున్న సందర్భంగా అటువంటి కండీషన్ మాత్రం లేదు . కేవలం జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలే కాకుండా పాఠశాలల స్థాయిలో కూడా ఎన్నో ప్రైవేట్ యాజమాన్యాలు వస్తున్నాయి . ఆ

పాఠశాలలలో కూడా ఇటువంటి రిజర్వేషన్ సిస్టం అనేది లేదు . Moreover SC పాఠశాలలు, BC పాఠశాలలు అదే విధంగా ST పాఠశాలలు కూడా మనం నిర్వహిస్తున్నాం, దాంట్లో మాత్రం రిజర్వేషన్ నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి .

MR.CHAIRMAN: You come to the supplementary.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: Yes, సప్లిమెంటరీ ఏమిటంటే పాఠశాలల్లో కాని కళాశాలల్లో కాని మన ప్రభుత్వం వాటి రికగ్నీషన్ ఇస్తున్నప్పుడు ఏమైనా నిబంధన ఉన్నదా? ఉంటే దాన్ని అమలు పరుస్తున్నారా అనేది స్పష్టంగా వివరణ ఇవ్వాలని కోరుతున్నాను .

ఉ. 10.10

శ్రీ ఆర్. చెంగా రెడ్డి: అధ్యక్షా, రాజ్యాంగంలోనే ఈ రిజర్వేషన్‌కు సంబంధించి ఆర్టికల్ 15 (5) Constitution of India, రాష్ట్రానికి అధికారాలు ఇచ్చిన మాట వాస్తవమే. దీనిలో Andhra Pradesh Educational Institution (Establishment, Recognition, Administration and Control) of Institution of Higher Education Rules, 1987, లోని రూల్ 14(vii), ఇది చాలా ముఖ్యమైనది. ఏమిటంటే ''the admission of students into various courses shall be as per the rules of admission prescribed by the Government, the Board of Intermediate Education, University concerned from time to time while making admission, the Rule of Reservation shall be scrupulously followed. The intake of students shall not exceed the prescribed limits of the strength. The Principals of the Institutions shall be personally held responsible for violation of Rules of admission. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు పరచాలనే ఉద్దేశంతో వుంది. ఇందులో ఏమి సందేహ పడాల్సిన అవసరం లేదు. SCలకు 15%, STలకు 6%, BCలకు 29% మరియు Physically Handicapped వాళ్లకు 3% Horizontal Reservation కూడా జరుగుతుంది. కానీ, ఇంతకు ముందు శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు, రిజర్వేషన్ విధానాన్ని అడ్మిషన్ టైమ్‌లోనే సక్రమంగా, ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుంది. The Board of Intermediate Education issues admission schedule every year in the beginning of the academic year. The Board is specifically informing all the Principals of Government, Private aided, Private Unaided, Cooperative and Incentive Junior Colleges in the State that admission should be made according to the Rule of Reservation. As per the affiliation of conditions No.3. the admission shall be made as per the Rules of Reservation, if, the Rules of Reservation are not followed, the admissions so far made are liable to be set aside, besides the Managements are liable to be suspended. ఈ విధంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలనే ఉద్దేశంతో స్ట్రిక్ట్ నిబంధనలను కూడా ప్రభుత్వం ఇస్తుంది. కాబట్టి గౌరవ సభ్యులు ఆ విషయంలో సందేహపడాల్సిన అవసరం లేదని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను తూ.చ.తప్పకుండా పాటించడం జరుగుతుంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు: ఇప్పుడు మంత్రి గారు జి.ఓ. ఉందని చెప్పారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రైవేటు విద్యా సంస్థలో కానివ్వండి, లేకపోతే హైద్రాబాద్‌లో వున్నటువంటి ప్రైవేటు కాలేజీని కావాలంటే ఆకస్మిక తనిఖీ చేద్దాం. మీరు కూడా రండి. ఒకే ఒక్క కాలేజీలో ఏ ఇద్దరినైనా తీసుకోవడం జరిగిందేమో విచారించండి. నేనడిగేదేమిటంటే, అక్కడ హాస్టల్స్ నిర్వహించబడుతున్నాయి. వాళ్లు ఎంత జీతం తీసుకుంటున్నారు. నలభై ఐదు వేలు యాభై వేల రూపాయల ఇక్కడ వసూలు చేస్తున్నారు. కాలేజీలు స్ట్రిక్ట్‌గా జి.ఓ.ను అమలుపరుస్తున్నారని ఏ విధంగా మంత్రి గారు సమాధానం చెబుతున్నారో నాకర్థం కావడం లేదు. హాస్టల్ వుండి బయటి నుండి విద్యార్థులు రాని పరిస్థితి కనబడినప్పుడు ఏ విధంగా

జి.ఓ. ను అమలు పరుస్తారు. పరీక్షలానంతరం విద్యా సంస్థలు ర్యాంకుల విషయంలో ప్రకటనలు గుప్పిస్తారు కదా. అటువంటప్పుడు విద్యార్థులు ఏమవుతున్నారు. ఈ విధంగా discriminationను నివారించడానికి, తగ్గించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు గైకొంటుందా అని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. సెక్రటరీ గారు చెప్పినటువంటి విషయం నాకవసరం లేదు. The Government will it take up the issue on the basis of social justice. అవునా, కాదా అనే మాటను సూటిగా చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. కావున, ఈ విషయంలో ప్రభుత్వం అనవసరంగా ప్రైవేటు యాజమాన్యం వారికి కాలేజీలు, స్కూళ్ల ఏర్పాటుకు అనుమతినిచ్చి, ఒక్క బాధ్యతను మొత్తం మనమీద వేసుకుని మనం విద్యార్థులకు న్యాయం చేయలేం. కొంత బాధ్యత వారిపై ఉంచాలి. ఆహార విషయంలో కూడా కొంత బాధ్యత వారిపై వుండాలి. బోర్డింగ్, లాడ్జింగ్ తదితర విషయాలపై వారికి బాధ్యత వుండాలి. ఏ బాధ్యత లేకుండా, సెక్రటరి గారిచ్చిన దాన్ని ఆధారం చేసుకోకుండా ఒకసారి విచారించమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, కావాలంటే ఈరోజే హైద్రాబాద్ నందలి ప్రైవేటు కాలేజీకి వెళ్లి ఆకస్మిక తనిఖీ చేద్దాం. మీరు కూడా మాతో రండి. విషయం తెలుస్తుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, తప్పక ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే కూడా చర్యలు తీసుకుంది. రీజినల్ ఇన్స్‌పెక్షన్ అధికారులు ఇప్పటికే వారు పిరియాడికల్‌గా check up చేస్తున్నారు. ఇంకా వాటిని స్ట్రీమ్ లైన్ చేసి, ఇంటర్మీడియేట్ బోర్డుకు కూడా అధికారాలిచ్చి, పకడ్బందిగా ఎటువంటి అవకతవకలు జరుగకుండా చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యం. మాణిక్ రావు: సార్, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వాధికారులు, అందరూ బాగున్నారు. రూల్స్, నిబంధనలు అన్నీ కూడా బాగున్నాయి. మంత్రి గారు కూడా బాగున్నారు. అక్కడ ప్రాక్టికల్‌గా చూసినట్లయితే, is there any machinery to check the issue? సిటిలోనే కాదు ఎక్కడ కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలవడం లేదు. సభ్యులు కరెక్టుగానే మాట్లాడారు. తాండూరులో కూడా పరిస్థితి అంతే. ఇంకో విషయమేమిటంటే మైనారిటీస్ కాలేజీలపై ఏమైనా ప్రభుత్వానికి అజమాయిషి వుందా. వాళ్లు ఏమైనా చేయవచ్చు. సిటికి మూడు కిలోమీటర్ల దూరంలో మైనారిటి కాలేజీ వున్నది. కావాలంటే పర్యవేక్షించండి. వున్న మైనారిటీ కాలేజీల జాబితాలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నందు 11 మైనారిటీస్ కాలేజీలు వున్నాయి. ఎవరన్నా వాటిపై అజమాయిషి చేశారా, అటువంటిదేమైనా వుంటే సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. Whether, the Government have got any machinery to check the Educational Institutions?

శ్రీ ఆర్.చెంగారెడ్డి : అధ్యక్షా, తప్పక ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను తూ.చ. తప్పకుండా పాటించడం జరుగుతుంది. దీనిపై తగిన చర్యలు తీసుకుని, ఏ విధంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పకడ్బంది చేయగలదో, ఆ విధానాన్ని ప్రభుత్వం అవలంభిస్తుందని నేను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN : Next Question by Mr. Cherupally Seetharamulu.

**నల్గొండ జిల్లాలో పారిశ్రామిక కాలుష్యం**

ప్రశ్న నెంబరు. 62 (1413) శ్రీ చెరుపల్లి సీతారాములు

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ ) నల్లగొండ జిల్లాలోని బీబీనగర్, భువనగిరి, చౌటుప్పల్, పోచంపల్లి, బొమ్మలరామారం, యాదగిరి గుట్ట, ఆలేరు ప్రాంతాలలో నెలకొల్పిన రసాయన, ఇతర పరిశ్రమల వల్ల గాలి, భూగర్భ జలాలు కలుషితమైన విషయం వాస్తవమేనా ?

ఆ ) ఈ కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యం, వ్యవసాయ దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడడమే కాకుండా పశువులు మరణిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ ) పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులలో చిత్తశుద్ధి లేని విషయం కూడా వాస్తవమేనా ?

ఈ ) అయితే, ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య లేమిటి ?

<u>అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి, (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు).</u>

అ ) లేదండి.

ఆ ) లేదండి.

ఇ ) లేదండి. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిపై ప్రాంతాలలో వున్న పరిశ్రమలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ కాలుష్య నియంత్రణ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించడానికి, మరింత మెరుగుదల అవసరమైన ప్రస్తుత కాలుష్య నియంత్రణ వ్యవస్థల స్థాయిని పెంచడానికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నది.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు అంతా బాగుంది. ఏది ఇబ్బంది లేదనే విధంగా సమాధానం వచ్చింది. మంత్రి గారిని నేనడుగుతున్నాను. ఏమిటంటే, ఈ మధ్యన జ్యోతిగూడెం, యస్.లింగోటం, బీబీనగర్, ఈ మూడు మండలాలు, ప్రాంతాల్లో నిర్మితమైనటువంటి పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన చేస్తే, వాటిని మూసివేసిన విషయం వాస్తవమేనా. అయినట్లైతే, వాటి వివరాలను వెల్లడించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రెండవ విషయమేమిటంటే, అందరు అధికారులు sufficient గా వున్నారు. రెగ్యులర్‌గా అధికారులు మానిటరింగ్ చేస్తున్నారని మంత్రిగారు సమాధానం చెప్పారు. కానీ, అది సత్యదూరం. అసలు జిల్లా కేంద్రాల్లో అధికారులే వుండడం లేదు. ఉదాహరణకు నల్లగొండ జిల్లాలో ఇద్దరు అధికారులు మాత్రమే వున్నారు. ఆ ఇద్దరు అధికారులకు కావలసిన వసతులు లేక, ప్రజలిచ్చినటువంటి దరఖాస్తులను చెత్తబుట్టలో వేయడం తప్ప, వారు ఏ విధమైనటువంటి చర్యలు గైకొనడం లేదు. ప్రజల యొక్క ఆరోగ్యాన్ని, సంరక్షణను పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏమని ప్రశ్నిస్తే, సిబ్బంది లేరని, కావల్సిన యంత్రాంగం లేదని, ఎక్కడికెళ్లాలనే విధంగా వారు చెబుతున్నారు. వీటి విషయమై గౌరవ మంత్రి గారిని సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వెళ్లుతుంటే, బీబీనగర్‌వద్దకు రాగానే అక్కడి పరిశ్రమల కాలుష్యం వల్ల భరించలేని వాసన వస్తుంది. ఈ విషయం అందరికి తెలిసిందే. విషయాన్ని తెలుసుకోవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. అంతే కాకుండా, ఈ మధ్యనే బీబీనగర్ మధ్యన వున్నటువంటి కొండమడుగు

గ్రామం వద్ద లభ్యమవుతున్నటువంటి నీరును ఇటీవల పరీక్షించడం జరిగింది. జరిగితే అక్కడ పరిశ్రమలు వెదజల్లుతున్న వ్యర్థపదార్థాలలో క్రోమియం వున్నదని, చాలా విషపదార్థాలున్నాయని, ఇది క్యాన్సర్ వ్యాధి రావడానికి దోహదపడుతుందనేటటువంటి నివేదికలను ఇవ్వడం జరిగింది. అంటే పఠాన్‌చేరు ప్రాంతం ఏ విధంగా విషపూరితమైందో, బీబీనగర్ వద్ద కూడా నీరు విషపూరితంగా తయారవుతోందనిపిస్తుంది.

ఉ. 10.20

ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఏం చర్య తీసుకున్నారు? తీసుకోదలచుకుంటే ఎన్వైరన్‌మెంట్ వారు ఎసెస్‌మెంట్ రిపోర్టు ఏదైనా ఇచ్చారా? లేకపోతే ఈ కేసును వారికి రిపోర్టు చేసే ఉద్దేశ్యం ఉందా అని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, పటాన్‌చెరులోని పాశమైలారం, ఇస్నాపూర్ ఈ రెండు మూడు గ్రామాలలో మేట్రిక్స్ , న్యూలాండ్, అరబిందో, అల్‌కబీర్ రుద్రారం ఏరియా. ఈ ఇండస్ట్రీస్ ద్వారా వచ్చిన కాలుష్యాన్ని బట్టి చూస్తే ఆ ప్రాంతంలో ఎవరూ నివశించే పరిస్థితి లేదు. వారం రోజుల కింద కేశారం, ఇస్నాపూర్ గ్రామస్తులు ధర్నా కూడా చేశారు. దాని మీద నేను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆఫీసుకు పోయి, ఆఫీసర్లకు చెప్పడం జరిగింది. కాని దాని మీద ఎలాంటి చర్యలూ లేవని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. దాని కంటే ముందు, నేషనల్ హై వేకు నాలుగు కిలోమీటర్ల లోపల అల్‌కబీర్ వుంది. దాని నుంచి వచ్చే దుర్గంధం నేషనల్ హై వే మీద ఎవరూ భరించలేని పరిస్థితిలో వుంది. అధికారులు ఏ మాత్రం చెక్ చేయడం లేదని, మంత్రి గారికి, అధికారులకు తెలియజేస్తున్నాను. దయచేసి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయ రామ రాజు : అధ్యక్షా, సీతారాములు గారు ఏవైతే అడిగారో వాటికి సంబంధించి మా డిపార్ట్‌మెంట్ చేస్తున్న కార్యక్రమాలన్నీ మేము చెప్పాము. వారే చెప్పారు, కొన్ని పరిశ్రమలను క్లోజ్ చేశామని. For example, అక్కడ వుండే రెడ్ కేటగిరీ కిందకు వచ్చి, కాలుష్యాన్ని వెదజల్లే ఎమ్ఎస్ ఆర్కిమిడిస్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్, జ్యోతిగూడా; కలాం లేబరేటరీ ప్రైయివేట్ లిమిటెడ్, మాంటినా లేబరేటరీ ప్రైయివేట్ లిమిటెడ్, కొండమడుగు గ్రామం, బీబీనగర్; సుప్రజా ఫార్మసీ ప్రైయివేట్ లిమిటెడ్, జ్యోతి గూడెం గ్రామం . వీటికి అక్కడ వుండేటువంటి స్థానికుల కంప్లైంట్ వల్ల మా డిపార్ట్‌మెంట్ పీరియాడికల్ చెకప్ చేసి వాటిని మూసి వేయడం జరిగింది. గతంలో గౌరవ సభ్యులు చెప్పిన ఒక ఇండస్ట్రీని కూడా క్లోజ్ చేయడం జరిగింది. పరిశ్రమలు ఎక్కడైనా పెడితే అక్కడ కొన్ని కారణాల వల్ల కాలుష్యం వెదజల్లడం జరుగుతుంది. ఆ కాలుష్యం వెదజల్లకుండా ఏదైతే అవసరమైన ఎక్విప్‌మెంట్ కావాలో దానిని మా డిపార్ట్‌మెంట్ పెడుతోంది. కాలుష్యాన్ని ఆ విధంగా తగ్గిస్తున్నాము. ఏ వైనా పరిశ్రమలు మా మాటను కాదని, బేఖాతరు చేస్తే వాటిని నిర్దాక్షిణ్యంగా మూసి వేస్తున్నాం . ఇటీవల హైదరాబాద్ కాటేదాన్ వద్ద 103 ఇండస్ట్రీస్‌ని ఒకేసారి క్లోజ్ చేశాము. అ లా మూసి వేస్తే, తర్వాత కొందరు వచ్చి కార్మికులు రోడ్డున పడుతున్నారని కూడా అంటున్నారు. అందువల్ల ఇండస్ట్రీస్ నుంచి ఏర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్, దుర్గంధం వంటివి, గౌరవ సభ్యులు చెప్పినట్లు, కలిగితే వాటి మీద తప్పకుండా చర్య తీసుకుంటాం .

అలాగే పెద్దలు చుక్కా రామయ్య గారు చెప్పారు. Certainly, I will refer this issue to the concerned Department and I will see that necessary action is taken-up.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ చుట్టు ప్రక్కల పరిశ్రమలు నెలకొల్పుతున్నారు. వీటికి ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు అనుమతిని ఇవ్వకుండా వుంటే దానిని నివారించినట్లు అవుతుంది. అటవీ ప్రాంతంలో పెట్టుకోమనండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు అంతా బాగుందని సమాధానం ఇచ్చారు. మేము అడిగిన దానికి వారిచ్చిన వ్రాత పూర్వకమైన సమాధానం సత్యదూరంగా వుంది. దీనికి కారణాలేమిటి? దీనిని బేస్ చేసుకుని, ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు, కంప్లైంట్ ఇచ్చినప్పుడు, చర్యలు తీసుకోవాలని చెప్పినప్పుడు కూడా మీరు ఇది వాస్తవం అని చెబుతున్నారు. సమాధానం ఇట్లా ఎందుకు ఇచ్చారు? అక్కడ వున్న అధికారులు ఇద్దరే. ఆ ఇద్దరిలో ఎవరూ పని చేయడం లేదు. వారు స్టాఫ్ లేరు. ఫెసిలిటీస్ లేవు. మేము ఏమీ చేయలేం అంటున్నారు. స్టాఫ్‌ని పెంచి, వారికి కావలసిన ఫెసిలిటీస్ ఇస్తే వారు పర్యవేక్షించే అవకాశం వుంటుంది.

శ్రీ రుద్రరాజు పద్మ రాజు : అధ్యక్షా, ఈ రోజు పారిశ్రామిక అభివృద్ధిలో మనం చాలా వేగవంతంగా ముందుకు వెడుతున్నాం. కాని ఈ కాలుష్యం వల్ల అనేక పరిశ్రమలు మూతపడే పరిస్థితి వస్తోంది. కాలుష్యం వస్తోందని చెప్పి కోట్లాది రూపాయలు విదేశీ మారక ద్రవ్యం ఆర్జించే వాటిని తృణప్రాయంగా తీసుకుని మూసి వేస్తే ఎంతవరకు సబబని అడుగుతున్నాను. దీనికి సరైన ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఖచ్చితంగా ఏర్పాటు చేసుకునేలాగా ఏ పరిశ్రమకైనా నిబంధనలు పెట్టి, తప్పనిసరిగా ఏ పరిశ్రమకైనా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. కాలుష్యం వస్తోందని ఇండస్ట్రీస్‌ని మూసివేయాలంటే రాష్ట్రం ఎక్కడికి వెళ్లాలి? దానికి కావలసిన ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టండి. తప్పనిసరిగా నిబంధనలు పాటించండి. పాటించకపోతే మూసి వేయండి. అంతేగాని పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడే విధంగా చేయవద్దని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, నా ప్రశ్నకు జవాబు రాలేదు. నేను పటాన్ చెరు ప్రాంతంలో వున్న ఇండస్ట్రీస్ పేర్లు కూడా చెప్పాను మీకు.

అరబిందో, మేట్రిక్స్, న్యూ ల్యాండ్ ఇండస్ట్రీస్ కాలుష్యం వల్ల చుట్టుపక్కల 5,6 గ్రామాలకు గాలి పీల్చుకునే పరిస్థితి లేదు. మొన్న మూడు గ్రామాల ప్రజలు పెద్ద ధర్నాలు కూడా చేశారు. నేను కూడా అక్కడకు పోయాను. నేనెన్నోసార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు పోయి చెప్పడం జరిగింది. అలాగే అల్‌కబీర్ కూడా వుంది. వాటి మీద ఏ మాత్రం చర్య తీసుకోవడం లేదు. ఇప్పుడే చెప్పారు, సీతారాములు గారిని పిలిచి మాట్లాడేమన్నారు. నేను ఎప్పుడన్నా పర్సనల్‌గా ఆఫీసుకు పోతే, వారికి మెసేజ్ ఇప్పించి, అధికారులను నాతో మాట్లాడిస్తారా? ఆ విషయం మంత్రి గారిని కోరుతున్నాను. మీరొకసారి దీన్ని గురించి అధికారులతో చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, అందరు చెప్పిందీ విన్నాము. మంచిగా మాట్లాడారు. అందరు మెంబర్సునీ, అన్ని పార్టీల వారినీ పిలిచి సీరియస్‌గా రెండు మూడు గంటలు చర్చిస్తే ఎక్కడెక్కడ ఏం చేస్తున్నారో తెలుస్తుంది. It will be better if we give all the information to the Hon'ble Minister to enable him to take action as is being done in the case of "Arogyasri" scheme

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టరు గారూ, వీటిలో ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఇచ్చాకనే లైసెన్సు ఇస్తారు. ఆ ప్రొవిజన్‌ను ఇక్కడ పెట్టవచ్చు కదా? I have seen in foreign countries.

SRI S. VIJAYARAMA RAJU: We are doing like that. ఇప్పుడు గౌరవ సభ్యులు కామ్రేడ్ సీతారాములు గారు చెప్పారు. వారికి కొంచెం ఆవేశం ఎక్కువనుకుంటాను. గతంలో కూడా మీరు ఒక ప్రశ్న వేశారు. ఆ ప్రశ్నకు నేను ఇమీడియట్‌గా స్పందించి, అధికారులను పంపించి, మిమ్మల్ని కూడా తీసుకు వెళ్లి దానిని క్లోజ్ చేయించాను. What more do you want ?

ఉ.10.30

ఇక్కడ ఉన్న వాటర్ పొల్యూషన్ గురించి చెప్పారు. మా దగ్గర ఉన్న రికార్డ్స్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చినవి. ఎలిమినేడు దగ్గర 8.4 శాతం, యాదగిరి గుట్ట దగ్గర 8.07, భువనగిరి వద్ద 7.79, ఆలేరులో 8.5శాతం, బీబీ నగర్ దగ్గర 8.16, పోచంపల్లి దగ్గర 7.84 శాతం నీటికి లోబడే ఉంది. Totally dissolved solids ఉన్నాయి. అవి కూడా రెండు వేలకు బిలో ఉన్నాయి. పోచంపల్లి దగ్గర 1950 ఉంది. బీబీనగర్ దగ్గర 1005, ఆలేరు 825, భువనగిరిలో 922, యాదగిరి గుట్టలో 492, ఎలిమినేడు, చౌటుప్పల్‌లో 491 ఉంది. ఈ ఇచ్చిన గణాంకాలన్నీ కాలుష్యానికి లోబడే ఉన్నాయి. కాబట్టే సమాధానంలో లేదండి అని చెప్పాము. చుక్కా రామయ్య గారు మాట్లాడారు. తప్పకుండా ఇ.పి.టి.అర్.ఐ అధికారులకు పంపించి వాటిపై చర్యలు తీసుకోవాలని చెపుతాము. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పర్యవేక్షించని అధికారుల విషయం మా దృష్టికి తెస్తే తప్పకుండా వారిపై యాక్షన్ తీసుకొంటాము. Immediately I will suspend that Officer. పటాన్‌చెరువు చుట్టుప్రక్కల ఉన్న వాటిపై చర్యలు తీసుకొంటాము. హైదరాబాద్‌లో రెండు, మూడు వందల పరిశ్రమలను మూశాము. గౌరవ సభ్యులు ఇంకా మూసేయాలని చెపితే మూసేస్తాము. మాకు అభ్యంతరం లేదు.

హుస్సేన్ సాగర్ కాలుష్యం

ప్రశ్న నెం. 63 (1586) శ్రీ కసుకుల జనార్ధనరెడ్డి

గౌ. మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హుస్సేన్ సాగర్‌తో సహా జంటనగరాలలోని సరస్సులన్నింటిని డ్రెయినేజ్, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు కలుషితం చేస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ) ఈ కాలుష్యం, ఆ చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో నివశిస్తున్న ప్రజల ఆరోగ్యానికి హానికరంగా పరిణమించిన విషయం కూడా వాస్తవమేనా :

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

<u>మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు )</u>

అ) లేదండి. అయితే, కొన్ని సరస్సులు గృహ మురుగు పారుదల వల్ల, బహు కొన్ని సరస్సుల పారిశ్రామిక వ్యర్థ పదార్థాల వల్ల కలుషితమౌతున్నాయి.

ఆ) లేదండి.

ఇ) హరిత హైదరాబాదు పర్యావరణ కార్యక్రమం క్రింద, 49 సరస్సులలో పరిరక్షణ, ట్రీట్‌మెంట్ పనులను చేపట్టడమయింది. అంతర్జాతీయ సహకార జపాన్ బ్యాంకు నుండి అందే రుణ సహాయం క్రింద హుస్సేన్ సాగర్ పునరుద్ధరణ, పరిరక్షత పనులను చేపట్టడమయింది. అంతేకాక, JNNURM పథకం క్రింద మరో 11సరస్సులపునరుద్ధరణ కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించడమయింది.

★★★

శ్రీ కసుకుల జనార్ధనరెడ్డి : అధ్యక్షా, హుస్సేన్ సాగర్ చుట్టు ప్రక్కల కల సరస్సుల గురించి చెపుతున్నాను. మల్కాజ్‌గిరి సరస్సులోకి చుట్టు ప్రక్కల ఇళ్ల మొత్తం మురుగునీరు వస్తుంది. సరూర్‌నగర్‌లోని గడ్డిఅన్నారం సరస్సులో అదే సమస్య ఉంది. ఆల్వాల్ మునిసిపాలిటీది మొత్తం హస్మత్‌పేట చెరువులోకి వస్తుంది. కూకట్‌పల్లి మునిసిపాలిటీలో ఓల్డ్ బోయిన్‌పల్లి లోని రామన్న సరస్సులోకి వస్తుంది. ఇక్కడ ఒక మాజీ మంత్రి కూడా నివశిస్తున్నారు. వీటికి నో అనడం కాదు. సమాధానం రావాలి. 'బి' ప్రశ్నకు సమాధానం కూడా నో అన్నారు. హుస్సేన్ సాగర్ నుండి వెలువడుతున్న దుర్గంధం తాళలేక ఉదయాన్నే వచ్చే మార్నింగ్ వాకర్స్ ముక్కుకి బట్ట పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇతర సరస్సుల దగ్గర కూడా ఇదే పరిస్థితి ఉంది. టౌన్ ప్లానింగ్ వారి తప్పా, లేక మునిసిపల్ కమీషనర్ వారి తప్పో అర్థం కావడం లేదు. ఎన్నో చెరువుల్లో మురుగునీరు తప్ప వేరే నీరు లేదు. వీటి విషయంపై తగు చర్యలు గైకొని కాలుష్యాన్ని నివారించాలని కోరుతున్నాను.

జపాన్ బ్యాంకు నుండి వచ్చిన సొమ్ము మిస్ యూజ్ అవుతోంది. అది వాస్తవం. 'జల విహార్' లో నిర్వహిస్తున్న ఫంక్షన్స్ వల్ల వచ్చే టన్నుల కొద్దీ చెత్తను హుస్సేన్ సాగర్‌లోనే వేస్తున్నారు. అలాగే సంజీవయ్య పార్కు నుండి మినిస్టర్ రోడ్డు నుండి వచ్చే మురుగునీరు కూడా హుస్సేన్ సాగర్‌లోనే కలుస్తోంది. ఈ జల కాలుష్యాన్ని నివారించడానికి ఎటు వంటి చర్యలు చేపడుతున్నారో తెలియజేయాలి.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి లో బండ చెరువులో గుర్రపు డెక్కలు పెరిగి దోమలు విపరీతంగా ఉన్నాయి. డ్రెయినేజీ మురుగు అంతా దాంట్లోనే కలుస్తున్నది. అలాగే జిల్లెళ్ల గుడా లోని మంత్రాల చెరువు నీటి రంగు మారిపోయింది. రసాయనిక శాస్త్రంలో నీటికి రంగు, రుచి, వాసన లేదని చదివాము. కానీ ఇక్కడ అవి ఉంటున్నాయి. చెరువులు, భూ గర్భ జలాలు కలుషితమౌతున్నాయి. దీని విషయమై నిర్దిష్టంగా ప్రకటించాలి. చాలా ప్రశ్నలకు సమాధానం చెపుతూ లేదు, కాదు అవుననే సమాధానం చెపుతున్నారు. ఏ చర్యలు తీసుకొంటారో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి : అధ్యక్షా, వరంగల్ నుండి హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతానికి రాగానే ఉప్పల్ చెరువు నుండి వచ్చే దుర్గంధాన్ని తాళలేకపోతున్నాము. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అంటున్నది. ఎప్పటి వరకు వీటిని పూర్తి చేస్తారు. హైదరాబాద్ వారికి ఈ దుర్గంధం నుండి ఎప్పుడు విముక్త లభిస్తుంది. అభివృద్ధి చెందు తున్న పట్టణాలైన వరంగల్, నిజామాబాద్, కర్నూలు, విశాఖపట్టణం మొదలైన చోట్ల ఈ అఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే ఎప్పుడు పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, జంటనగరాల్లోని హుస్సేన్ సాగర్‌ని సందర్శించుటకు స్వదేశీయులు, విదేశీయులు వస్తుంటారు. ప్రస్తుతం హుస్సేన్ సాగర్‌లో కాలుష్యం ఎక్కువైంది. ఆత్మహత్యలు చేసుకొనే వారు హుస్సేన్ సాగర్‌నే ఎందుకు ఎంచుకొంటున్నారంటే, హుస్సేన్ సాగర్‌లో ఒకపర్యాయం పడితే తొందరగా చనిపోతామనే నమ్మకంతో వస్తు న్నారు. హైదరాబాద్‌ని టూరిజంగా అభివృద్ధి చేస్తే ఆదాయం బాగా వస్తుంది. చూడడానికి అందంగా ఉంటుంది. కాబట్టి హుస్సేన్ సాగర్ నీటిని ఒక పర్యాయం ఖాళీ చేసి, మరల దాన్ని బాగుచేసి నీరు నింపితే బాగుంటుంది. డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ ట్యాంక్‌బండ్‌ని పట్టించుకోకపోతే ఎట్లా. అవసరమైతే ఈ డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించుటకు ఒక మంత్రిని ప్రత్యేకంగా నియమించాలని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, కొన్ని నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ (ఎన్.జి.ఓ)సర్వే చేసి ఇచ్చిన రిపోర్టు గురించి చెపుతున్నాను. ప్రతి రోజూ 140 మిలియన్ లీటర్ల కాలుష్యం హుస్సేన్ సాగర్‌లో కలుస్తోంది. జపాన్ వారి సహా యంతో 20 మిలియన్‌ల కాలుష్యాన్ని పారిశుధ్యం చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు. అంటే ఇంకా 120 మిలియన్ లీటర్ల కాలుష్యం ఉంటోంది. కొన్ని రోజులకు హుస్సేన్ సాగర్ మొత్తం కాలుష్యమై పోతోంది. ఈ కాలుష్యమంతా పోయి మూసిలో కలుస్తోంది. ఈ మూసి నీటిని సూర్యాపేట పిల్లలకి మంచినీటి క్రింద ఇస్తున్నారు. వారు ఆ మంచినీరు త్రాగితే వారి పరిస్థితి ఏమౌతుందో అర్థం చేసుకోవాలి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఏమైనా చర్యలు తీసుకోదలచుకొన్నారా. ఇది మునిసిపాలిటీలకు సంబంధించింది కాదు. ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఇష్యూ. దీనిపైన సీరియస్‌గా తీసుకో వాలని కోరుతున్నాను.

శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, హుస్సేన్ సాగర్‌లో కాలుష్యం ఏర్పడటం వల్ల చుట్టుప్రక్కల ఉన్న ప్రదేశాల్లో నివశిస్తున్న ప్రజల ఆరోగ్యానికి హానికరంగా తయారైన మాట వాస్తవమా అంటే లేదండి అని సమాధానం చెప్పారు. మూసీ నది నీటి ద్వారా ఆకుకూరలు, కాయగూరలు పండుతున్నాయి. వాటిని తిన్న హైదరాబాద్ పట్టణ ప్రజలకు క్యాన్సర్ వస్తుందని మెడికల్ ఆఫీసర్స్ ఇచ్చిన రిపోర్టులు పత్రికల్లో చదవడం జరిగింది.

ఉ.10.40

మూసీనది నీటి ద్వారా పంటలు పండుతున్నాయి. ఆకుకూరలు – కాయగూరలు పండుతున్నాయి. అవి తిన్న టువంటి హైదరాబాదు పట్టణ ప్రజలకు కేన్సర్ వస్తున్నది అని మెడికల్ ఆఫీసర్సు ఇచ్చిన రిపోర్టు వున్నది. ఆ విషయం పత్రికలలో వచ్చింది. అది మీ దృష్టికి వచ్చిందా అని నేను మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు. మొట్టమొదట నేను చెప్పింది లేదండీ అంటే, మొత్తం లేదండీ అని కాదు. కొన్ని మాత్రమేనని. తర్వాత వివరంగా చెప్పాను. వారడిగిన ప్రశ్న ఏమంటే హుస్సేన్ సాగర్‌తో సహా జంటనగరాలలోని సరస్సులన్నింటినీ , డ్రెయినేజ్, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు కలు షితం చేస్తున్న మాట వాస్తవమేనా అని అడిగారు. నేను అన్నది ఏమిటంటే, అన్నీ కాదు అని, తర్వాత కొన్ని సర స్సులు గృహ మురుగు పారుదల వల్ల , మరికొన్ని సరస్సులు పారిశ్రామిక వ్యర్థ పదార్థాల వల్ల ఇవి కాలుష్యం అవుతున్నా యని తర్వాత చెప్పాను. తర్వాత సరస్సుల వివరాలడిగారు. మొత్తం హుడా పరిధిలో గల చెరువులు 169. ఒకొక్క చెరువు దాదాపు 25 ఎకరాలపైన వున్నాయి. దీనిలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి పథకం కింద అభివృద్ధికి తీసుకున్నవి 87 చెరువులు. చాలా ఎక్కువ కాలుష్యం అయినవి 18 చెరువులు. తక్కువ కాలుష్యం అయినవి 69 చెరువులు.

మొత్తం అభివృద్ధి చేయబడిన చెరువులు వీటిలో 49. దీని పైన పెట్టిన ఖర్చు మొత్తం రూ. 98 కోట్లు. అదే విధంగా ఈ రూ. 78 కోట్ల ధనం నెదర్లాండ్స్ ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు.

ఆ తర్వాత అత్యంత కాలుష్యం అయిన చెరువులు 18 గా గుర్తించారు. వాటిలో అభివృద్ధి చేయాల్సినవి 11 చెరువులు. ఈ 11 చెరువుల అభివృద్ధికి JNNURN కింద అభివృద్ధి చేయాలని ప్రాజెక్టు రిపోర్టు డీటెయిల్డుగా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ ప్రాజెక్టు రిపోర్టు అంచనా వ్యయం రూ. 71.45 కోట్లు.

అదే విధంగా సభ్యులు పరూర్ నగర్, సఫిల్ గుడా చెరువులు పూర్తిగా అభివృద్ధి చేయడం గురించి అడిగారు. ఈ రెండు చెరువులూ కూడా పూర్తిగా అభివృద్ధి చేయడం జరిగింది. వాటి దగ్గర ట్రీట్‌మెంట్ ప్లాంట్ కూడా వున్నది.

జల విహార్ నుండి వచ్చే వేస్ట్ వాటర్ , డ్రైనేజ్ నెట్ వర్క్‌కి కలపడం జరిగింది తప్ప, హుస్సేన్ సాగర్‌లో కలపడం జరగలేదు.

తర్వాత రామయ్య గారు జపాన్ ఆర్థిక సహాయం గురించి అడిగారు. హుస్సేన్ సాగర్ మరియు పరిసరాల అభివృద్ధి కొరకు జపాన్ బ్యాంకు మంజూరు చేసిన ఋణం రూ. 310 కోట్లు. ప్రాజెక్టు కాలపరిమితి 2006 –2020 లోపు పూర్తి చేస్తాం . ఈ కింద చేపట్టిన కార్యక్రమాలు. మురుగునీటి పారిశుద్ధ్య ప్లాంట్సు నిర్మాణం, పరిసర ప్రాంతాల మురుగు నీటి వ్యర్థ పదార్థాలను చెరువులలో తొలగించడం, సరస్సు తీర ప్రాంతాల అభివృద్ధి, మరియు సుందరీకరణ.

అలాగే రూ. 78 కోట్ల తో నెదర్‌ల్యాండ్స్ ప్రభుత్వం ఇచ్చింది. ఇవన్నీ కూడా మురుగు నీటితో కలుషితమైన సరుస్సులన్నిటినీ గుర్తించి , వాటిని శుద్ధీకరించి , సాధ్యమైనంత త్వరగా అన్ని విధాలా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నుండి గాని , ఇతర ఆర్థిక సంస్థల నుండి గాని సహాయాన్ని సేకరించి, ఈ చెరువుల నుండి రాబోయే ప్రమాదం రాకుండా ప్రభుత్వం వాటన్నింటినీ బాగుచేయాలని నిర్ణయించింది. ఆ విధంగా చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారు సంబంధిత శాఖలకు ఆదేశించడం జరిగింది. దానిపైన ఈ సరుస్సులను గుర్తించి , దానికి అనుగుణంగా కాలుష్య నివారణకు మా ప్రభుత్వం మంచి కార్యక్రమాలను చేపడుతున్నది. మేం బాధ్యతతో వీటిని అతి త్వరలో పూర్తి చేయాలని కూడా ప్రయత్నం చేస్తున్నాం .

అధ్యక్షా, తమకు తెలుసు గ్రేటర్ హైదరాబాద్‌గా మనం చేయడం జరిగింది. దాని మూలంగా ఇక్కడ ప్రజలు ఎక్కువవడంతోబాటు అనేక రకాలుగా కాలుష్యం పెరుగుతున్నది. ముందుగా చరిత్రాత్మక చరిత్ర కలిగిన ఈ హుస్సేన్ సాగర్ సరస్సును పూర్తిగా ప్రక్షాళన చేయాలని, వాటితోబాటు ప్రమాదకరంగా వున్న వాటిని గుర్తించి వాటిని కూడా మరమ్మతులు చేయడం, ప్రక్షాళన చేయడం, వాటికి కావలసిన కార్యక్రమాలను చేపట్టాము.

సభ్యులు రామయ్య గారు మాట్లాడుతూ, మూసీ నది సూర్యాపేటకు వెడుతుందనీ అక్కడ ప్రజలు ఆ నీటిని త్రాగుతున్నారనీ అన్నారు. కాని అలాంటి పరిస్థితులు ఇప్పుడు లేవు. కాని ఇది సూర్యాపేట వరకూ వెడుతుంది. మంచి నీరు గా వాడుకునే సమయం వచ్చేసరికి ఆ నీరు ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా వారికి మంచి నీరు ఏర్పాటు జరుగుతుంది. కలుషితమైన నీరు ఇప్పుడు సూర్యాపేట వరకూ వెళ్లడం, వారు త్రాగు నీటిగా వాడుకునే అవకాశం లేదు. వర్షాల వల్ల సూర్యాపేటకు దోసపాడు అనే ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగింది. దాని ద్వారా అక్కడి వారు మంచి నీరు త్రాగుతున్నారని మనవి చేస్తున్నాను. రామయ్య గారు ఆందోళన చెందడం వాస్తవమే గాని, మేం ప్రస్తుత పరిస్థితులలో ఈ విష

యంలో చాలా బాధ్యతగా కాలుష్య నివారణ చేసి ప్రజలకు ఉపయోగకరంగా వుండేట్లు, వారికి అపాయం కలుగకుండా వుండే విధంగా చర్యలు చేపడుతున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. జనార్దన రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పింది వాస్తవంగా చర్యలు తీసుకుంటామని. అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గౌ. రాజశేఖర్ రెడ్డిగారు హెల్త్ గురించి రాష్ట్రంలో ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారో మీకు తెలుసు. కాని ఇమీడియట్‌గా ఇప్పుడు జరుగుతున్న కాలనీస్‌లో ఆ సదస్సుల మీద కట్టడం అనేది, దాని మీద వచ్చిన డ్రైనేజ్ ని ఏమన్నా స్టాప్ చేయగలుగుతారా? ఈ రోజు చెరువులలో ఈ కాలుష్యం వల్ల చేపలు కూడా చనిపోవడం జరుగుతున్నది. ఈ రోజు మీరు పేపరు చదివారో లేదో పశువులు కూడా చని పోతున్నాయి. ఈ డ్రైనేజ్ సిస్టం అనేది ప్రతి కాలనీ నుంచి ఈ అన్ని సదస్సులకూ వస్తున్నాయి. మీరు ఎన్ని ప్లాంట్సు పెట్టినా సదస్సులకు ఈ డ్రైనేజ్ అనేది రాకుండా మాన్పిస్తారా లేదా? దానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా అని అడు గుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఏదో చాలా బాగా చేస్తున్నాం అంటున్నారు. కాదు సార్ ఇది చాలా చింతించ తగిన విషయం . అధ్యక్షా, ఇక్కడెవరూ అపోజ్ చేయరు, అందరం యునానిమస్‌గా దీనికి ఒక హౌస్ కమిటీ వేసి దానిని చేస్తే బాగుంటుందని , దాని తర్వాత ఆ రిపోర్టు ప్రకారం మంత్రి గారి హ్యాండ్సు కూడా స్ట్రెంగ్త్ చేసినట్లు అవుతుంది. కాబట్టి దయచేసి పరిశీలించి త్వరలోనే అనౌన్సు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఇది అంత కాంప్లికేటెడ్ ప్రాబ్లెం కాదు. హౌస్ కమిటీ అవసరం లేదు. కాని పెద్దలు జనార్ధన రెడ్డి గారు చెప్పినట్లుగా , వారు పట్టణానికి చెందిన వారు , వారికి పూర్తిగా తెలుసు. కాని ఏమిటంటే మేం గ్రాడ్యుయల్‌గా చేస్తున్నాం . వారు ఏదో ఈ జరుగుతున్న ఆక్రమణలు అవీ మీరు ఆపుచేస్తారా? అవీ ఇవీ అని వారు చెప్పారు. దాని మీద తప్పకుండా మేం పరిశీలన చేస్తాము. డ్రైనేజ్ నెట్ వర్క్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ శాంక్షన్ అయింది. దీనికి JNNURM నుండి రూ. 600 కోట్లు మంజూరు అయిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ. 10.50

దీనికి ప్రత్యేకంగా, ఏమిటంటే, ఈ పట్టణాన్ని ఒక మహా పట్టణంగా చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఉన్న సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు. అందుకుగాను, డ్రైనేజ్, కాలుష్యం అనేటువంటిది, బాగా పెరుగుతూ, ఈ మహా జనాభాకీ ప్రమాదాన్ని కలుగజేస్తుందని ఒక డాక్టర్‌గా ముఖ్యమంత్రిగారికి తెలుసు. అందుచేతనే, డ్రైనేజీకి ఒక ప్రత్యేకమైన క మిటీని వేసి, ఆ కమిటీలో వారు కూడా సభ్యులుగా ఉండి, చాలా బాధ్యతగా తీసుకొని, ఈ డ్రైనేజీని అరికట్టాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. దానికి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయడానికి ఏవిధమైన ఇబ్బందులు లేవు.

అదేవిధంగా, గౌరవ సభ్యులు డా.కె.నాగేశ్వర్ గారు మాట్లాడుతూ, బండ్ల చెరువు అభివృద్ధికి ఏవిధమైన చర్యలు తీసుకోలేదని అన్నారు. బండ్ల చెరువుని అభివృద్ధి చేయడానికి కార్యక్రమాలు రూపొందించి, నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. అదేవిధంగా, ఇతర స్థానికి సమస్యల వలన ఆలస్యం జరుగుతుంది. లోకల్‌గా ఉన్నటువంటి, నిర్మాణం చేయడానికి ఎంక్రోచ్‌మెంట్స్ గాని మరొకటిగాని ఇవన్నీ ఉంటాయి. వాటన్నింటినీ తొలగించాలంటే ప్రొసిజరల్‌గా తొలగించాలి. దానిని రూల్స్, నిబంధనలను దిక్కరించి మేము చేస్తే, మళ్లీ మీరే వాళ్ల ఇల్లు పీకేశారు, వీళ్లకు రిహ్యాబిలిటేషన్ ఇవ్వలేదు. వాళ్లకు నివాసం కలిగించలేదు అంటారు. అవన్నీ కూడా చూసుకుంటూ, ముందుకు

వెళ్లాలి. మేము ఆ చెరువును చేపట్టాం, కార్యక్రమాలు జరుగుతున్నాయి, కొంచెం ఆలస్యం అవుతుంది. కాని, ఆ చెరువును చేపట్టాము, తప్పకుండా, చిన్నచిన్న కార్యక్రమాలు, అవన్నీ కూడా చూసుకొని చేస్తాము. అదేవిధంగా మంత్రాల చెరువు విషయం కూడా పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మంత్రాల చెరువు, బండ్ల చెరువు గురించి సభ్యులు డా.కె.నాగేశ్వర్ గారు అడిగారు, వాటి మీద కార్యక్రమాలు ప్రారంభమై జరుగుతున్నాయి. గనుక ఉన్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకొని, ముందుకు పోవడం జరుగుతుంది.

ఈ మహానగరాన్ని ఒక ఉన్నతమైన నగరంగా తయారు చేయడానికి దాదాపు రూ.26 వేల కోట్లను ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ ప్రకటించారు. దానికి కావలసిన కార్యక్రమాలు కూడా ప్రత్యేకంగా జరుగుతున్నాయి. అందుచేత, మీరు ఎంత ఆందోళన చెందుతున్నారో, ప్రభుత్వానికి కూడా ఆందోళన ఉంది. ముఖ్యంగా, చాలా ప్రత్యేకంగా ఈ పట్టణాన్ని ఒక ఉన్నతమైన పట్టణంగా తీర్చిదిద్ది, ఇలాటివన్నీ కూడా పరిష్కరించి, మహాపట్టణంగా రూపురేఖలు తీసుకురావడం జరుగుతుందని, గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను. కాలుష్యం పైన గౌరవ సభ్యులు చెందుతున్న ఆందోళన, మాకు కూడా ఉంది. మనందరం ఒకేఒక్క అభిప్రాయంతో కాలుష్య నివారణకు ప్రయత్నం చేయవలసివుంది. ప్రభుత్వం కూడా చాలా శ్రద్ధతో ఉందని చెప్పి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యస్.ఇంద్రసేన్ రెడ్డిః నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు అధ్యక్షా.

శ్రీ కోనేరు రంగారావు : గౌరవ సభ్యులు శ్రీ యస్.ఇంద్రసేన్ రెడ్డి గారికి తమరి ద్వారా మనవిచేసేదేమిటంటే, This is not the problem for appointing an House Committee. అందుచేత, హౌస్ కమిటీ వేయాల్సిన అవసరర లేదని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః హౌస్ కమిటీ వేయండి సార్.

డా.కె.నాగేశ్వర్ః పరిశీలనా కమిటీ వేయండి సార్.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, అవసరమైతే దీనిమీద చాలా ఇంట్రస్ట్ ఉన్నటువంటి, తెలిసినటువంటి పెద్దలతో మేము ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి, చర్చించి వారి సలహా కూడా తీసుకుంటాం.

**ట్రాన్స్‌పోర్టు కమీషనరు పట్ల ధిక్కార ధోరణి**

ప్రశ్న నెం.(64) 1813

సర్వశ్రీ చిగురుపాటి వరప్రసాద్, యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, బొమ్మిడి నారాయణ రావు

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రవాణా శాఖలోని సీనియర్ ఐఎఎస్ అధికార్లు పై కొంతమంది ప్రయివేటు బస్సు యజమానులు అహంకార రీతితో ప్రవర్తించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) గతంలో కూడా కొంత మంది ప్రయివేటు బస్సు యజమానుల ద్వారా ఇదేమాదిరి సంఘటనలు జరిగిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, సదరు వ్యక్తులపై చర్య తీసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చిగురుపాటి వర ప్రసాద్ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు జరిగిన సంఘటన మీద మాట్లాడుతూ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, అని సమాధానం ఇవ్వడం జరిగింది. ఒక వ్యక్తి గురించి మాట్లాడడం మా ఉద్దేశం కాదు. డబ్బులు బాగా సంపాదించిన నాయకులు గాని, నాయకుల తాలూకు ప్రతినిధులు గాని, వ్యవస్థలు గాని వారి యొక్క ప్రవర్తనను అనేక సందర్భాలలో, అనేక సంఘటనలలో మనం చూస్తునేఉన్నాం.

MR. CHAIRMAN : You put your supplementary.

శ్రీ చిగురుపాటి వర ప్రసాద్ః అధ్యక్షా, మంత్రిగారు ఏమీ లేదన్నారు కాబట్టే, సప్లిమెంటరీలో భాగంగా అడుగుతున్నాను. ఇది ఎవరో ఒకరు చేస్తే, ఒకరు ప్రొటెక్ట్ చేయడం, మరొకరు చేస్తే, ఇంకొకరు ప్రొటేక్ట్ చేయడం, ఈ రకమైన సంస్కృతిని రాబోయే తరాలకు ఇలా నేర్చుకోండి, అలా నేర్చుకోండని చెప్పే ఒక స్థాయిలో మనం ఉండి, చట్టసభలలో కూడా దానిని, ఏ రకంగాను చర్చించక పోతే, మనం రాబోయే తరానికి, ఏ రకమైన సంస్కృతిని అందిస్తున్నామన్నది మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

కాబట్టి, మా చిన్నప్పుడెప్పుడో రాజాలను, జమిందారులను చూశాం. శ్రీమతి ఇందిరా గాంధీ గారు వంటి పెద్దలు వారందరినీ ప్రక్షాళన చేసి, మామూలు జనాలకు అధికారాలు కావాలని చెప్పి, చేసిన సందర్భంలో, ఇప్పుడు క్రొత్తగా మళ్లీ, జమిందారులు, రాజాలు డబ్బులతో బాగా వ్యవస్థలుగా ఏర్పడి, వారి మధ్య పోటీ జరిగితే, వచ్చే అనర్థాలని, మనం మీడియా ద్వారా తెలుసుకుంటున్నాము. వీటన్నింటికి కలిపి మనం రాబోయే తరానికి ఒక మంచి సంస్కృతిని ఇవ్వడం కోసం, ఇలాంటి చట్టసభలలోనైనా అలాంటి విషయాలు జరిగినప్పుడు, ఒకరినొకరు ప్రొటెక్ట్ చేసుకునే విధంగా కాకుండా, దీనికి అందరం కలిసి, రాబోయే తరానికి మంచి సంస్కృతిని అందించే దిశలో, ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? చేయాల్సిన అవసరం లేదా? మీడియాలో అన్ని రోజుల పాటు, అటు పేపర్లోను, ఇటు టి.వీలలోను, అంతమంది మాట్లాడడం ఎందుకు ? కొంతమంది ఆందోళన చేయడం దేనికి ? ఇది ఇట్లా కంటిన్యూ కావడమేనా? అన్న అంశాల మీద ప్రభుత్వం తప్పనిసరిగా స్పందించాలని మంత్రిగారు ఈ దిశలో కొంత పోజిటివ్ డైరెక్షన్ వైపు వర్క్ చేయాలని చెప్పి, తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను కచ్చితంగా ఆలోచన చేస్తాము. కాని, శ్రీ చిగురుపాటి వర ప్రసాద్ గారు మాట్లాడుతూ, కమీషనర్ మీద జరిగిందా? అని చాలా స్పెసిఫిక్‌గా అడిగారు.

కమీషనర్ మీద అయితే, జరిగిన విషయం వాస్తవం కాదు. ఆ రోజు పత్రికలలో వచ్చిన విషయం సభ్యులు శ్రీ చిగురుపాటి వర ప్రసాద్ గారు చూశారో లేదో, కమీషనర్ అనేదేమి రాలేదు. అ రిమైనింగ్ అన్న దాని మీద, ఇంతకు ముందు 26వ తారీకున సప్లిమెంటరీ అడిగినప్పుడు, ఇదే హౌస్‌లో నేను సమాధానం చెప్పడం జరిగింది. వారు చెప్పిన సలహాలు, సూచనలు కచ్చితంగా పరిగణనలోనికి తీసుకొని, ఇకముందు ఇటువంటివేమి జరగకుండా, తగిన చర్యలు తీసుకుంటామని, ఈ సభద్వారా హామీ ఇస్తున్నాను.

**POWERS OF MINORITIES COMMISSION**

**Q No. 65 (1490)**

**Sri B Kamalaker Rao,**

a) Whether it is a fact that the State minorities Commission is not vested with the powers and functions;

b) Whether is also a fact that required staff has not been sanctioned ;

c) If so, the reasons therefor; and

d) The time by which action is proposed to be taken in the matter.

**MINISTER FOR ENERGY, MINORITIES WELFARE (SRI MOHD. ALI SHABBEER) :**

a) No Sir.

b) No Sir.

c) Does not arise.

d) Does not arise.

SRI B KAMALAKER RAO : Sir, is it a fact that due to insufficient staff the Minorities Commission was unable to perform its duties properly and there is no follow up action on any issue. Sir, is it also a fact that that nearly 25 Departments have not responded to the clarifications sought by the Minorities Commission? Sir, there is no responses even from some of the District Collectors. This is all because of insufficient staff, due to which the Department was unable to follow up the issues and implement its schemes.

Sir lastly, Minorities Commission should also take care of Sikhs and Parsis. Through you, I would request the Government to make Sikhs and Parsis also the members of the Minorities Commission.

ఉ. 11.00

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కమలాకరరావుగారు చెప్పినట్లు స్టాఫ్ ప్యాటర్న్ ఎనభై శాతం వరకు ఉంది. సెక్షన్ ఆఫీసర్ పోస్టులు రెండు ఉన్నాయి, ఇద్దరు పనిచేస్తున్నారు. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు నలుగురు ఉండాలి, ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా మూడు ఖాళీలున్నాయి. అసిస్టెంటు పోస్టు ఒకటి ఉంది, ఒక్కరు పని చేస్తున్నారు. సెక్రటరీ ఒకరు ఉండాలి, ప్రస్తుతం ఉన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒకరు పనిచేస్తున్నారు. రికార్డు అసిస్టెంటు ఒకరున్నారు. అటెండర్ పోస్టులు నాలుగు ఉండగా ముగ్గురు పనిచేస్తున్నారు. ఒక అటెండర్ 31.7.2008న రిటైర్ అయ్యారు. స్థూలంగా ఎనభై శాతం వరకు స్టాఫ్ ఉంది. సాధారణంగా అన్ని శాఖల్లో ఉద్యోగులు రిటైరవుతుంటారు. కొన్ని టెంపరరీ పోస్టులు డే టు డే అఫైర్స్‌కోసం తీసుకుంటున్నాం. అలాగే గౌరవసభ్యులు మాట్లాడుతూ పార్శీ మెంబర్‌ను ఎందుకు అపాయింట్ చేయలేదని ప్రశ్నించారు. ఆ సమయంలో పార్శీ కమ్యూనిటీ నుంచి ఎవరూ దరఖాస్తు చేయలేదు. కావున తొందరగా పార్శీ కమ్యూనిటీ మెంబర్‌ను కూడా ఫిలప్ చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI B.KAMALAKER RAO: I am happy that because of my notice to the department, they say that after department receiving the question they have appointed regular Secretary. To that extent, I am happy Sir.

MR.CHAIRMAN: Next question Minister for Panchayat Raj.

**మండల పరిషత్తులకు గ్రాంటులు**

ప్రశ్న నెంబరు.66 (1695)

సర్వశ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, చిగురుపాటి వరప్రసాద్, పల్లె రఘునాథరెడ్డి

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖమంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఒక్కొక్క మండల పరిషత్తుకు రూ.90.00లక్షలను గ్రాంటుగా మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా

ఆ) అయితే, ఆ నిధుల వినియోగానికి రూపొందించిన నియమ నిబంధనలు ఏమిటి?

గౌ. పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ జె.సి.దివాకరరెడ్డి) :

అ) లేదండీ, పంచాయతీరాజ్ శాఖలో కాదు. అయినప్పటికీ, 13.6. 2008 తేదీనాటి ప్రణాళిక (iv) శాఖ జీ.ఓ.ఎం .ఎస్.నం .13లో ప్రణాళిక శాఖ ఉత్తర్వులను జారీచేసింది.

ఆ) పై జి.ఓ.ప్రకారం .

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మంత్రిగారిచ్చిన సమాధానం చాలా అన్యాయంగా ఉంది. ఈ అంశం పంచాయతీరాజ్ శాఖకు సంబంధం లేదని చెబుతున్నారు. ఆ విషయం చెబుతూనే జీవో నం .13 కోట్ చేశారు. దానిలో internal C.C.Roads and C.C. drainages/underground drainage with PVC pipes in the villages of all Rural Mandals. అని మూడవ పాయింట్‌లో ఉంది. అయిదవ పాయింట్‌లో The Collector in turn will get these sanctioned works implemented by the Panchayat Raj Department

in a transparent and expeditious manner by following the established procedures of the Government/ guidelines issued by this department from time to time. At least, 16.2% and 6.6% of the total funds shall be utilized for the areas inhabited by Scheduled Castes and Scheduled Tribes population respectively on an overall basis అని స్పష్టంగా వుంది.

ఏడవ పాయింట్‌లో Further maintenance and upkeep of the roads and and drainages so developed under the scheme, if any, will be taken up by the department/Local body concerned from their departmental funds అని వుంది.

ఇంత స్పష్టంగా గ్రామాల్లో, పంచాయతీల్లో రోడ్లు వేస్తూ, డ్రైయిన్‌లు నిర్మిస్తూ, అసలు పంచాయత్‌రాజ్ శాఖకు సంబంధం లేదనడం చాలా విచారకరం . ఆ గ్రామాల్లో ఉండే సర్పంచులకు గానీ, ఎంపీటీసీలకు గానీ, మండల పరిషత్తు లకు సంబంధం లేకుండా మీరు ప్రైవేట్ వ్యక్తులకు ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, మిత్రులు శ్రీ రఘువీరారెడ్డిగారి మాటల్లో చెప్పాలంటే వీటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇవ్వడానికి మండలానికి తొంభై లక్షల రూపాయల చొప్పున మొత్తం 992 కోట్ల రూపాయలు విడుదల చేశారంటే రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన పంచాయతీలను నిర్వీర్యం చేసి, సర్పంచులకు ప్రమేయం లేకుండా ఉత్సవ విగ్రహాలుగా మారిపోతున్నారు. ఇది చాలా అన్యాయం .

(అంతరాయం)

వాస్తవాలు వినండి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయితే 992 కోట్ల రూపాయలు కాదు, పదివేల కోట్ల రూపా యలు ఇస్తే ముఖ్యమంత్రిగారికి సన్మానం చేస్తామన్నారు. ఇంతకంటె అన్యాయం ఏమైనా ఉందా? అలాగే........

(అంతరాయం)

వినండి. మీ రాజీవ్‌గాంధీగారు 73వ రాజ్యాంగ సవరణల ద్వారా ఆర్టికల్ 243లో 11వ షెడ్యూలులో పేర్కొన్న 29 అంశాలలో 13వ అంశం కింద గ్రామ పంచాయతీలకు రోడ్లు, కల్వర్టులు, డ్రైయిన్‌లు అప్పజెప్పాలని స్పష్టంగా ఉంది. తెల్లవారిన దగ్గరనుంచి రాజీవ్‌గాంధీగారి ఆశయాలను అమలుచేస్తున్నామని చెప్పుకొనే మంత్రులు, ఈ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌గాంధీగారి ఆశయాలను గౌరవించాలి కదా! రాజీవ్ గాంధీగారి వారసులమని చెప్పుకొనే........ (మైక్ కట్ అయింది)

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ చాలా సింపుల్‌గా ఈ ప్రశ్న నా డిపార్టు మెంటుది కాదు, ఆ జీవో జారీచేసినది ఫైనాన్స్ అండ్ ప్లానింగ్‌వారని చెప్పారు. సీపీఓగారు చూసుకుంటారని చెప్పారు. జీవో పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు తెలియకుండా ఏమీ చేయకూడదని చాలా స్పష్టంగా ఉంది. ఈ విషయంలో పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌కే హక్కు ఉండాలని నేను కోరుతున్నాను. మండలానికి తొంభై లక్షలు గ్రామాలలో ఖర్చు పెట్టమని జీవోలో స్పష్టంగా ఇచ్చినపుడు గ్రామాలలోని స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రమేయం ఉండాలా? లేదా? రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కులన అనగా 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం ఖచ్చితంగా స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వా ల్సిన అవసరముంది. ఆ నేపథ్యంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల ప్రమేయం లేకుండా కేవలం ఇన్‌ఛార్జి మంత్రికి మాత్రమే ఇందులో హక్కులు ఉండాలని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజ నీర్ ద్వారా ఫైనలైజ్ చేయాలన్నారు. అందుకోసం కలెక్టర్‌ను ఇన్‌ఛార్జిగా పెట్టారు. ఈ నేపథ్యంలో ఎవరిద్వారా ఆ పనులు నిర్వహించాలో జీవోలో చాలా స్పష్టంగా చెప్పారు. స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రతిపాదించే పనులకు న్యాయం చేసే అవకాశం ఈ జీవో ద్వారా కల్పిస్తారా అని నేను మీద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి : అధ్యక్షా, నేను చెప్పిన విషయాన్ని, సమాధానాన్ని వారు సరిగా అర్థం చేసుకోలేదని నా అభి ప్రాయం . ఈ నిధులు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినవి కావు. ఇవి పూర్తిగా ప్రత్యేకంగా ప్లానింగ్ డిపార్టు

మెంట్‌వారు ఇచ్చిన జీవో. దీనిలో మా డిపార్టుమెంట్‌కు ఏమాత్రం మంజూరుచేసే అధికారం లేదు. కాబట్టే ఇది నాకు సంబంధించింది కాదని చెప్పాను. మీరు చేస్తున్నారు కదా, మీకు సంబంధం లేకుండా ఎలా పోతుందని వారి అభిప్రాయం. కేవలం ఇంప్లిమెంట్ చేసే అధికారం మాత్రమే మా డిపార్టుమెంటుకు ఉంది తప్ప , ఫలానా ఊరిలో ఫలానా పని చేయమని చెప్పే అధికారం మాకు లేదు. వారు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం రోడ్డు వేసేటప్పుడు ఆ రోడ్డు క్వాలిటీగా ఉందా, లేదా, సక్రమమైన మెజర్‌మెంట్లు ఉన్నాయా, లేదా అని చూసే బాధ్యత మాత్రమే ఇక్కడ పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు ఉంది తప్ప, మంజూరు చేసే అధికారం కానీ, డబ్బు ఇచ్చే అధికారం గానీ లేదు. ఇవి ప్రత్యేకమైన నిధులు. ఇప్పుడు మిత్రులు రాజేంద్రప్రసాద్‌గారు గొంతు చించుకుని మాట్లాడుతున్నారు. ఇది నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నట్లుగా ఇది వారు నేర్పినదే. వారు చెప్పినదే మేం చేస్తున్నాం తప్ప మేమేం కొత్తగా చేయడం లేదు. గతంలో జన్మభూమి కార్యక్రమంగురించి ఇచ్చిన ఉత్తర్వులు కూడా ఇపుడు ప్రస్తావిస్తున్నాను. ప్రభుత్వ మెమో నం .43851, తేది.27.1. 2001లో పనికి ఆహార పథకంగురించిచాలా స్పష్టంగా ఇచ్చారు. అప్పుడు ఎవరిచ్చారో మీరు చెప్పండి.

(అంతరాయం)

అప్పుడు మీరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు ఇచ్చారు. దానినే మేం ఆచరిస్తున్నాం . ప్రభుత్వ మెమో నం.6820, DT.8.4.1988 లో ఇచ్చిన జీవో కూడ చూడండి. మీరు పంచాయతీరాజ్ గురించే మాట్లాడితే, దాని గురించే మాట్లాడు. ఇతర డిపార్టుమెంట్ల నిధుల గురించి నీవు మాట్లాడితే నేను కూడా మాట్లాడతాను.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

రాజేంద్ర ప్రసాద్, కొంచెం విను, వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఇతర డిపార్టుమెంట్లకు ఇంప్లిమెంట్ చేసే ఏజెన్సీ లేకపోవడంతో పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌కు మళ్లించి, వారు చెప్పినటువంటి పనులను నాణ్యమైన పద్ధతిలో సరిగా, సక్రమంగా చేసే బాధ్యత గతంలోనూ ఉంది, ఇప్పుడూ ఉంది.

ఉ. 11.10

ఇప్పుడు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వాళ్లు మాకు డబ్బులు ఇస్తున్నారు. జిల్లా పరిషత్తు హైస్కూళ్లు రిపేర్ చేయమని డబ్బులు ఇస్తున్నారు. ఇవన్నీ మా డబ్బులు కావు. వాళ్లిచ్చే డబ్బులను నాణ్యమైన పనులు చేయడం ద్వారా మేము సద్వినియోగం పరుస్తున్నాం. ఇక్కడ కూడా అంతే. ఇది మా డిపార్టుమెంటు కాదు, మేము చేస్తున్నది కాదు. ఇది ప్లానింగ్ డిపార్టుమెంటు వారు గ్రామాల్లో కొన్ని మౌలికమైన సదుపాయాలు కలుగ జేయాలని ఇస్తున్న ఫండ్లు కాబట్టి మేము చేసేది కాదనే మాటను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR.CHAIRMAN : Mr.D.Veerabhadra Rao, please take your seat. సుబ్బారెడ్డి గారూ కూర్చోండి. Please take your seat, don't make comments.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రశ్నలు ఇటు ప్రక్క, సమాధానాలు అటు ప్రక్క ఉండాలి. ప్రశ్నలు అటు ప్రక్క నుండి వచ్చే రోజు ఎప్పుడు వస్తుందో, అప్పుడు వస్తుంది. ఆరోజు కూడా రానీయండి, ఏమి చేస్తాం? ప్రశ్నలు వేయడానికి చాలా ఉత్సాహపడుతున్నారు. సమాధానాలు చెప్పే స్థాయి నుండి ప్రశ్నలు వేసే స్థాయికి వెళ్లవద్దని కోరుకుంటున్నాం. కావాలని ఉత్సాహపడితే మరి పడండి, మేమేమి చేస్తాం? సార్, ఇప్పుడు గతం గురించి మాట్లాడేటప్పుడు జన్మభూమి కానివ్వండి, ఇంకొకటి కానివ్వండి, గ్రామ సభలు పెట్టి సర్పంచులను నామినేట్ చేసే విధానం ఉండేది. కానీ సర్పంచులను ఇవాళ పూర్తిగా అన్నీ రంగాల్లోనూ నిర్వీర్యం చేశారు. కాబట్టి దాని జోలికి నేను వెళ్లదలచుకోలేదు. ఈ జీఓకి సంబంధించినంత వరకూ సెలక్షన్ ఆఫ్ వర్క్స్ ఆ గ్రామంలో ఏ పని చేయాలనేది కూడా సర్పంచుల తాలూకు అభిప్రాయం తీసుకోకపోవడం, పంచాయతీల అభిప్రాయం తీసుకోకపోవడం అనేది అప్రజాస్వామికం. ఇన్‌ఛార్జి మంత్రి

అనే వారు, ఆయనకేమీ నాలెడ్జ్ ఉండదు. అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయం తీసుకొని ఆయన సెలక్ట్ చేస్తారే తప్ప పంచాయతీ రాజ్ వ్యవస్థను పక్కన పెట్టేసే పరిస్థితి ఈ జీఓలో చాలా స్పష్టంగా కనబడుతున్నది. కాబట్టి గ్రామ పంచాయతీల తాలూకు అభిప్రాయం తీసుకొని వాళ్ల సలహా మేరకు ప్రభుత్వం లేదా ఇన్‌ఛార్జి మంత్రి వర్క్స్ సెలక్ట్ చేసే విధానాన్ని మీరు ప్రవేశపెడతారా?

రెండవది ఇక్కడున్న వర్క్స్ ఎగ్జిక్యూషన్ మీదే అంటున్నారు. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు తాలూకు ఎగ్జిక్యూషన్ కాబట్టి పంచాయతీరాజ్ డిపార్టుమెంటు తాలూకు ఎగ్జిక్యూషన్‌లో ఇది అన్ని రకాలుగా చాలా స్పష్టంగా నామినేషన్ మీద జరిగే పరిస్థితి కనబడుతున్నది. అందుచేత ఈ నామినేషన్ మీద కాంగ్రెస్ కార్యకర్తలకు ఏదో ఒక రకంగా నామినేషన్ ఇవ్వాలనే పద్ధతిలోనే దీన్ని ఇస్తున్నారు. అది కాదని మీరనుకుంటే దీన్ని టెండరు విధానం మీద ఎగ్జిక్యూషన్ చేసే దానికి మీరు రెడీ అవుతారా? ఈ రెండు సవరణలు మీరు చేయడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి : అధ్యక్షా, వీరభద్రరావు గారు పంచాయతీ ప్రెసిడెంట్‌ను కూడా దాంట్లో కలిపితే బాగుంటుందనే మాటను చెబుతున్నారు. ఏదో ఒక లెవల్లో సూపర్‌వైజ్ చేసే లెవల్లోనో, మరొక లెవల్లోనో వారికి ప్రాధాన్యత ఉండేలా చేయడం చాలా మంచిది. ఈ విషయాన్ని నేను రోశయ్య గారికి తెలియజేస్తాను. తరువాత టెండర్ల గురించి చెప్పారు. అధ్యక్షా, ఈ పనులు 5 లక్షల రూపాయల లోపు ఉంటుంది. నేను దీని గురించి కాదు సాధారణంగా పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో జరుగుతున్న దాన్ని గురించి చెబుతున్నాను. ఇవన్నీ చిన్న పనులు గ్రామాల్లోని వారే చేసుకోగలిగిన పనులు. ఏదో రు.50 లక్షల్లో, కోటి రూపాయల్లో, రెండు కోట్లో అయితే దీంట్లో అన్యాయం, అక్రమం జరుగుతుందనుకొని పేపర్ స్టేట్‌మెంటు, అడ్వర్టయిజ్‌మెంటు, దానికి రు.10 కోట్లు ఖర్చు పెట్టుకొని చేయాల్సిన మాట వాస్తవం. ఇంత చిన్న పనికి, లేబర్ వర్కు మాత్రమే ఉన్నటువంటిది, టెక్నికల్ వర్క్ కూడా పెద్దగా ఉన్నది కాదు. కాబట్టి బయట వారికెవరికో ఉపాధి చూపించే బదులు ఆ గ్రామంలో ఉన్న వాళ్లకి ఉపాధి చూపించాలనే ఉద్దేశంతో, ఇంత చిన్న పనులు ఆ గ్రామంలో ఉండే వారు చేయగలరనే ఉద్దేశంతో మేము పెట్టాం తప్ప, దీంట్లో కాంగ్రెస్ వాళ్లకి ఇవ్వాలి, కమ్యూనిస్టులకు ఇవ్వకూడదు అనే మాట ఎక్కడా లేదు. You please come and verify in my constituency. మా ఊరిలో తెలుగుదేశం వాళ్లు చేస్తున్నారు, కమ్యూనిస్టులు చేస్తున్నారు. కాంగ్రెస్ వాళ్లు చేస్తున్నారు. కావాలంటే I invite Mr.D.Veerabhadra Rao and Mr.B.Rajendra Prasad to my constituency. మీరు రండి, వచ్చి చూడండి. పువ్వాడ నాగేశ్వరరావు గారు వచ్చినా నాకేమీ అభ్యంతరం లేదు. చూపించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. కావాలంటే విలేజెస్ పేర్లు చెబుతా, మనుషులు పేర్లు చెబుతా. వీరభద్రం గారు వస్తే వాళ్ల మనుషులను పరిచయం చేస్తాను. వాళ్ల నోటి ద్వారానే వాళ్లు తెలుగుదేశం వాళ్లా, కాంగ్రెస్ వాళ్లా వీరభద్రం గారే వెరిఫై చేసుకోవచ్చు. నాకు అభ్యంతరం లేదు. I will invite you. నేను రాష్ట్రం పరిస్థితి మొత్తం చెప్పలేను గానీ నా నియోజక వర్గం గురించి చెబుతాను. కాబట్టి కాంగ్రెస్ వాళ్లకే ఇవ్వాలనే మాట ఎక్కడా లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, పచ్చ కామెర్లు ఉన్న వారికి లోకమంతా పచ్చగానే కనబడుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, దయచేసి కూర్చోండి. దయచేసి అందరూ కూర్చోండి. నాగేశ్వరరావు గారూ, మీ పేరూ, వీరభద్రరావు గారి పేరు తీసుకొని he is inviting to his place to verify. That's all. దాంట్లో ఏమీ లేదు కదా.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్ : సభా సంఘాన్ని వేయమనండి సార్.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, వారికి మా మీద ప్రేమ కలిగినందుకు, గౌరవం ఏర్పడినందుకు సంతోషం. కానీ ఇక్కడ ఒక అంశం బయట కూడా చర్చించబడింది. మీ మంత్రివర్గ సహచరులు they have gone on record, మీ పార్టీ అధినాయకత్వం they have gone on record. వెయ్యి కోట్ల రూపాయలకు 1100 మండలాలు ఉన్నాయి కదండి. రు.90 లక్షల చొప్పున వెయ్యి కోట్ల రూపాయల డబ్బుని నామినేషన్ ద్వారా అంటే 23 మంత్రుల ద్వారా జిల్లాలలో పంచడానికి ఒక పథకం తయారయింది. ఇది మీదే అని వారు మీ మీద అభియెగం చేస్తున్నారు. దానికి మీరేమంటున్నారు, గతంలో మీరు చేయలేదా? మీరు తినలేదా అంటున్నారు. ఇప్పుడు వారు ఎక్కడ కూర్చున్నారు? జనం బుద్ధి చెప్పారు. ఇప్పుడు ఎన్నికల సంవత్సరం, చివరి సంవత్సరంలో people are observing, what you are telling. కాంగ్రెస్ వాళ్లు కాబట్టి ఇవ్వకూడదని నేనేమీ అనడం లేదు. మీరెవరికైనా ఇచ్చుకోండి నేను కాదనను. కానీ కాంగ్రెస్ వాళ్లకే ఇస్తాం, ఇది మా హక్కు, మా కార్యకర్తలు ఆ మాత్రం చేయకూడదా అంటున్నారు. I have heard a live programme by your colleague. నేను పర్సనల్‌గా వెళ్లాను. నాకు చాలా బాధాకరంగా ఉంది. ఇది పబ్లిక్ మనీ. మన సొంతం కాదు కదండి. పంచాయతీరాజ్‌దా లేకపోతే ప్లానింగ్ డిపార్టుమెంటుదా అని అంటే I agree it belongs to Planning Department and not your Department. బెంగాల్‌లో పొరపాటు చేస్తే వాళ్లు అనుభవిస్తారు. మీరు పొరపాటు చేస్తే మీరు అనుభవిస్తారు. మీరు పొరపాటు చేయవద్దు అని చెప్పే హక్కు మాకుంది. అధ్యక్షా, వారిని పొరపాటు చేయవద్దని సలహా ఇస్తున్నాం. అపార్థాలకు దారి తీస్తున్నాయి, ఇవి మీ కార్యకర్తలకు పంచుతున్నారనే అభిప్రాయం ఉంది. మీ కార్యకర్తలు కాబట్టి కాంట్రాక్టు చేయవద్దని నేను అనడం లేదు. చేసుకోండి, కానీ అందులో పారదర్శకత, అందులో transparency ఉంచండి. వీలయితే రు.5 లక్షలకు కూడా టెండర్లు పిలిస్తే తప్పేమిటి? తప్పేమన్నా ఉందా? గతంలో మీరు తిన్నారు కాబట్టి ఇప్పుడు మేము తింటామని అంటే మీకు కూడా అనతి కాలంలో కావలసిన తీర్పు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

MR.CHAIRMAN : Next question. Please sit down. వీరభద్రరావు గారూ....

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, స్థానిక సంస్థలని, ఎం.ఎల్.ఏలు, మంత్రులు స్థానిక సంస్థల తాలూకు అధికారాలను హైజాక్ చేస్తున్నారనేది మా తాలూకు main grievance. అందులో మొదటి సారిగా selection of works ని సర్పంచులకు, పంచాయతీలకు ఇవ్వడానికి ఫైనల్‌గా మీరు అంగీకరిస్తారా? లేదా? రెండవ విషయం నామినేషన్ టెండర్ల మీద వేయాలని అడిగాం, నామినేషన్ల మీదే వేస్తామని మీరన్నారు. నామినేషన్లు వేసే విధానంలో కూడా మీ ఇష్టమొచ్చిన వాళ్లకు ఇవ్వకుండా ఎవరికి నామినేట్ చేయాలో వాళ్ల పేర్లను రికమెండ్ చేసే అధికారాన్ని సంబంధిత గ్రామ పంచాయతీలకు మీరిస్తారా? ఈ రెండు పాయింట్లు మీరు తెలియపరచ వలసిందిగా నేను కోరుతున్నాను.

ఉ. 11.20

MR.CHAIRMAN: Please take your seat.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, అయిదు లక్షల రూపాయల వరకు మాత్రమే నామినేషన్‌పైన ఇస్తున్నాం . ఈ చిన్న వర్క్స్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా advertisement ఇవ్వాల్సిన పని లేదు . లక్షలాది రూపాయలు టెండర్ల పిలుపుల కోసం ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు . అధ్యక్షా, అందులో ఇవి పెద్దగా టెక్నికల్‌గా ఉన్న వర్క్స్ కాదు, చాలా కష్టమైనది కాదు . మామూలు మనుషులు కూడా చేయగలిగిన పనులు కాబట్టే మేము నామినేషన్‌పైన ఇస్తున్నాం . నామినేషన్‌పైన ఇవ్వడం అనేది ఇవ్వాళ కొత్తగా జరుగుతున్నటువంటిది కాదు, గతంలో కూడా ఆ గవర్నమెంటు ఉన్నప్పుడు జరిగింది, ఈ గవర్నమెంటు ఉన్నప్పుడు కూడా జరుగుతోంది .

(అంతరాయం)

(టిడిపి సభ్యులు "స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలి" అని,
"స్థానిక సంస్థలకు ప్రభుత్వ నిధులు ఇవ్వాలి" అని,
"వెయ్యి కోట్ల రూపాయల దోపిడీని అరికట్టాలి, స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వాలి" అని
నినాదాలు చేశారు)

MR.CHAIRMAN: Question no.67 is over. Enough answer is given by the Minister.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, పంచాయతీ తాలూకు హక్కులకు భంగం కలిగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది . ఈ ఉత్తర్వులను అమెండుమెంటు చేయాలని మేం కోరడం జరిగింది . మరి మంత్రిగారు ముందుకు రాలేదు . పైగా గతంలో తెలుగు దేశం ప్రభుత్వం కూడా చేసింది అంటున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం ఎప్పుడు కూడా ఆవేళ ప్రజలు 25% కాంట్రిబ్యూషన్ ఇచ్చేవాళ్లు కాబట్టి వాళ్లకు నామినేషన్ ఇవ్వడం అనేది జన్మభూమి కార్యక్రమంలో జరిగేది . రెండవది ఫుడ్ సర్వేలలో కూడా Government of India guidelines కూడా follow అవడం జరిగింది . ఇప్పుడు ఈరోజు పంచాయతీకి వెయ్యి కోట్ల రూపాయలు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు సహాయం చేయడం కోసం ఉద్దేశించబడిందనేది మా తాలూకు ఆరోపణ . కాబట్టి ఇందులో సెలక్షన్ ఆఫ్ వర్క్ పంచాయతీలకు ఇవ్వడానికి నిరాకరించినందువల్ల తర్వాత వర్క్స్ అలోకేషన్ పంచాయతీ తాలూకు రికమండేషన్స్‌తో ప్రభుత్వం వారు వర్క్స్ అలోకేట్ చేయాలనే మా యొక్క డిమాండును కూడా మీరు నిరాకరించినందువల్ల, ఆ రెండు నిర్ణయాలు మీరు తీసుకోకపోవడం వల్ల దానికి నిరసనగా తెలుగు దేశం పార్టీ మేము వాకౌట్ చేస్తున్నాం .

(గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, మేం హౌజ్‌ను లేకపోతే మీ యొక్క హక్కులను ధిక్కరించే వాళ్లం కాదు . There is a procedure. ఇది వాళ్లకు ఎంత ఇంపార్టెన్సో మన హౌజ్ అందరికీ అంత ఇంపార్టెన్స్, కాబట్టి నేను కూడా involve అయ్యాను, సలహాలు ఇచ్చాను . సార్ నేను బాధ్యతాయుతంగా ఉండాలనుకున్నాను, చెప్పదల్చుకున్నాను . గతంలో వాళ్లు చేశారు, ఇప్పుడు మేం చేస్తాం అంటున్నారు . ఇది న్యాయమైన స్టేట్‌మెంటు కాదు . ఇది పబ్లిక్ పని, ఇది ట్రాన్స్‌పరెంట్‌గా ఖర్చు పెట్లాలి . ఆ విధంగా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది అని మేం చెబుతుంటే వినడానికి ఇష్టంగా లేరు . అందుకని ప్రొటెస్టుగా నేను వాకౌట్ చేస్తున్నాను .

(గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసినారు )

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, నేను కూడా దీనికి ప్రొటెస్ట్‌గా వాకౌట్ చేస్తున్నాను .

(గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసినారు )

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, నామినేషన్ పద్ధతిపైన ఇవ్వడం అనేది ఇవ్వాళ కొత్తగా వచ్చింది కాదు . గతంలో పువ్వాడ నాగేశ్వరరావు గారు మాతో పాటు శాసన సభలో మెంబర్‌గా ఉండేవారు . ఆనాడు 50% హౌజ్ ఎమ్మెల్యేలు నామినేషన్ పద్ధతిపైన సెలక్షన్ తీసుకున్నారు . అప్పుడు కూడా పంచాయతీలు ఉన్నాయి . మరి పంచాయతీలకు ఎక్కడ కూడా అవకాశం ఇవ్వలేదు అధ్యక్షా .

ఉ. 11.30

వాళ్లకు యం.పి. ఫండ్స్ వున్నాయి. ఇవన్ని చూస్తున్నటువంటి విషయం వాస్తవం కాదా. ఇది ఇప్పుడేమున్నా మా నాయకుడు, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాతనో, నేను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాతో జరిగిందో కాదు, అని కాదని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. అంతకు ముందు వారి ప్రభుత్వం

అధికారంలో వున్నప్పుడే ప్రారంభించారు. జన్మభూమి పథకంలో, ఫుడ్ ఫర్ వర్క్ పథకంలో పెట్టారు. ఇవన్నీ వారే పెట్టారు. అయినను వారు ఆదేశాలివ్వలేదని చెబుతున్నారు. నేను కూడా కాంగ్రేసు పార్టీలోనే వున్నాను. మరి ఆ విషయంలో పెద్దలు ఆదేశాలిచ్చింటే, కావాలంటే నా నియోజకవర్గాన్ని సందర్శించండి. నేను ఏ ఒక్క కాంగ్రేస్ కార్యకర్తకు పనులను అప్పజెప్పలేదు. నేను మా పార్టీ వారి ఆదేశాలను ఏ విధంగా ధిక్కరించగలను? మా నియోజకవర్గంలో పనులను కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకే కాకుండా, సి.పి.ఐ. కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ఇంకా అర్హులైన అందరికి ఇవ్వడం జరిగింది. రేపు రాబోయే రోజుల్లో క్రొత్త పార్టీ వస్తుంది, వారికి కూడా పనులను అప్పగించడం జరుగుతుంది. ఎవరైతే గ్రామంలో పనులు చేయడానికి సమర్థులో, ఎవరైతే నాణ్యమైన పనులను చేపడతారో అటువంటి కార్యకర్తలకు పనులను అప్పగించడం జరుగుతోంది. ఎక్కడ కూడా కేవలం కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకే పనులు అప్పగించాలనే రూల్ లేదు. (సభలో చప్పట్లు) గతంలో వాళ్లే అధికారంలో వున్నప్పుడు వారి పార్టీ కార్యకర్తలకు పనులను అప్పగించడం జరిగింది. ఎవరికైననూ పనులను అప్పగించవచ్చు. కానీ నాణ్యతతో కూడినటువంటి పనులు జరగాలి. ఒక్క సూపర్‌విజన్ పంచాయితీ రాజ్ డిపార్టుమెంటుది తప్ప, డబ్బు డిపార్టుమెంటుది కాదు, మేము నిర్ధారించినటువంటి పనులు అంతకంటే కాదు. కేవలం సూపర్‌వైజ్ చేసి, ఆ పనులను సమర్థవంతంగా, నాణ్యతతో కూడినటువంటి పనులు చేయించేవరకు మాత్రమే పంచాయితీరాజ్ శాఖకు సంబంధం వుంటుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Q.No. 67 (1480)

MR. CHAIRMAN : Question No. 67 (1480) postponed. Question No. 68 (1635) by Mr. M.V.S. Sarma.

**క్రొత్త అటవీ చట్టం క్రింద గిరిజనులపై కేసులు**

ప్రశ్న నెంబరు. 68 (1635) సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, చుక్కా రామయ్య

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) క్రొత్త గిరిజన అటవీ హక్కుల చట్టం క్రింద గిరిజనులకు భూమిని కేటాయించేందు కోసం అన్యాక్రాంతంగా గిరిజనులపై అటవీ శాఖ పూర్వం దాఖలు చేసిన కేసులను సాక్ష్యంగా పరిగణించబడుతుందా?

ఆ) అయితే, అట్టి కేసులెన్ని? ఈ కేసులలో ప్రమేయమున్న గిరిజనుల సంఖ్య ఎంత?

ఇ) క్రొత్త చట్టాన్ని పురస్కరించుకొని ఆ కేసులను ఉపసంహరించుకొనే ప్రతిపాదన ఏదైనా వుందా?

<u>అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామారాజు).</u>

అ) అవునండి.

ఆ) మొత్తం కేసులు 5004. ఈ కేసులలో ప్రమేయం వున్న గిరిజనుల సంఖ్య 33,699.

ఇ)ఈ శాఖలో ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

* * *

శ్రీ ఎం.వి.యస్. శర్మ: అధ్యక్షా, ఈ అటవీ భూముల హక్కులు కల్పించే చట్టం అమలు చాలా వేగంగా చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. ఆ దిశగా జరిగే చర్యలన్నింటిని నేను ఆహ్వానిస్తున్నాను. ఐతే, ఒకసారి

ఆక్రమణ చేసారని వారిపై కేసు నమోదు చేశాక, అదే సాక్ష్యంగా తీసుకుని వారికి భూములను కేటాయించాలనేది చట్టంలో వున్నది. వాళ్లు భూములను కేటాయించిన తరువాత, ఇప్పుడు శాఖలో ప్రస్తుతం అట్టి ప్రతిపాదన లేదు అని అనినప్పుడు, ఒక contradictory situation arise అవుతుంది. ఆ భుమికి అతడు హక్కు దారుడవుతాడు. అదే సమయంలో అతడు భూమిలో దురాక్రమణదారుడవుతాడు. ఆ అసంఘటిత పరిస్థితి ఏర్పడుతుందనేటటువంటిది ప్రభుత్వం దృష్టిలో వున్నదా? అటువంటి contradictory situationను నివారించడానికి ప్రభుత్వం కేసులు ఉపసంహరించుకునేటటువంటిది అవసరమని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తిస్తుందా? ఆ దిశగా ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా అని, చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: సార్, ఇప్పుడు భూములనేటటువంటివి రిజర్వ్డు ఫారెస్ట్ భూములు. అటవీ భూములు. నోడల్ ఏజెన్సీ రీజియన్‌కు సంబంధించి గిరిజన సంక్షేమ శాఖకు చెందినది. తప్పకుండా ఎవరైతే గతంలో భూములను ఆక్రమించారో, వారిపై కేసులు పెట్టాం. కేసుల్లో ఆధారాలొస్తే,వారికి భూములు వస్తాయి. ఆ భూములొచ్చిన తరువాత గిరిజన సంక్షేమ శాఖ వారు ఫలాన వారికి భూములిచ్చామనే సమాచారాన్ని మాకిచ్చిన తరువాత, మేము వాళ్లమీద వున్నటువంటి కేసులను తప్పకుండా వెనక్కి తీసుకోవడం జరుగుతోంది.

## GENERATION OF WIND AND SOLAR POWER

Q. NO. 69 (1871)

MR.CHAIRMAN : Question no. 69, Member not present. Hence it is deemed to have been answered.

Question no. 69 (1871) Sri G.Thippe Swamy

Will the Minister for Energy and Coal, Minorities Welfare, Wakf and Urdu Academy be pleased to state:.

a) Whether it is a fact that various areas in the State are being surveyed for generating Wind and Solar Power;

b) If so, the areas identified for the purpose; and

c) Whether any areas are identified as suitable in Anantapur District ; and

d) If so, the details thereof.

MINISTER FOR ENERGY AND COAL (SRI MOHD ALI SHABBIR).

a) Yes Sir, Surveys have been undertaken for identifying feasible Locations for generating wind power. No survey is taken up for generating solar power.

b) 32 sites have been identified for setting up wind power projects. The details are placed on the table of the House. (అనుబంధము)

c) Yes Sir

d) The details of sites in Ananthapur District are placed on the Table of the House. (అనుబంధము)

Q.NO.70 (1709)

MR. CHAIRMAN: Question No. 70 is postponed.

స్వల్ప వ్యవధి ప్రశ్నలు

S NQ. 167 (70A)

శ్రీ వి. భూపాల్ రెడ్డి : గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్రేటర్ హైద్రాబాద్ పురపాలక కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న మెట్రో రైలు పథకాన్ని రవాణా సౌకర్యం కోసం మియాపూర్ నుండి పఠాన్ చెరు వరకు పొడిగిస్తారా?

ఆ) అట్టి పొడిగింపు ద్వారా రోజుకు సుమారు 50,000 మంది ప్రయాణీకులు లబ్ధిపొందుతారన్న విషయం వాస్తవమేనా?

<u>పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, (శ్రీ కోనేరు రంగారావు).</u>

అ) లేదండి. 1వ దశ క్రింద హైదరాబాదు మెట్రో రైలు కారిడార్-1 మియాపూర్ వరకు మాత్రమే ఉంటుంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, ఎల్.బి. నగర్ నుండి మియాపూర్ వరకు, మియాపూర్ నుండి శిల్పారామం, హబ్సిగూడ వరకు ఇచ్చినటువంటి మెట్రోరైల్ లైన్ చాలా ఉపయోగంగా వుంది. అది ఇచ్చినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఆఖరున శిల్పారామం నుండి నాగోల్ వరకు విస్తరించడం జరిగింది. నేను విస్తరించినందుకు ఎటువంటి అభ్యంతరం చెప్పడం లేదు. కానీ, నాగోల్ చిన్న గ్రామం. అంత అవసరం అక్కడ లేకున్నా, అక్కడికి విస్తరించినందుకు చాలా సంతోషంగానే వుంది. ముఖ్యంగా మియాపూర్ నుండి లింగంపల్లి, లింగంపల్లి నుండి పఠాన్ చెరు ఏదైతే వుందో, అక్కడ చాలా పరిశ్రమలు వున్నాయి. కావాలంటే విచారించండి. ఆ రోడ్డుపై రోజుకు వెయ్యి ట్రిప్పులు ఆర్.టి.సి. వారు బస్సులను నడుపుతున్నారు. ఆ ప్రదేశంలో వున్నటువంటి ఫ్యాక్టరీలైన బి.హెచ్.ఇ.ఎల్, ఇక్రిశాట్, బి.డి.ఎల్., ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు వున్నాయి. వాటిల్లో పనిచేస్తున్నటువంటి ఎంప్లాయిస్ వచ్చి పోతుంటారు. జాతీయ రహదారి మీదనే పెద్ద, పెద్ద ఫ్యాక్టరీలు వున్నాయి. రోజుకు ఆ రోడ్డుపై ప్రయాణించడానికి చాలా ఇబ్బంది వుంది. రోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిజంగా కూడా వాహనాలకు డీజలు, పెట్రోలు వృధా అవుతుంది. కనుక మెట్రోరైల్ లైన్‌ను పఠాన్‌చెరు వరకు విస్తరించినట్లైతే చాలా ఉపయోగం వుంటుంది. అక్కడ సామాజిక న్యాయం జరుగలేదనే ఉద్దేశంతో అనేక ఉద్యమాలు జరుగుతున్నాయి. మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, ఆ ప్రాంతానికి మెట్రో రైల్ లైన్ విస్తరించినట్లైతే ప్రజలకు చాలా మేలు చేసిన వాళ్ళవుతారు. ఈ విషయంలో దయచేసి మంత్రి గారిని శ్రద్ధతీసుకోమని మీ ద్వారా కోరుతున్నాను. ఇంకో మాట, గతంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం కూడా యం.యం.టి.యస్. మార్గాన్ని లింగంపల్లి నుండి పఠాన్ చెరు వరకు ప్రవేశపెట్టి, కొద్దిరోజులకు దాన్ని లింగంపల్లి వరకే ఆ లైన్‌ను పరిమితం చేసి, పఠాన్‌చెరు ప్రాంతానికి నడపడం నిలిపి వేయబడింది. రైల్వేలైన్ వేసి, స్టేషన్‌ను ఏర్పాటు చేయడం కూడా జరిగింది. అన్ని వసతులున్ననూ అక్కడికి రైల్ వసతి లేదు. అక్కడి వరకు ఇకనుంచైనా పొడిగించినట్లైతే బాగుంటుంది. ఈ రెండింటిపై పునరాలోచించవలిసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఈ మూడు మెట్రో రైలు కారిడార్స్‌పై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. టెండర్లు పిలిచారు. టెండర్ బిడ్స్‌ను కూడా ఓపెన్ చేశారు. ప్రభుత్వం కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టబోతోంది. ఈ

విషయంలో పొడిగించాలనేటటువంటి ప్రతిపాదనలు చాలా ప్రాంతాల్లో వున్నాయి. మొదటి దశ పూర్తి అయిన తరువాత, రెండవ దశలో గౌరవ సభ్యులు సూచించినటువంటి ప్రతిపాదనలనుకూడా ప్రభుత్వం తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటుందని చెప్పి మీ ద్వారా సభకు తెలియజేయుచున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, అక్కడ ఇప్పటికే పఠాన్ చెరు వద్ద రింగ్ రోడ్డు వచ్చింది. మియాపూర్ నుండి పఠాన్ చెరు మధ్య దూరం కేవలం 8 కిలో మీటర్లే వుంది. ఎలాగు నాగోల్‌కు అవసరమున్నా, లేకున్నా చేశారు. పఠాన్ చెరు వరకు కూడా విస్తరించినట్లైతే బాగుంటుందని నేను కోరుతున్నాను. ప్రజల సౌకర్యార్థం చేసినట్లుగా వుంటుంది. చాలా మంచికి దీనిపై మంచి అభిప్రాయముంది. దానిపై పునరాలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, యం.యం.టి.ఎస్. లింగంపల్లి, పఠాన్ చెరు వరకు పొడిగించాలనేటటువంటి ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలోకి రావడంతో, ప్రభుత్వం దాన్ని ఆమోదించింది. కానీ ఇది ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది. కేంద్ర ప్రభుత్వ పరిశీలన, ఆమోదానంతరం కార్యరూపం దాల్చుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేయాలనేటటువంటి నిర్ణయానికి వచ్చింది. కానీ రైలు లైన్ పొడిగించే విషయంలో కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందాల్సి వున్నది. విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఆమోదం గురించి నిల్వలో వున్నది. తప్పకుండా ఆమోదానంతరం దీన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

**ఉ. 11.40**

స్వల్ప వ్యవధి ప్రశ్నలు

ప్రశ్న నెం. 70 (B)

MR.CHAIRMAN: Member is not there. SNQ is deamed to have been answered.

**క్షౌర వృత్తిదారుల సమస్యలు**

శ్రీ చేరుపల్లి సీతారాములు:

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. 2008, జూన్‌లో ఆంధ్రప్రదేశ్ క్షౌర వృత్తిదారుల సంఘం, తమ సమస్యల గురించి వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి గారికి ఒక విజ్ఞాపనను సమర్పించిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి;

వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి (శ్రీ ఎం. ముఖేష్‌గౌడ్) :

అ. అవునండీ.

ఆ. వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి గారు 7-7-2008 తేదీన సంబంధిత శాఖాధికారులతో పాటు సంఘం ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నాయి బ్రాహ్మణులకు సమాఖ్య మంజూరు చేసిన రుణాల మాఫీ వంటి సంఘం లేవనెత్తిన డిమాండును ఇదివరకే అంగీకరించడమయింది.

<u>70వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము కృష్ణాజిల్లా కాట్రేనిపాడులో అటవీ భూమి ఆక్రమణ గురించి.</u>

**గౌ. అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (ఎస్. విజయరామరాజు) :**

కాట్రేనిపాడు అటవీ బ్లాకు 6,766.00 ఎకరాల విస్తీర్ణం మేర వుంది. దీనిని 1972 లో 1967, ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 4వ విభాగం క్రింద ప్రకటించడమయింది. ఈ బ్లాకు మాజీ– ఎస్టేట్ అటవీ ప్రాంతంగా వుంది. దీనిలో కాట్రేనిపాడు, గోపవరం, బలివ, వెల్పుచర్ల, చిల్లబోయినపల్లి, మడిచెర్ల, జంగంగూడెం గ్రామాలు ఉన్నాయి. 1967, ఎ.పి. అటవీ చట్టం క్రింద ప్రకటించిన 6,766 ఎకరాలలో నుంచి, 4,728.39 ఎకరాలు 1281 మంది స్థానిక గ్రామస్థుల ఆక్రమణ క్రింద వున్నాయి.

అటవీ భూములను ఆక్రమించుకున్నందుకు బాధ్యులైన వ్యక్తులపై ఎటువంటి విచక్షణ లేకుండా, వారు పేదవారా లేదా భూస్వాములా అనే వారి హోదాతో నిమిత్తం లేకుండా ఆక్రమణదార్లందరిపై నేరాల కేసులను బుక్ చేయడమయింది. ఈ కేసులు వివిధ కోర్టులలో పెండింగులో వున్నాయి.

అనేకమంది ఆక్రమణదార్లు గత 15 నుండి 30 సంవత్సరాలుగా మామిడి, పామాలీవ్ తోటలను పెంచుతున్నారు. ఈ గ్రామాలలోని కొన్ని పట్టా భూములను కూడా ఈ అటవీ ప్రకటనలో చేర్చారని రెవిన్యూ అధికారులు క్లెయిమ్ చేస్తున్నందున, రెవిన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం కూడా వుంది. తదుపరి ఆక్రమణలను నిరోధించడానికి, కోర్టులలో కేసులను పరిష్కరించడానికి సిబ్బంది కృషి సల్పుతున్నారు.

చెట్టు పట్టా పథకాన్ని 1988 నుండి 1990 వరకు కృష్ణా జిల్లాలోని 323 హెక్టార్ల విస్తీర్ణం మేర గల అటవీ ప్రాంతాలలో అమలుపరచడ మయింది. చెట్టు పట్టా పథకాన్ని దుర్వినియోగ పరుస్తూ ఈ ప్రాంతాలలోని అధిక భాగం భూములను చివరికి మామిడి, జీడిమామిడి తోటలుగా మార్చడమయింది.

ఈ ప్రాంతాలను 1967, ఎ.పి. అటవీ చట్టం 4వ విభాగం క్రింద ప్రకటించినందున, వివిధ క్లెయిముదార్ల నుండి అంటే క్లెయిముల స్వభావాన్ని బట్టి, విజయవాడలోని ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి ఈ క్లెయిములను పరిష్కరించవలసి వుంటుంది. వివిధ కోర్టులు, ఫారెస్టు సెటిల్‌మెంటు అధికారి కూడా ఈ క్లెయిములను పరిష్కరించినపుడే, ఆక్రమణదార్లను తొలగించినపుడే, కాట్రేనిపాడు బ్లాకులోని ప్రాంతాలలో వన సంరక్షణ సమితుల ద్వారా అటవీ మొక్కలను నాటేందుకు వీలవుతుంది. వి.ఎస్.ఎస్. సభ్యులు, తాము నాటి, సంరక్షించిన చెట్ల నుంచి లభించే మొత్తం ఫలసాయాన్ని, కలపను వారే స్వంతం చేసుకోగలుగుతారు.

**సభా సమక్షంలో ఉంచిన పత్రము**

1) A copy of the GO Ms. No.85, Energy (Power-I) Department, dt. 2-7-2008, in compliance with Sub-section (2) of Section-2 of AP Essential Services Maintenance Act, 1971."

MR. CHAIRMAN : Now, Tea-Break for 15 minutes.

**(The House then adjourned for Tea-Break at 11-45 AM for 15 minutes)**

మ. 12.10

( టీ విరామానంతరం సభ మ. 12.18ని.లకు తిరిగి సమావేశమైంది.)

( మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ప్రత్యేక ప్రసాతవనలు

1. కులాంతర వివాహం చేసుకున్నవారి సంతానానికి రాజకీయ రిజర్వేషన్లు వర్తింపచడం గురించి.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 317 జి.ఓ. ని 1976వ సంవత్సరంలో విడుదల చేయడం జరిగింది. కులాంతర వివాహాలు చేసుకొన్న వారికి విద్యా, ఉపాధి, ఇతర రంగాల్లో రిజర్వేషన్ వంటి వాటిని కల్పించి ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఆ జి.ఓ. ఇచ్చింది. తల్లి ఒక కులము, తండ్రి మరో కులము అయినప్పుడు విద్యారంగంలో వారికి అవకాశం కల్పిస్తున్నారు.

మ. 12.20

రిజర్వేషన్సులో కూడా వారికి కులాంతర వివాహం చేసుకున్నారు అన్న వుద్దేశ్యంతో మొన్నటి వరకూ రూ. 5 వేలు ఇస్తున్నటువంటిది రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం దానిని రూ. 10 వేలు చేయడం జరిగింది. అది అభినంద నీయం . అయితే, తల్లి ఒక కులం, తండ్రి ఒక కులం వున్నటువంటి పిల్లలకు విద్యా, ఉపాధి విషయంలోనే కాకుండా రాజకీయంగా కూడా రిజర్వేషన్ వర్తిస్తుందా లేదా? అంటే సపోజ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి లకు పోటీ చేయడానికి ఆ రిజర్వేషన్ కేటగిరీలలో వారి సంతానం వస్తారా రారా అన్నది క్లారిఫై చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన వుంది. ముఖ్యంగా కులాంతర వివాహం చేసుకున్నప్పుడు వారు రకరకాల సమస్యలు వారు ఎదుర్కొంటున్నారు. కాబట్టి, ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అండగా వుంటుందన్న విషయం వివరించవలసిందిగా సంబంధిత మంత్రి గారిని అడుగుతున్నాను.

MR.CHAIRMAN: I am not allowing anybody.

**2. ట్రాన్స్‌కో సి.ఎం.డి. (అజయ్ కలాం) పై చర్య గురించి.**

శ్రీ జె. ప్రభాకర్ రావు : అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో దళితులందరూ కూడా ఆనందంతో, హాయిగా వుండాలనే కోరుకుంటున్నాం . దురదృష్టవశాత్తూ, రెండు రోజుల క్రితం ట్రాన్స్‌కో సిఎమ్‌డి అయినటు వంటి అజయ్ కలాం గారిని ,ఆ ఆఫీసులో ఉన్నటువంటి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ వెళ్లి ఆఫీసులో డా. అంబేద్కర్ గారి బొమ్మ పెట్టుకుంటామని అడిగారు. దానికి పర్మిషన్ ఇవ్వమని అడిగితే, వారు పర్మిషన్ ఇవ్వకుండా, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని అబ్‌యూజ్ చేసినట్లుగా దళిత సంఘాలన్నీ మన ఇందిరా పార్కు దగ్గర ధర్నాలు చేస్తు న్నారు. ఆ అబ్ యూజ్ చేయడం కూడా వాళ్లు చెప్పే విధానం ఎలా వుందంటే, అంబేద్కర్ గారి కంటే చాలా మంది ఈ దేశంలో ........

MR.CHAIRMAN: Don't go into the details.

శ్రీ జె. ప్రభాకర్ రావు: అధ్యక్షా, అంటే డీటెయిల్సు సభకు కూడా తెలియాలి కదండీ. అతని మీద ఈ ప్రభుత్వం ఖచ్చితంగా చర్య తీసుకోవాలని. దళితుల మీద అక్కడ జరుగుతున్న ధర్నాల మీద అన్‌రెస్ట్ సృష్టించి చేసే విధానాలను తీవ్రంగా ఖండించాలని , మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: Short discussion. Reply by the Minister. Let the Minister clarify.

**లఘు చర్చ**

**ప్రభుత్వ భూముల అమ్మకం, కోర్ల్ కారిడార్, ప్రత్యేక ఆర్థిక మండలాలపై చర్చకు మంత్రుల సమాధానం.**

**(అనుబంధము)**

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు (రెవెన్యూ మంత్రి) : ఛైర్మన్ సార్. మొట్టమొదటగా ఈ షార్ట్ డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేసినటువంటి గౌరవ సభ్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు, పద్మ రాజు గారు, నాగేశ్వర రావు గారు, జెల్లి విల్సన్ గారు , సీతా రాములు గారు, భట్టి గారు, ప్రభాకర్ గారు అందరూ వారి అభిప్రాయాలను, సూచనలను ప్రభుత్వానికి తెలిపారు. నేను వారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అసలీ చర్చ ఒక విధంగా రావడం నేను స్వాగతిస్తున్నాను. నిజంగా శాసన సభలో అయినా వస్తుందేమోనని చెప్పాను. . అక్కడ అంత అవకాశం లేకుండా పోయింది. కొంత కాలం వృధా అయినట్లుగా అనిపిస్తున్నది. ఇది పెద్దల సభ. దీనిలో అయినా ఇలాంటి ముఖ్యమైన విషయాన్ని చర్చకు మీరు అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే బయట కూడా నేడు ఈ విషయం గురించి అనేక మంది సభ్యులు గాని, పార్టీలు గాని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. చేసినప్పుడు కొన్ని విషయా లను మాట్లాడిన పార్టీలు పూర్తిగా ప్రభుత్వం తాలూకు ఆలోచనా విధానాన్ని తెలియక గాని, వారి అపోహలు క్లారిఫై చేయడానికి అవకాశం లేని సందర్భంలో బయట కొన్ని విషయాలు చెబుతున్నారు. వ్యక్తులు మాట్లాడుతున్నారు. ఇది ఒక విధంగా క్లారిఫై చేయడానికి సరైన అవకాశమని ప్రభుత్వం భావిస్తున్నది.

దురదృష్టం ఏమిటంటే , ఒక మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రారంభించిన ప్పుడు దాని గురించి నెగిటివ్‌గా ప్రచారం జరుగుతున్న సందర్భానికి నేను చాలా విచారిస్తున్నాను. సభ్యులు బై అండ్ లార్జ్ మాట్లాడినప్పుడు వున్నటువంటి అంశాలలో నాతో సహచర మంత్రులు ఇద్దరు వున్నారు. ఆ బాధ్యతలను చూస్తున్న వారు. వారు డీటెయిల్సు ఇస్తారు. భూమి కేటాయింపు అన్నది చూస్తే ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం వుంది. ఈ విధానంలో భూమి అన్నది వ్యవసాయ యోగ్యమైన దానిని పేదలకు పంపిణీ చేయాలన్నది. ఇది అత్యంత ప్రధానమైనటువంటి అంశం కాంగ్రెసు ప్రభుత్వాలకు. అది నేడు కాదు. దేశంలో స్వాతంత్ర్యానంతరం వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వాలన్నీ చేస్తున్నదే. అదే విధానాన్ని ఈ ప్రభుత్వం కూడా మరింత వేగవంతంగానూ, పటిష్టంగాను అమలు చేసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. గతంలో కూడా దీని గురించి మాట్లాడటం జరిగింది. 6 లక్షల 37 వేల ఎకరాల భూమి ఈ రాష్ట్రంలో గత నాలుగు విడతలుగా పంపిణీ చేసినదానిలో ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి గురించి, ఎంత ఇంపా ర్టెన్సు ఇస్తామన్న దానిని గురించి మళ్లీ నేను వేరేగా చెప్పవలసిన అవసరం లేదు.

రెండవది, ఇళ్ల స్థలాల కోసం భూమిని ఇవ్వడం . లక్షలాది మంది ఇళ్లు లేని నిరుపేదలు రాష్ట్రంలో వుంటే, ఆ విధంగా వారు వుండటం భావ్యం కాదని ఈ ప్రభుత్వం వారికి భూమి ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ భూమి వుంటే ఇస్తున్నాం . లేనప్పుడు అలాంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి కొని అయినా సరే ఇచ్చేటువంటి కార్య క్రమం చేస్తున్నాం .

మూడవది, ఇండస్ట్రీస్ ప్రమోట్ చేయడం . అవి పబ్లిక్ సెక్టార్‌లో గాని, ప్రైయివేటు సెక్టార్‌లో గానీ వచ్చినటు వంటి వాటికి భూమి కేటాయింపు చేయడం . ఇనిస్టిట్యూషన్స్ ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన, దేశ వ్యాప్తంగా పేరు

పొందిన సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి సంస్థలకు భూమి కేటాయించడం . తర్వాత ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు వాటికి వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను, యాక్టివిటీస్‌ను దృష్టిలో పెట్టుకున వాటికి భూమి కేటాయించడం . అలాగే మన సమాజంలో వుండే ఉద్యోగ వర్గాలు, లేదా ఇతర సొసైటీలు ఏర్పాటు చేసుకున్నటువంటి మిడిల్ క్లాస్ వారికి భూమి కేటాయించడం . ఈ విధంగా ఒక నాలుగు అయిదు రకాలుగా భూమి కేటాయించడం అనే విధానం ఈ ప్రభుత్వం చేసింది. సభ్యులందరికీ ఈ విషయం తెలుసు. ఇందులో కొంత మంది మాట్లాడినప్పుడు ఏ విషయాన్నైనా తప్పు పడుతున్నారు. ఇది చూసినప్పుడు ఎస్ఇజెడ్ లకు సంబంధించి నిన్న కొంత చర్చ నడచింది. సంబంధిత మంత్రులు చాలా డీటెయిల్డ్‌గా దీని గురించి చెబుతారు.

ఆంధ్ర ప్రదేశ్ గురించి ఒకసారి మనం చూస్తే, ఇక్కడ సుమారు 2 లక్షల 75 వేల స్క్వేర్ కిలో మీటర్సు భూమి కలిగి వుంది. ఇది అదృష్టం . చాలా రాష్ట్రాలలో కేవలం మనం తీసుకుంటే, 8 కోట్ల 12 లక్షల జనాభా కలిగినటువంటి రాష్ట్రానికి ఇంత భూమి కలిగి వుండటం అదృష్టం . మన దేశంలో చాలా రాష్ట్రాలలో ఇలా లేదు. ఉత్తర ప్రదేశ్ మనకంటే సుమారు రెండు రెట్లు జనాభా అధికంగా కలిగి వుంది. కాని దానికి ఇంత భూమి లేదు. పశ్చిమ బెంగాల్ వుంది . అది కూడా మన రాష్ట్రం కంటే కొద్దోగొప్పో ఎక్కువ జనాభా కలిగి వుంది. వారికి మనకంటే సగం కూడా భూమి లేదు. కేరళ తీసుకుంటే , ఇంకొక పద్ధతి వుంది. అంటే దేశంలో వున్న ఇతర రాష్ట్రాలన్నింటినీ తీసుకుంటే ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌కు డెఫినెట్‌గా ఇది ఒక గొప్ప ఎస్సెట్. అందుచేత ఈ ప్రభుత్వం ఏమంటుందంటే, మీరు కేరళలో భూమి ఇవ్వడానికి అనుసరించిన పద్ధతిని మనం అనుసరించాలని చెబితే అది కరెక్టు కాదు. పశ్చిమ బెంగాల్ అనుసరించిన పద్ధతి మనం అనుసరించాలంటే అది పద్ధతి కాదు. అది కరెక్టు కాదు. ప్రతిరాష్ట్రానికి ప్రత్యేకమైనటువంటి పరిస్థితులున్నాయి.

మ 12.30

ఆ పరిస్థితుల నేపథ్యంలో ఆ రాష్ట్రం, ఆ రాష్ట్ర ప్రయోజనాలు, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను, రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలను వెతుక్కోవడమనేది తప్పనిసరి పరిస్థితి. ఒక వేళ, అలా చేయకపోతే, ఆ ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరించినట్లు లెక్క. ఈ ప్రభుత్వం, సభ్యులందరికీ సవినయంగా మనవిచేసేదేమంటే , మొదటి రోజు నుంచి ఈ కార్యక్రమం మీద దృష్టి పెట్టి, ఉన్న భూమిని ఎలా సద్వినియోగపరచాలన్న ఆలోచనతో అనేకమంది నిపుణులతో మాట్లాడాము. అనేక విషయాలు ప్రజలతో కలసి తిగిరినప్పుడు చూసాము. ఆ ప్రాంతాలలో ఉన్న భూమి వినియోగం చూశాం. చూసి, ఈ విధానాన్ని రూపొందించాం. ఆ విధాన పరిధిలోనే, నేడు ఈ ప్రభుతం భూమి కేటాయింపులు చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతేగాని, ఇది అప్పటికప్పుడు వచ్చిన ఆలోచన కానేకాదు. ఆ వేళకావేళ నిర్ణయం తీసుకొని, ఒక ఇన్‌స్టిట్యూట్‌కి గాని, ఒక వ్యాపార సంస్థకు గాని, ఒక ఇండస్ట్రీకి గాని ఇచ్చిన కార్యక్రమం కానేకాదని మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో భూమి చూస్తే, 50 శాతం భూమి మాత్రమే arable land అంటే, వర్షాభావం గాని, కెనాల్స్ గాని, రకరకాల బోర్‌వెల్స్ గాని, ట్యూబ్ వెల్స్‌గాని ఇచ్చి, వ్యవసాయం చేసుకోవడానికి యోగ్యమైన భూమి, కేవలం మూడు కోట్లు దాటి అంటే సగం భూమి మాత్రమే వ్యవసాయానికి యోగ్యంగా ఉంది. కాని, అంత భూమికీ ఇప్పటివరకూ మనం నీరివ్వలేకపోతున్నాము. నీరు ఇవ్వవలసిన భూమి కేవలం ఒక్క లక్ష.... ఫిగర్స్ తరువాత కన్‌ఫామ్ చేస్తాను, దాదాపు కోటీ అరవై లక్షల ఎకరాల భూమి ఉంది. మరో కోటి ఎకరాల భూమి ఇవ్వాలనే ప్రోగ్రాం కొరకు ప్లాన్ చేశాం. అంటే arable land అంతటినీ, వ్యవసాయ యోగ్యమైన భూములుగా మార్చడానికి ఉండే అవకాశాలను, మొదటి సంవత్సరం బడ్జెట్‌లో పెద్దయెత్తున కేటాయింపులు ద్వారా ప్రారంభించాం.

ఇదంతా వ్యవసాయ యోగ్యంగా చేయాలని మాటలు చెప్పడం కాదు, వెంటనే ఆమోదించి బడ్జెట్ చెబుతుంది. ఈ భూమిని వినియోగించడానికి ఈ ప్రభుత్వం ఏ దిశ వైపు వెళుతుంది అనేది, అలకేషన్ చేయడం ద్వారా ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఆ దిశ వైపు తీసుకువెళ్లుతున్న విషయాన్ని స్పష్టం చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇప్పుడు, ఎస్.ఇ.జడ్‌ల గురించి సభ్యులు మాట్లాడినప్పుడు భూమి ఇచ్చేస్తున్నారు అన్నారు. వ్యవసాయయోగ్యమైన భూమిని మీరు పాడుచేస్తున్నారని అంటున్నారు కదా, అది కరెక్ట్ కాదని మనవిచేస్తున్నాను. ప్రపంచమంతా ఎస్.ఇ.జడ్‌ల కాన్సెప్ట్ ఎప్పుడో వచ్చింది. ఇప్పటికే 130 దేశాలు ఎస్.ఇ.జడ్ లు పెట్టుకొని, ప్రపంచమంతా ఒక దిశ వైపు వెళుతుంది. ఆ నేపథ్యంలో దేశంలో కూడా ఎస్.ఇ.జడ్‌ల కాన్సెప్ట్ వచ్చింది. దేశంలో కూడా ఎస్.ఇ.జడ్‌లు తీసుకొని, ఈ దేశాన్ని అభివృద్ధి చేయాలనుకునేదానిని మనం ఆమోదించుకున్నాం, ఆ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వచ్చింది. ఇప్పుడు దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఎక్కువగా ఎస్.ఇ.జెడ్‌లను స్థాపించదలచాం. అభివృద్ధి చెందుతున్న దేశాల GDP Growth చూసినప్పుడు, ఎస్.ఇ.జడ్‌ల కాన్సెప్ట్‌తో చాలా పెద్దయెత్తున ముందుకు సాగాయి. మనం కూడా ఆ మార్గంలో వెళ్లాలని వారిని అనుసరించినప్పుడు, దేశమంతా ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ దానికంటే ఎక్కువ సాధించుకుంటూ, ఎక్కువ ఎస్.ఇ.జడ్‌లను పెట్టాలని నిర్ణయం తీసుకుంటూ, దానికి తగ్గట్లు ప్రభుత్వ యంత్రాగాన్ని ఆ దిశవైపు నడిపిస్తూ వుంటే, మనం దానిని విమర్శిస్తామా? సమర్థిస్తామా? గౌరవ సభ్యులు చెప్పాలి. ఇంక ఆబ్జెక్టివ్స్ గురించి నేను చెబుతాను, తరువాత మినిస్ట్రీ చెబుతుంది. ఎస్.ఇ.జడ్‌లలో ప్రధానమైన అంశం ఏమిటంటే, భూమినిస్తున్నారని, భూములు అమ్మేస్తున్నారని అంటున్నారు. అది కరెక్ట్ కాదని మనవిచేస్తున్నాను. భూమిని అమ్మడానికి ఎస్.ఇ.జడ్‌లకు అధికారం లేదు. ప్రధానంగా, విమర్శించే సభ్యులు ఆ విషయంలోనే తప్పుచేస్తున్నారని మనవిచేస్తున్నాను. ఎస్.ఇ.జడ్‌లకు కేటాయించే భూములను అమ్ముకునే అధికారం వారికి లేదు. బ్లంట్‌గా మీరేం చెబుతున్నారు, ఒక చిన్న విషయాన్ని, భూమి కేటాయిస్తున్నారనే విషయాన్ని ప్రజలలోకి విడిచిపెడుతున్నారు. అక్కడేమో రియల్ ఎస్టేట్ మాదిరి ఇళ్లు కట్టి అమ్మేస్తున్నారని చెబుతున్నారు. అమ్మే అధికారం వారికి లేదు. లీజ్ అవుట్ చేసే అధికారం తప్పా, అమ్మే అధికారం లేదు. ఇంకా భూములను దేనికిదేనికో అమ్మేస్తున్నారని చెబుతున్నారు. నేను మొదటే చెప్పాను, ఉన్నటువంటి భూమిని ఈ రాష్ట్ర ప్రజల తాలూకు జీవన ప్రమాణాలను పెంచడానికి, ఏవిధంగా ఉపయోగించాలనే దాని మీద ఆలోచిస్తున్నాం. ఉపయోగించినప్పుడు ఎక్కడో కొంత భూమిని ఆక్షన్ వేసి అమ్మారంటున్నారు. అమ్మినటువంటి భూమి ఎంత? మనకు అందుబాటులో ఉన్న భూమి ఎంత? ఒక భూమి అమ్మి, ఒక ప్రాజెక్ట్ కట్టి అక్కడ ఉన్న లక్షలాది ఎకరాలకు నీరందించి వారి, జీవన పరిస్థితులను పెంచే ప్రయత్నం ప్రభుత్వం చేస్తే తప్పేంటని అంటున్నాను.

1996లో శాసన సభలో చర్చ జరిగింది. చర్చ జరిగినప్పుడు, అధికార పార్టీ సభ్యులు ఆరోజే ఒక మాట చెప్పారు. వారు ఇప్పుడు టి.ఆర్.యస్ అధ్యక్షులుగా ఉన్నారు గాని, అప్పుడు టిడీపీలోనే ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన జరిగిన చర్చలో, ఇప్పుడు టి.ఆర్.యస్ అధ్యక్షులుగా ఉన్నవారు, అప్పుడు టిడీపీ సీనియర్ సభ్యులుగా ఉండి చెప్పిన మాట. "ఇక అప్పులు, ఆ అప్పులకు వడ్డీలు ఎలా చెల్లిస్తాం, పట్టణ ప్రాంతాలలో కొన్ని వందల కోట్ల రూపాయల విలువైన భూములు, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమైపోతున్నాయి. వీటిని ఆక్రమించుకొని ధనవంతులౌతుంటే, నిస్సహాయంగా ప్రభుత్వం చూస్తుంది. అప్పులు తీర్చడానికి పరిస్థితులుంటే, ముందుకు పోవడానికి క్రొత్తగా అప్పులు తెచ్చుకోవడానికి, క్యాపిటల్ పెట్టి రెమ్యూనరేటివ్ ప్రగతి సాధించడానికి వీలుంటుంది. ప్రభుత్వం ఇటువంటి విలువైన ఆస్తులను వేలం వేసి, అప్పులు తీర్చడానికి ఆస్కారం ఉందేమో చూడాలి " ఇది ఈ రాష్ట్రంలో ఉన్న తెలంగాణా ప్రాంతానికి చెందిన ఒక ప్రధానమైన రాజకీయ పార్టీకి చెందిన అధ్యక్షుడు శాసన సభలో చేసిన సూచన. దీన్ని ప్రాతిపదికగా మేము చేసామని అనడం లేదు. అభిప్రాయాలు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయి అనంటాను.

ఇలాంటి అభిప్రాయాన్ని మళ్లీ మార్చుకోవడానికి అవకాశం ఉందా? అని అడుగుతున్నాను. ఇది ఒక అభిప్రాయం, రాష్ట్ర వ్యాప్తంగా ఉండే ఒక ప్రధానమైన రాజకీయపార్టీకి ఆనాడు ఉన్న అభిప్రాయం, ఇప్పుడొక ప్రధానమైన పార్టీకి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి అభిప్రాయం. ఈ అభిప్రాయం మళ్లీ మారిపోవడానికి అవకాశముందా? అని అంటున్నాను. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మారిపోయాయి, కాని వారి స్టాండ్ ఎందుకు మారిపోయిందని అడుగుతున్నాను.

శ్రీ పొగాకు యాదగిరిః అధ్యక్షా, ప్రస్తుతం చంద్రశేఖర్‌రావు గారు ఈ సభలో లేరు, ఆ సభలో లేరు. ఇప్పుడు వారి ప్రస్తావన అవసరమా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు: తప్పకుండా అవసరమే. ఇంకా విమర్శల జోలికి కూడా నేను వెళ్లదలుచుకోలేదు. నేను చంద్రశేఖర్ రావు గురించి అనలేదు. కేవలం ఒక పార్టీకి సంబంధించిన స్టాండ్....

(అంతరాయం)

భూమి నిరర్ధకమైనటువంటి ఈ ఆస్తి అనే దాని గురించి ఈ ప్రభుత్వం ఇస్తున్న డెఫినిషన్ గురించి...

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, మంత్రి గారు చాలా వెనక్కెళ్లి మాట్లాడుతున్నారు.

Sri Dharman Prasad Rao : I am not criticizing any individual.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః నేనేం అనలేదండీ. నేను కించపరచడానికి గాని, ఆపు చేయడానికి గాని కాదు సార్. Sometimes we do take some decisions. ఒకవేళ పొరపాటైతే మార్చుకుంటే తప్పండి? మార్చుకుంటారా? అంటున్నారు, మీ ముఖ్యమంత్రిగారు మార్చుకున్నారు సార్.

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వరరావుగారు మంత్రిగారు ఒక రిఫరెన్స్‌గా చెప్పారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః వారు మార్చుకుంటామంటున్నారు, మేము మార్చుకున్నాము, అవసరమైతే మీరు కూడా మార్చుకోవలసి వస్తుంది. డా.రాజశేఖర్ రెడ్డిగారు చేంజ్ అయ్యారు. మేము కూడా చేంజ్ అవుతున్నాము.

MR. CHAIRMAN : It is not a debatable point.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, భూమనేది, ప్రధానమైన వనరు. అది మేము కాదనడం లేదు. నిరర్ధకమైనటువంటివి అనే దాని గురించి ప్రభుత్వానికి సంబంధించి డెఫినిషన్ ఏమిటని సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు గారు ఇప్పుడే అడిగారు. ఎక్కడైతే, ఉన్నటువంటి భూమిని అత్యధిక ప్రయోజనాల కోసం వినియోగించడం జరుగుతుందో, అది ప్రభుత్వం ఎంచుకుంది. అసలు ప్రయోజనం లేకుండా భూమిని పెట్టుకొని ఉంటే అది నిరర్ధకమైనదవుతుంది. రాష్ట్రంలో ఉన్న లక్షలాది ఎకరాల భూమి వ్యవసాయం చేయకుండా అలాగే వుంటే, రాష్ట్రంలో ఉండే ఇన్ని లక్షల ఎకరాల భూమి మాకుంది, arable land ఉందని, చెప్పుకున్నందువలన ప్రయోజనం లేదు. యారబుల్ ల్యాండ్‌కు ఇరిగేషన్ ఫెసిలిటీస్ అందించడం ద్వారా ఒక ప్రయోజన కరమైన ఆస్థి క్రింద దానిని తయారు చేయగలుగుతాం. దాంట్లో ప్రొడక్టివిటీ వస్తుంది, పని కలుగుతుంది. దానివల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. హైదరాబాద్, రంగారెడ్డి, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి చుట్టూ ఉన్నటువంటి భూములను అలాగే

పెట్టుకునేదానికంటే, ఆ భూములను ఒక ప్రయోజం కోసం, అత్యధిక ప్రయోజనాన్నిచ్చే యాక్టివిటీ కోసం ఇవ్వడంలో తప్పేమిటి? అని అడుగుతున్నాను.

మ.12.40

ఆ భూమిని ఎవరూ తీసుకెళ్లరు. భూమిని భారతదేశంలో ఉండేవారికే ఇస్తారు. దాని మీద పెట్టుబడులు రావడంవలన ప్రత్యక్ష ప్రయోజనాలు, పరోక్ష ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఉదాహరణకు ముప్పై సంవత్సరాల క్రితం నగర శివార్లలోని రామచంద్రాపురంలో స్థాపించిన బీహెచ్ఈఎల్‌ను తీసుకొందాం . అంతకు ముందు ఆ భూమి వ్యవ సాయ యోగ్యంగా ఉండేది కాదు, సాగునీటి వసతి కూడా లేదు. ఆ ఫ్యాక్టరీ స్థాపించిన తరువాత ఇరవై వేల మందికి ఎంప్లాయ్‌మెంట్ వచ్చింది. పరోక్షంగా చాలా మందికి ఉపాధి దొరికింది. దానికి అనుబంధంగా యాన్సిలరీ ఇండస్ట్రీస్ వచ్చాయి. ఎకనామిక్ యాక్టివిటీస్ వచ్చాయి. ఆ ప్రాంతంలో భూములు కోల్పోయిన వారికి అక్కడ జరిగిన యాక్టివిటీల వలన అనంతరం వారి స్థితిగతులు మెరుగయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా కూడా ప్రైవేట్ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగారు నిన్న మాట్లాడిన విషయాలను నేను ఎలక్ట్రానిక్ మీడియాలో చూశాను. పరిశ్రమ లను మనం ప్రోత్సహించాలి, మనం అభివృద్ధి చేయాలి. అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

బాధ్యత కలిగిన వ్యక్తులు, దేశ, రాష్ట్ర ప్రజల అభివృద్ధి గురించి ఆలోచిస్తారు. ఈ రాష్ట్రంలో కూడా అటువంటి కార్యక్రమాలు చేస్తున్నాం . రాష్ట్రంలో ఉన్న భూమిని రాష్ట్ర ప్రజలకోసం, ప్రభుత్వానికి వనరులు సమకూర్చితే, ఆ భూముల్ని అమ్మి కొంత పెట్టుబడి పెట్టడం వలన వచ్చిన నష్టం ఏమిటి? వంద ఎకరాల భూమిని వంశధార ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఉపయోగిస్తే వచ్చే నష్టం ఏమిటి? ఆ భూమిని అమ్మి వచ్చిన డబ్బుతో జర్మనీ పారిపోతారా? ఆ భూమి మీద వచ్చే ఆదాయంతో కొన్ని కార్యక్రమాలను చేయాలి. ఆ విధంగా అమ్ముతున్న భూములను కూడా పారదర్శకంగా అమ్మా లనే ఆలోచన మాకు కూడా ఉంది. పారదర్శకంగా ఉండడంలో గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను మీరు గమనించండి. ప్రభుత్వ భూమిని అమ్మినా కూడా ఓపెన్ టెండర్లు పిలిచి హయ్యస్ట్ బిడ్డర్‌కు మాత్రమే ఇవ్వడం జరిగింది. నిరర్థకమైన భూములను మాత్రమే అమ్ముతున్నామని మిత్రులు అర్థం చేసుకోవాలి. ఎక్కడైనా ఒక ఎకరం భూమి పది కోట్ల రూపాయలు పలికిందంటే, ఆ భూమిని ఇంకొక వినియోగానికి తీసుకరానంత కాలం నిరర్థకమువు తుంది. ఆక్షన్ ద్వారా ఆ భూమి విలువ బయటపడడమే అర్థవంతమైన కార్యక్రమానికి వెళుతుందని రుజువవుతుంది. ముఖ్యమంత్రిగారు కూడా నిరర్థకమైన ఆస్తులను మాత్రమే అమ్ముతున్నారు. అటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటుంది. ఆయా ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాన్ని బట్టి ఉంటుంది. నిరర్థకమైన ఆస్తులను అర్థవంతంగా మార్చడానికి రాష్ట్రంలో నేడు ప్రయత్నం జరుగుతున్నది. కావున సభ్యులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇతర స్టాటిస్టిక్స్ విషయాల జోలికి సంబంధిత మంత్రిగారు వెళతారు.

మన రాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం . మన రాష్ట్రంలో ఉండే భూమిలో 99.9 శాతం భూమి వ్యవసాయ యోగ్యమైన భూమి. ఇప్పటివరకు పరిశ్రమలకు, ఎస్ఈజడ్‌లకు, ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో నెలకొల్పబోయే పరిశ్రమలకు కేటా యించిన భూమి కేవలం .1 శాతం మాత్రమే. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం . జీడీపీలో వాటా చూస్తే రెండు వంతులు సర్వీస్ సెక్టార్, ప్రైవేట్ సెక్టారు, ఇండస్ట్రీస్ సెక్టార్‌నుంచి వస్తుంది. వ్యవసాయం నుంచి మూడింట ఒక వంతు మాత్రమే వస్తుంది. అయినప్పటికీ, ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాలూకు స్టాటిస్టిక్స్ చూస్తే గడచిన తొమ్మిది సంవ త్సరాలలో వారి ప్రభుత్వంలో అభివృద్ధి రేటు 5.7 శాతం ఉంటే, ఇవాళ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటు 10.5 శాతానికి చేరు కుంది. దేశంలోనే అత్యధికంగా అభివృద్ధి రేటు నమోదు చేసుకున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు అయింది. అదంతా

ఈ ప్రభుత్వ ప్రయత్నం ఏమీ చేయకుండా వచ్చిందా? ఈ ప్రభుత్వం ఎలాంటి యాక్టివిటీలు చేపట్టకుండా ఇంత అభివృద్ధి రేటు నమోదయిందా? ఒకేసారి అభివృద్ధి రెండింతలు పెరగిందంటే, బహుశా దేశంలోనే కాదు, ప్రపంచంలో బహు అరుదుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు మేం గర్వపడాలి, మేం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయని భావించాలి. మేం ఏ దిశవైపునకు రాష్ట్రాన్ని తీసుకవెళుతున్నామో, మీరు ఆ మార్గాన్ని అడ్డుకుంటే ఉంటే మీరు తప్పుచేసినవారవుతారు.

ప్రత్యేకంగా మిత్రులు ఎస్‌ఈజడ్‌లగురించి, కోస్టల్ కారిడార్‌గురించి మాట్లాడారు. ఈ విషయాలపై గతంలో కూడా మీరు మాట్లాడారు. కోస్టల్ కారిడార్‌కు సంబంధించి బేసిక్‌గా మీరు అర్థం చేసుకొన్నది ఏమిటి? కోస్తా ప్రాంతంలోని మత్స్యకారులను వెళ్లగొడతారని ప్రచారం చేస్తున్నారు. అది తప్పు. జాతీయ రహదారి – 5 కు సమాంతరంగా నెల్లూరునుంచి శ్రీకాకుళంవరకు కోస్తా తీరంలో రోడ్డు వేయాలని కోస్తా కారిడార్ ప్రధాన ఆలోచన. ఆయా ప్రాంతంలోని గ్రామాలనుంచి ప్రజలను వెళ్లగొడతారని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వానికి అటువంటి ఆలోచన అసలు లేదు. ఒక్క గ్రామంనుంచి కూడా ఎవరినీ వెళ్లగొట్టే కార్యక్రమం లేదు. కేవలం ఒక యాక్సెస్ రోడ్డును క్రియేట్ చేయడం జరుగుతుంది. ఆ రోడ్డు ఏర్పరచినచో అక్కడున్న భూములకు యాక్సెస్ పెరగడంతో ఐదారు రెట్లు రేటు పెరుగుతుంది. కోస్తా కారిడార్‌మీద దుష్ప్రచారం చేసి అడ్డుకున్నట్లయితే జరిగే నష్టాన్ని మీరు అంచనా వేయడంలేదు. తరతరాలుగా సరైన ఉపాధి లేక మారుమూల ప్రాంతాలనుండి ప్రజలు పట్టణాలకు, నగరాలకు తరలివెళ్తున్నారు. మారుమూల ప్రాంతాలలో ఎలాంటి యాక్సెస్ లేకుండగా ఉండడంవల్ల ఆ భూములకు విలువ పెరగడంలేదు. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా నేషనల్ హైవేస్ పక్కనున్న భూముల రేట్లు ఏ విధంగా పెరిగాయో సభ్యులందరకు బాగా తెలుసు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు జిల్లావరకు, బెంగుళూరు రోడ్డు, బొంబాయి రోడ్డులలో రిమోట్ ఏరియాలలోని భూములతో పోల్చుకుంటే జాతీయ రహదారులపక్కనున్న భూమి వంద రెట్లు ఎక్కువ ఉంది. కోస్తా ప్రాంతంలో ప్రతిపాదిస్తున్న కోస్తా కారిడార్‌వలన మత్స్యకార ప్రాంతంలోని ఆస్తుల విలువ బాగా పెరిగి వారి ఆర్థిక స్థితిగతులు మారతాయి.

(అంతరాయం)

గ్రామాలలోని మత్స్యకారుల భూమిని లాక్కుంటారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఒక్క ఎకరం కూడా సేకరించడంలేదు. మత్స్యకారులు నివసించే మారుమూల ప్రాంతాలలో ఉండే భూముల ధరలు ఈ కారిడార్‌వలన పెరుగుతాయి. అందుకోసం మౌలిక సౌకర్యాలు కల్పిస్తే తప్ప ఆ భూముల విలువ పెరగదని మీరు అంగీకరించి తీరాలి. ఇది సత్యం . మీరు జాతీయ రహదారుల పక్కన ఎక్కడైనా చూడండి. అక్కడ ఆస్తుల విలువ ఎందుకు పెరిగింది? హైదరాబాదు చుట్టుపక్కల నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డువలన ఆ రోడ్డు పక్కల భూముల విలువ బాగా పెరగడంతో వారు చాలా ఆనందంగా ఉన్నారు. ప్రజలందరికీ యాక్సెసిబిలిటీ కావాలి. అటువంటి కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం చేస్తుంటే దాన్ని మీరు ఇంకొక కోణంలోనుంచి చూసి విమర్శిస్తున్నారు. పేదలకోసం పనిచేస్తున్నామని చెప్పుకొనే రాజకీయ పార్టీలు ప్రభుత్వం ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు సహకరించాలి కానీ, ఈ కార్యక్రమంమీద రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటే సరిపోతుందనుకోవడం భావ్యం కాదు. మత్స్యకారుల భూమి సేకరించే సమస్యే ఉండదు. ఒకసారి ఇలాంటి కారిడార్ వస్తే, ఆ ప్రాంతాలకు పెట్టుబడిదార్లు వచ్చి పెట్టుబడి పెట్టడానికి నెగోషియేషన్‌ద్వారా భూమి అక్వైర్ చేసుకుంటారు తప్ప, మేం ఎవరి తాలూకు భూమిని సేకరించం. అటువంటి భూములను కోస్తా కారిడార్‌కు సేకరించమని మరొకసారి సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నాను. ఆయా ప్రాంతాలలోని ప్రజల స్థితిగతులు మారడానికి ఇదొక్కటే మార్గం . భూముల వివరాలు గురించి సంబంధిత మంత్రిగారు వివరంగా చెబుతారు. భూములకు సంబంధించి ఇతర విషయాలపై స్పెసిఫిక్‌గా వివరణలు అడిగితే దానికి సంబంధించి చెబుతాం. ఈ విధానాన్ని ప్రభుత్వం ఎందుకు మార్చుకోవాలి. దేశంలో అత్యంత జీడీపీని సాధించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని తన విధానాలను మార్చుకుని వెనక్కు వెళ్లమని చెబుతారా? వ్యవసాయానికి భూమి లేదని చెప్పగలరా? పంజాబులో ఉన్న భూమి

మన రాష్ట్రంలో ఉన్న భూమిలో పావు భాగం మాత్రమే ఉంది. వారి పరిస్థితులు వేరు. మన రాష్ట్రంలో మూడు కోట్ల అరవై ఐదు లక్షల ఎకరాల భూమి ఉంది. వ్యవసాయంతోబాటు ఇతర యాక్టివిటీలను ప్రమోట్ చేయకపోతే అధిక జీడీపీని సాధించలేం, దేశంలో అగ్రగామిగా నిలవలేం. మనం సాధించిన ప్రగతిని చూస్తే చాలా పెద్దఎత్తున మార్పు వచ్చింది. గణాంకాలు చూస్తే గుజరాత్ కంటె బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రేపో మాపో ఆంధ్రప్రదేశ్ నమోదు కాబోతుంది. అందుకు మీరు సంతోషించాలి.

(అధికారపక్ష సభ్యులనుంచి చప్పట్లు)

భూమిని ఉపయోగిస్తున్న తీరును మీరు సరిగా అంచనా వేయాలి. ఎటువంటి ప్రొడక్టివిటీ లేనటువంటి భూమిని అత్యంత ప్రొడక్టివిటీ కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనాలకోసం ప్రభుత్వం మార్చుతున్నప్పుడు దానిని అభినందించాల్సింది పోయి వక్ర భాష్యాలు చెప్పడం సరికాదు. ఇతర విషయాలపై మీరు వివరణలకోసం స్పష్టంగా అడగండి. గణాంకాలు ఏమైనా కావాలంటే అవి కూడా ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం . దీనికి సంబంధించి ఒకే ఒక ఆరోపణ ఏమిటంటే భూమిని మీరు టెండరుద్వారా అమ్ముతున్నారని అన్నారు.

మ.12.50

భూమిని మీరు టెండర్లు పెట్టి మాత్రమే అమ్ముతున్నారు. ఎక్కడ ఏ ప్రభుత్వ సంస్థ కూడా కాస్ట్ ఫిక్స్ చేసి ఇచ్చే సందర్భం లేదు. ఇతర ఇండస్ట్రీలకో, ఇన్స్టిట్యూట్లకో ఇలాంటి సందర్భం వచ్చినప్పుడు ఆ ఇండస్ట్రీ ఇచ్చిన యాక్టివిటీని, ఇన్వెస్ట్మెంట్ని దృష్టిలో పెట్టుకొని భూమి కేటాయింపు జరుగుతుంది. దానికి అవసరమైన కన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఎంప్లాయిమెంట్ కూడా చేయడం జరుగుతుంది. అదీ ఈ ప్రభుత్వ విధానమని స్పష్టంగా చెప్పడం జరిగింది. SEZ లకు కూడా మీరు చెబుతున్నది, ఇన్ని రెట్లు భూమి ఇస్తామని, ప్రాసెసింగ్‌కి ఇచ్చిన భూమికి, మొత్తం ఎలాట్ చేసిన ల్యాండులో, యాక్టివిటీ ప్రాసెస్ చేయడానికి సరిపడే భూమికి ఏడు రెట్లు, ఎనిమిది రెట్లు ఎప్పుడూ ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రాసెసింగ్‌కి other than processing కి ఫిఫ్టీ, ఫిఫ్టీ శాతం కేటాయింపు చేశారని గీతారెడ్డి గారు చెప్పారు. వారు ఇంకా వివరాలు చెబుతారు. నా దృష్టిలో బేసికల్‌గా దీని గురించి సభ్యులకు, ప్రజలకి పూర్తిగా అవగాహన లేకపోవడం ఒక దురదృష్టకరమైన పరిస్థితి. ఇంత పెద్ద యెత్తున ఒక మంచి కార్యక్రమం జరుగుతూ ఉంటే ఇంత పెద్ద యెత్తున విధాన నిర్ణయాలు తీసుకొని దేశంలోనే ముందుకు పోతూ ఉంటే దానికి డిఫెన్స్‌లో ప్రభుత్వం ఉండాల్సిన పరిస్థితి ఏమిటో, దీనికి జవాబు చెప్పుకోవలసిన పరిస్థితి ఏమిటో దీనికి తప్పు చేసినట్లుగా నిలబడాలని ప్రతిపక్షాలు కోరడమేమిటో ఇది చాలా దురదృష్టకరం. అవసరమయితే ఇంకా నాలుగు రోజులు డిబేట్ పెట్టినా మరిన్ని వివరాలతో, ఫిగర్స్‌తో, స్టాటిస్టిక్స్‌తో వారికి అన్నీ అర్థమయ్యేటట్లు చెప్పే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఇప్పుడు చాలా షార్ట్ టైము ఉంది, అరగంట మాత్రమే ఉంది. ఇద్దరు మంత్రుల నుంచి రిప్లై ఉంటుంది. క్లారిఫికేషన్స్‌లో మరలా వివరంగా మాట్లాడుకోవచ్చు.

శ్రీ దాడి వీరభద్రరావు : మేము అడిగిన దానికి సమాధానం రాలేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : వాళ్ల అభిప్రాయాలను చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్ : మీ అభిప్రాయాలు తరువాత ఇంకా ఇండస్ట్రీస్ మినిస్టర్ రిప్లై ఇవ్వాలి.

(అంతరాయం)

డా.జె.గీతారెడ్డి (భారీ పరిశ్రమల మంత్రి) : అధ్యక్షా, చాలా మంది సభ్యులు ప్రతి పార్టీకి చెందిన వాళ్లు land issues, SEZ, coastal corridor గురించి డిబేట్‌లో డిస్కషన్ వచ్చింది. వారందరినీ నేను అభినందిస్తున్నాను, స్వాగతిస్తున్నాను. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన అంశం ఈ రోజు జరుగుతున్న సబ్జెక్ట్ ఇస్యూ. వాళ్లు అందరూ వారికి ఉన్న అపోహలు, సందేహాలన్నీ క్రోడీకరించి లేవనెత్తడం జరిగింది. మా కొలీగ్ రెవెన్యూ మంత్రి గారు చాలా వివరంగా చెప్పారు. SEZ, coastal corridor గురించి అన్నీ కవర్ చేశారు. వారు కవర్ చేసిన తరువాత ఇంకా ఎక్కువగా చెప్పవలసిన అవసరం నాకు కనబడడం లేదు. సభ్యులు చెప్పాలని అంటే as concerned Minister, as concerned Industries Minister చెప్పక తప్పదు. కొన్ని విషయాలు may be I will be repeating also. మనకు ఈ రోజు రెవెన్యూ మంత్రి గారు చెప్పినట్లుగా చాలా అపోహలు ఉన్నాయి. SEZ అనగానే ఏదో పెద్ద చెడు మన రాష్ట్రంలో, దేశంలో జరిగిపోతున్నది అన్నట్లు మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా they are all qualified representatives వాళ్లకు కూడా బాధ్యత ఉంది. ఈ విషయాలు వాళ్లు కూడా బాగా తెలుసుకుంటే, అవగాహన ఉంటే ప్రజలను కూడా తప్పుదోవ పట్టించకుండా ఉంటామనే బాధ్యత మనందరి పైన ఉంది. ఈరోజు Post liberalization, globalization era నడుస్తున్నది. ఆ era లో దేశ వ్యాప్తంగానే మనం ముందుకెళ్లాలని చెప్పి మనం ఒక పాలసీ తీసుకోవడం జరిగింది. SEZ లో మన రాష్ట్రానికే కాదు Government of India దాని Rules and Regulations 2006 లోనే పొందుపరచడం జరిగింది. ఇంత కంటే ముందు కూడా they used to be known as export processing zone గా ఉండేవి. కేరళలో ఉండేవి. ఇంకా వేరే చోట్ల మన దేశంలో ఉండేవి. కానీ మనకు foreign exchange చాలా తక్కువగా ఉంది. Employment generation తక్కువగా ఉంది. Economic activity మనకు కావాలని చెప్పి మన ప్రభుత్వం ఒక మంచి పాలసీని ఒక మంచి యాక్ట్‌ని తీసుకొని రావడం జరిగింది. ఎలాగ మాట్లాడుతున్నారంటే ఏదో ఆంధ్రప్రదేశ్ లోనే మేమేదో చేసేశాం, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేదు, దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేదు అంటున్నారు.

SEZలు 130 దేశాలు ఉన్నాయి. మన పొరుగు దేశమైన చైనాతో, ఎప్పుడూ ఇండియాని కంపేర్ చేస్తుంటారు. ప్రపంచంలోనే ఈరోజు చైనాని సూపర్ పవర్ అని చెబుతున్నారు. కమ్యూనిస్టు దేశంగా ఉన్న చైనాలో మాగ్జిమమ్ SEZ లు ఉన్నాయి. గత 20 సంవత్సరాలుగా they have got SEZs. అక్కడ ల్యాండు మొత్తం ప్రభుత్వం చేతుల్లోనే ఉంది. ప్రైవేట్ చేతుల్లో లేదు. అయినా కూడా వారు ఎవరికీ అమ్మడం లేదు. ఇంతకీ SEZ పాలసీ అంటే వీళ్లకు ఒక కాపీ పంపిస్తే తెలూస్తుంది. SEZ policy లో ఏముందంటే the land cannot be sold, SEZ లో భూమిని అమ్మే హక్కు లేదు. లీజుకే వాళ్లకు ఇవ్వాలి. లీజుకిచ్చేటప్పుడు దాన్ని రియల్ ఎస్టేట్ అని అనడం అనవసరంగా ప్రజలను తప్పుదోవ పట్టించడం కూడా మంచిది కాదు. లీజులో ఉన్న ల్యాండులో as per the Government rules 50% is non-processing and 50% is processing. ఈ 50% నాన్ ప్రాసెసింగ్ ఏమిటంటే అక్కడ పనిచేసే వాళ్లు walk to work అంటే అక్కడే నివసించడం అక్కడే పని చేయడం. Walk to work అని పెట్టి వాళ్లకు అక్కడ నివాసం ఏర్పరచడానికి కన్‌స్ట్రక్షన్ చేయాల్సిందే. They have to have Schools, they have to have medical facilities వాళ్లకు ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాలి. ఇవన్నీ కట్టేటప్పటికి దాన్ని చూసి వీళ్లు రియల్ ఎస్టేట్ చేస్తున్నారని చెప్పడం వాళ్ల సందేహాలను నేను తొలగించే ప్రయత్నంలో ఉన్నాను.

130 దేశాల్లో SEZలు ఉన్నాయని చెప్పాను. పెద్దలందరూ వింటున్నారు. వీటిల్లో 66 మిలియన్ ఉద్యోగాలు అంటే 6.6 కోట్ల మందికి ఉపాధి కల్పన ఈ SEZ ల ద్వారా 130 దేశాల్లో కలుగుతున్నాయంటే మీరు ఆశ్చర్యపోతారు, మన పొరుగుదేశమైన చైనాలో 4 కోట్ల మందికి ఉపాధి కల్పన జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 6.6 కోట్ల ఉపాధి కల్పన జరిగితే, ఒక్క చైనాలో 4 కోట్ల ఉపాధి కల్పన జరిగిందంటే ఈ ఒక్క SEZ తో ఎకనమిక్ పాలసీతో చైనా దూసుకు

వెళ్లిపోయింది. మనల్ని 20 సంవత్సరాలు వెనకాల వదిలేసి చైనా దూసుకు వెళుతుంటే we have open up మనకు కూడా మేలుకొలుపు జరిగింది. మనల్ని కూడా ముందుకు తీసుకు వెళ్లాలని ఈ పాలసీని తీసుకుని వస్తే this is All India policy, All India Act అని మళ్లీ మళ్లీ చెప్పాల్సిన అవసరముంది. దీంట్లో Government of India నుంచి ఒక అథారిటీ ఉంటుంది. మానిటరింగ్ ఉంటుంది. ఆ అథారిటీయే దీనికి పూర్తిగా బాధ్యులు. అందులో స్టేట్ అఫిషియల్స్‌ని కూడా వాళ్లు ఇన్‌క్లూడ్ చేస్తారు. నేను ఇప్పుడు చెప్పిన ఫిగర్స్ 6.6 crores and 4 crores are from the International Labour Organization (ILO) నుంచి నేను కోట్ చేయడం జరిగింది. అలాగే మన దేశంలో కమ్యూనిస్టు రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, కేరళ లలో SEZ లు ఉన్నాయి. బిజెపి రాష్ట్రాలైన కర్నాటక, గుజరాత్ లలో SEZ లు ఉన్నాయి. ఆ విధంగా SEZలు ప్రతి చోటా ఉన్నాయి, ఇంకా తెచ్చుకొనే ప్రయత్నం కూడా చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : కర్నాటకలో మన పొరపాట్ల వల్ల బిజెపి వాళ్లు మొన్నే అధికారంలోకి వచ్చారు.

డా.జె.గీతారెడ్డి : అధ్యక్షా, ఇది పెద్దల సభ. Intellectuals, Graduates, Teachers ఈ లెవల్ వాళ్లందరూ వచ్చారు. ప్రపంచం అంతా ఒక దిశలో పోతూ ఉంటే, దేశం అంతా ఒక దిశలో పోతూ ఉంటే ఆంధ్ర రాష్ట్రం వెనుక ఉండి పోవాలా? మీరు అభినందించాలి. ఈ పోటీతత్వాన్ని తట్టుకుంటూ ఆంధ్ర రాష్ట్రం ఈ రోజు 96 SEZ లను మేము అప్రూవ్ చేసుకోగలిగాం, అందులో 56 నోటిఫై అయి వచ్చాయంటే దయచేసి మమ్మల్ని అభినందించండి అని మిమ్మల్ని కోరుతున్నాను. అగ్రగామిగా ఉండి, ముందంజలో ఉండి.....

శ్రీ దాడి వీరభద్రరావు : ఉద్యోగాలు వస్తే అభినందిస్తాం, రాకుండా ఎట్లా అభినందిస్తాం?

(అంతరాయం)

డా.జె.గీతారెడ్డి : సార్, సీతారాములు గారూ, ఒక మహిళగా మాట్లాడుతున్నాను, దయచేసి వినండి. తరువాత క్లారిఫికేషన్లు తప్పకుండా ఇస్తాను.

మ. 1.00

రియల్ ఎస్టేట్, రియల్ ఎస్టేట్ అన్న విషయాలను వాళ్లకు ఒకసారి గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, చక్కగా మంచి విషయాలు చెప్పాలనుకున్నాను . సార్ మేము పోటీ పడుతున్నాం, మేం పోటీ పడి తెచ్చుకుంటుంటే అభినందించమని కోరుకుంటాను . ఒకటేమో ఈ రోజు మన దగ్గర జాబ్ రావడం లేదు, క్యాన్సిల్ చేయమని కూడా అంటున్నారు . దీని ప్రశ్న భాగం చాలా పెద్దది . నా దగ్గర ఇప్పుడు పేపర్ కటింగ్స్ కూడా ఉన్నాయి . Mr.Pille who is the secretary of the Industries, Government of India ఆయన యొక్క statistics కూడా ఇవ్వడం, దీనికి gestation period ఏ విధంగా ఉంటుందంటే ఏ రోజు అయితే నోటిఫై అవుతుందో, first formal approval వస్తోంది, తర్వాత approval వస్తుంది, తర్వాత వీళ్లకు నోటికేషన్ వస్తుంది . Only notified stage కు వచ్చిన తర్వాతనే కన్‌స్ట్రక్షన్ చేసుకోగల్గుతారు . నోటిఫై అయ్యేంత వరకు వీళ్లు కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టలేరు . నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా ఎన్నెన్నో లైసెన్సెస్ తీసుకొచ్చుకోవాలి . 46 లైసెన్సెస్, క్లియరెన్సెస్ ఉన్నాయి . Right from enviornmental clearance నుంచి ఇంకెక్కడెక్కడో whole list of clearances తెచ్చుకునే సరికి ఇంకా ఎంత టైం పడుతుందో మీరు అర్థం చేసుకోండి . So, three years time is given for a single product SEZ. మల్టీ ప్రోడక్ట్ సెజ్‌కి కన్‌స్ట్రక్షన్ చేసుకోవడానికి అయిదు సంవత్సరాల సమయం ఇచ్చాం . There is also an expert talking, SEZ ల గురించి మాట్లాడుతూ మిత్రాగారు ఏమన్నారంటే this is a revolution. Industrial revolution మనం తెచ్చుకోవాలి . This is very very

necessary for job, employment creation of this country. Only agriculture is not enough అని చెప్పారు. ఈ రోజు ధర్మాన ప్రసాదరావుగారు కూడా చెప్పడం జరిగింది . స్వయానా West Bengal Chief Minister Budha Dev గారు కూడా దాన్ని ఏకీభవించారు . ఈరోజు మేం జాబ్ క్రియేషన్ కూడా చేశాం . వీటికి upto five years వరకు మన దగ్గర మల్టీ ప్రోడక్ట్స్ ఉన్నాయి, కొన్ని సింగిల్ ప్రోడక్ట్స్ ఉన్నాయి . అయినా కూడా మొదటి దశలోనే వాళ్ల కన్‌స్ట్రక్షన్ సమయంలోనే మన దగ్గర ఉన్న 56 నోటిఫైడ్ SEZs లో 40 are operational, ఈ నలభైలో 51,000 జాబ్స్ క్రియేట్ చేయగలిగామంటే మరి మేం చేసే పని మంచిదా కాదా అని అడుగుతున్నాను . ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 51 నిరుద్యోగ యువతకు మేము ఉద్యోగం కల్పించాం . One example I will tell Sir, మాతో రండి లేకపోతే బస్సు తీసుకుని మీరైనా వెళ్లండి I would like to tell about Apache in Nellore . Adida's Company shoe factory అది, నెల్లూరు జిల్లాలో మేము మరియు ముఖ్యమంత్రిగారు పెద్ద టీం వెళ్లి చూస్తే మేమే మా కళ్లు అప్పగించి చూశాం . whole assembly line of youth girls and boys they have employed 5,000 people in first year. రంగారెడ్డి జిల్లాలోనే Gems and Jewellery park ఉంది . Last month నేను అక్కడకు వెళ్లి వచ్చాను . అక్కడ కూడా ఈరోజు almost 5,000 people కి training ఇచ్చి jobs ఇచ్చారు అధ్యక్షా, ఇది చిన్న విషయం కాదు . Brandics లో కూడా 5,000. We have already employed and projected employment figures direct and indirect కలిస్తే దాదాపు 25,00,000 jobs మేం ఇవ్వగల్గుతున్నాం . ఈ యొక్క 56 SEZs ద్వారా 25,00,000 నిరుద్యోగ యువతకు మనం ఉపాధి కల్పించబోతున్నాం అంటే దాన్ని అభినందించాల్సిన అవసరం కూడా సభ్యులకు ఉందని నేను చెబుతున్నాను . వాళ్లకు జీతాలు కూడా రూ.5000/- వరకు ఇస్తున్నాం .

(INTERRUPTIONS)

అధ్యక్షా, ఇంకొక విషయం నేను మీకు చెప్పాలి . ఆంధ్ర రాష్ట్రం పెట్టుబడులలో నిజంగా ముందంజలో ఉంది . ఇందాక ఫిగర్స్ అన్నీ మా బ్రదర్ కోట్ చేశారు . అందులో కోట్ చేస్తూ where is Andhra అనే statistics అన్నీ చెప్పారు . ఆంధ్ర గురించి I can proudly tell you and all of us should feel proud Sir, that top ten లో Andhra is No.2 again. మీకు నేను చెప్పాలి Gujarat was No.1 till now . But Gujarat has gone to No.10. why because అందరు అడ్డుపడి some issues have raised there, some communal riols took place, వెనుకంజలో పడిపోయి today Gujarat which was No.1 according to last year survey has come down to No.10 . కాని ఆంధ్ర రాష్ట్రం has stood the competition and today it is still No. 2 అని చెప్పవచ్చు. Nobody can stop the Andhra for reaching No.1 position Sir. నెం . 1 స్థానానికి వెళ్లామంటే మననెవ్వరు కూడా ఆపలేరు . ఇదంతా అభినందించాలి, రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి . ఇంతమంది నిరుద్యోగ యువతకు మనం ఉద్యోగం కల్పించడం చాలా పుణ్యమైన కార్యక్రమం, అందరు మా సభ్యులు సహకరిస్తారని నేను ఆశిస్తున్నాను . మేము మా అడ్వర్టైజ్ మెంటులోనే వేశాం, ఏం దాపరికం లేదు, చాలా ట్రాన్స్‌ఫరెంటుగా ఉంది . APIIC ద్వారా చెప్పినటువంటి దాంట్లో దాదాపు నేను చెప్పినవన్నీ ఇందులోనే ఉన్నాయి అధ్యక్షా . అందువల్ల ఇది కూడా కావాలంటే I can send you this also. It is an advertisement, I am sure that you could have all seen. అధ్యక్షా, ఈ రోజు మ్యాన్యుఫ్యాక్చరింగు సెక్టార్‌కు కూడా మనం చాలా ఇంపార్టెన్స్ ఇస్తున్నాం . గత ప్రభుత్వంలో ఐ.టి కి చాలా ప్రాముఖ్యతను ఇచ్చారు . I.T is only for professionals. But today we are giving importance for manufacturing sector. దీని ద్వారా మనకు ఫారెన్ ఎక్స్ఛేంజ్ కావాలి , అలాగే మనకు FDIs కావాలి . Foreign Direct Investments లో కూడా మనం చాలా తక్కువగా ఉన్నాం . చైనాతో పోల్చుకుంటే we are very very little sir. చైనా FDIs 55 millions, billions ఉంటే మనం 3 to 5 billionsలోనే ఉన్నాం . I just want to share this little thing with all my colleagues here, something which make me proud when I was in International tour. Frankfurt Airport లో గత సంవత్సరం అక్కడ నాకు ముక్కు మొఖం తెలియని Some Khajakistan people they came and asked whether i was from India. I proudly said that I am

from India . He said that India is super power. I felt very proud as Indian. This is the world's perception. ఫ్లైట్ లో నేను ఒకరోజు తిరిగి వస్తుంటే ఒక పోలీష్ జెంటిల్‌మెన్ నా ప్రక్కన కూర్చున్నటువంటి వ్యక్తి అసలు ఒక్కమాట కూడా నేను మాట్లాడలేదు . Suddenly he turns to me and says "you are from India", you are going to overtake China and Japan, India is the future super power. I feel so proud and you all should also feel proud.

(అంతరాయం)

సత్యాన్ని వినలేరు సార్ . దేశాన్ని పొగుడుతున్నారంటే మీ హృదయం కూడా గర్వంతో నిండిపోవాలి కాని దాని గురించి అడ్డుకుంటే ఎట్లాగండి ?

(అంతరాయం)

అధ్యక్షా, ఒకప్పుడు ఫార్మర్ చీఫ్ మినిస్టర్ గారు కూడా SEZs చాలా ముఖ్యం, SEZs are very necessary అని చెప్పారు. జస్వంత్‌సింగ్ గారికి రెండు సార్లు లెటర్లు వ్రాశారు .

**మ. 1.10**

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, SEZలకు ముఖ్యమంత్రి గారు వ్యతిరేకమా? మంత్రి గారిని సమాధానం చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీమతి జె. గీతా రెడ్డి: సార్, actually, సెజ్‌లను వారందరూ ఒప్పుకున్నారు. సెజ్‌లు అవసరమని చెబుతున్నారు. So, this is the mood of the House. Thank you for that. Now, I will come to point wise answers. సభ్యులెవరెవరు ఏమి మాట్లాడారు. ఎంత మంది మాట్లాడారు. వాటి విషయమై వివరంగా సభకు తెలియపరుస్తాను. Of course, శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ తరపున మొదట మాట్లాడినటువంటి సభ్యుడు, సార్, సభలో చిన్న వయస్సు సభ్యుడు. ఆయన కయ్యానికి కాలు దువ్వి ప్రభుత్వం పై విరుచుకు పడుతుంటాడు. (సభలో నవ్వులు )

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, సభలోనే అట్ల వుంటాడు. బయట మీ అందరితో బాగా మాట్లాడుతుంటాడు. (నవ్వులు )

శ్రీమతి జె. గీతా రెడ్డి : సార్, ఆయన మొదటనే మాట్లాడుతూ, sick industries ను revive చేసుకోమని, సెజ్‌ల జోలికి పోనవసరం లేదని ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. గతంలో, వాళ్ల ప్రభుత్వం అధికారంలో వుండగా, సెజ్‌లు అవసరమని, ఈ రోజున సెజ్‌లు అనవసరమని చెబుతున్నారు. ఈ సందర్భంగా రివైవల్ పాలసీని మాప్రభుత్వమే తెచ్చిందని నేను సభకు తెలియజేస్తున్నాను. 2006 వ సంవత్సరంలో specially for Small Scale Industries, Revival Policy ని తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారైన డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారికి దక్కుతుంది.

(సభలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి.)

ఒకటి, ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. చక్కెర పరిశ్రమలను ఎవరూ అమ్మారూ ? ఎవరు రివైవల్ చేశారు ? మా ప్రభుత్వమే రివైవల్ చేసింది. అట్లాగే పాణ్యాం సిమెంట్స్, రాయలసీమ పేపర్‌మిల్లు, నెల్లిమర్ల జూట్ మిల్‌ను రివైవల్ చేయడం జరిగింది.

(అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, చక్కెర పరిశ్రమపై చర్చకు ఒక రోజు టైమ్‌ను కేటాయించండి. చర్చకు మా పార్టీ తరఫున మేం సిద్ధంగా వున్నాం.

శ్రీమతి జె. గీతారెడ్డి : సార్, ఓపెనింగ్ స్టేట్‌మెంట్ అట్లే చేశారు వాళ్లు. కాబట్టే నేను రివైవల్ గురించి మాట్లాడవల్సి వచ్చింది. ఆ తరువాత వారు సెజ్‌ల ద్వారా ఆహార భద్రత వుండదని అన్నారు. ఆహార భద్రత గురించి రెవిన్యూ శాఖ మంత్రి, శ్రీ ధర్మాన ప్రసాద రావు గారు కూడా చెప్పారు. ఇప్పుడు నేను కూడా చెబుతున్నాను.మూడు కోట్ల ఎకరాల వ్యవసాయ, (cropable land) భూమిలో మా ప్రభుత్వం ప్రైవేట్ మరియు ఎపిఐఐసి ద్వారా అంతా కలిపి తీసుకున్నది 31,000 ఎకరాల భూమి మాత్రమే. అంటే 0.01%. ఇంకా 99.90% + భూమి మనకు మిగిలి వుంది. అనవసరంగా ఆహార భద్రత గురించి బాధ పడకండి. ఆహార భద్రత మనకు వుందని ఈ సందర్భంగా సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, 96 సెజ్‌లు తెచ్చుకునిగూడా పనులు మొదలుపెట్టి ఉద్యోగావకాశాలు కల్పించలేదని, దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఉపయోగిస్తున్నారని మాట్లాడినటువంటి సభ్యులకు తెలియజేసేదేమిటంటే, ఇందాక నా సమాధానంలో చెప్పడం జరిగింది. సెజ్‌లు మొదలు కావడానికి ఇంకా కొంత కాలం పడుతుంది. సింగల్ ప్రొడక్ట్ ఐతే, 18 నెలల నుండి మూడేళ్లు, మల్టీ ప్రొడక్ట్ ఐతే, ఐదు సంవత్సరాల టైమ్ అనే నిబంధన ప్రభుత్వంలో వుందని తెలియజేస్తున్నాను. అప్పటికి కూడా ఈ రోజు వాళ్లు 51,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారంటే అది ఏమి చిన్న విషయం కాదని సభకు తెలియజేస్తున్నాను. So, employment has been generated already in all the 40 SEZs అని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇక మానిటరింగ్ సిస్టమ్ అంటే దానికి భారత దేశ ప్రభుత్వం నుండి అథారిటి వుంది. ఆ భారత దేశ ప్రభుత్వమే అథారిటి. ఖచ్చితంగా వాళ్లు మానిటర్ చేస్తున్నారు. ఇంకా రియల్ ఎస్టేట్‌కు సెజ్‌లను ఉపయోగిస్తున్నారని చెప్పిన విషయానికి వస్తే, అది కరెక్టు కాదని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. That aspect had also been addressed in my general answer. It can not be a real estate as per Government of India Act. We are only leasing it out. We are not selling the property. Already, ఒక క్లాజ్ వున్నప్పుడు, దాన్ని అమ్మితే కదా రియల్ ఎస్టేట్ అయ్యేది? అమ్మడం జరుగలేదు కాబట్టి దాన్ని లీజ్‌గా పెట్టడం జరిగింది. నేను ఇంతకు ముందే ప్రొసెసింగ్, నాన్ ప్రొసెసింగ్ యూనిట్లు అని చెప్పాను. So, processing unit 50%, non processing unit 50% అంటే 50%లో ఫ్యాక్టరీ ఇండస్ట్రీ వస్తుంది. నాన్ ప్రొసెసింగ్ ఏరియాలో అక్కడ వున్న వాళ్లకు, వారి కుటుంబాలకు కావలసిన మౌలిక సదుపాయాలైన వసతి, వైద్య సౌకర్యం కొరకు హాస్పిటల్ నిర్మాణం, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కు, గార్డన్స్ వంటి వాటిని వర్క్ టు వర్క్ అనే దానిపై నేను చెప్పిన విషయాన్నే మరొక మారు గుర్తుకు తెచ్చే విషయమై సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ తరువాత ఉదాహరణకు 'no employment' అంటే, దాని గురించి సమాధానం ఇదివరకే చెప్పాను. 51,000 employment was generated. తరువాత వారు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల దగ్గరలోని పోలేపల్లి సెజ్‌పై మాట్లాడారు. ఆ ఇష్యూ 2003వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వుండగా జరిగిందని నేను సభకు తెలియజేస్తున్నాను. They are champions of SEZs అని చెబుతారు కదా. ఆ రోజుల్లోనే వాళ్లు మూడు వందల ఎకరాలు తీసుకోవడం జరిగింది. ఆ రోజున వారు కన్‌సెంట్ అవార్డు అని ఏమి పెట్ట లేదు. కన్‌సెంట్ అవార్డ్‌ను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి గారైన డా. వైఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టడం జరిగింది. రైతులతో స్వయంగా ఎదురుబొదురుగా కూర్చొని, మాట్లాడి, ఏమి చేసి, ఎట్లా ఇస్తే బాగుంటుందని మాట్లాడుకోవడం జరిగింది. కన్‌సెంట్ అవార్డ్ ఇవ్వకుండా, బేసిక్ వాల్యు వారు తనిఖీ చేసుకోవచ్చు. ఆ కాలంలో వారు అప్పుడు రూ.18,000/-ల చొప్పున ఎకరానికి ఇచ్చారు. ఇప్పుడు అదే ఎకరం విలువ రూ. 50,000/-ల నుండి రూ. 75,000/-లకు కన్‌సెంట్ అవార్డ్‌కే పెంచి ఇవ్వడం జరిగింది.

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్: సార్, అప్పుడు వున్నటువంటి మార్కెట్ రేటు ఎకరం ఎంతనో మంత్రి గారిని సభకు సమాధానం చెప్పమనండి. ఆ విషయాన్ని మంత్రి గారు సభకు వివరించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అవాస్తవాలు చెబితే ఎట్లా సార్.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి. శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్ గారు. ముందు వాళ్లు చెప్పేది వినండి. తరువాత మీరు క్లారిఫికేషన్‌లో మాట్లాడండి.

శ్రీమతి జె. గీతారెడ్డి: సార్, సెజ్ భూమిని అమ్మేస్తారని వారంటున్నారు. సెజ్ భూములను అమ్మ లేదని మరోసారి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భూమి విలువ ఎందుకు పెరిగిందంటే, మా ప్రభుత్వం సెజ్‌లకు భూమి కేటాయించి, ఆ భూముల్లో పరిశ్రమలు రావడం మూలాన, ఆ భూములకు విలువ పెరిగింది. గౌరవ సభ్యులకు ముఖ్యంగా తెలియజేసేదేమిటంటే, industrial development has contributed for the economic development of that area.

(అంతరాయం)

సభ్యులు మాట్లాడుతూ, భూములు కోల్పోయిన వాళ్ల ఇండ్లపై నిషేధం పెట్టినారనే విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. కానీ, ఇండ్ల స్థలాలపై ఎలాంటి నిషేధం పెట్టలేదని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఎపిఐఐసి నుండి ఎటువంటి నిబంధనలు లేవు. We have given house sites. SEZsల్లో అలాటీస్ ఎవరైతే వున్నారో, వాళ్లకు ఇళ్లు కూడా కట్టించమని చెప్పడం జరిగింది. అలాగే కుటుంబానికి ఒకరు చొప్పున ఉద్యోగం కూడా ఇవ్వమని చెప్పడం జరిగింది. ఈ రోజు చూస్తే, రెండు వందల మంది వర్కర్స్ వాళ్ల కన్‌స్ట్రక్షన్‌లోనే వున్నారనేటటువంటిది నా దగ్గర వున్న సమాచారం ప్రకారమని తెలియజేస్తున్నాను. వాళ్లకు ఉద్యోగం ఇవ్వలేదనేది మాత్రం కరెక్టు కాదు.

(అంతరాయం)

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడిన తరువాత మాకు అవకాశం ఇవ్వండి. క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీమతి జె.గీతారెడ్డి: సార్, ఆ తరువాత ఒక వేళ మూడు సంవత్సరాలల్లో ఏమి చేయనట్లైతే, భారత ప్రభుత్వానికి దాన్ని రద్దు చేసే అధికారం కూడా వుందని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ తర్వాత వారు బ్రహ్మిణి స్టీల్స్ గురించి ప్రస్తావించారు. బ్రహ్మిణి స్టీల్స్ వద్దకు వెళ్లి చూసినట్లైతే మాట్లాడినటువంటి వారికి తెలుస్తుంది. అక్కడ నెమళ్లు నాట్యం ఆడడం లేదు. సెలయేళ్లు పారడం లేదు. ఒక పురుగు కూడా లేనటువంటి ఆ భూమికి, నిరర్థక భూమిని ఈ రోజున అమ్మి, అక్కడ ఒక పెద్ద స్టీల్ పరిశ్రమ వస్తుంది. ఇప్పటికే కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారు, మీరు సభకు అంతరాయం చేస్తున్నారండి.

మ.1.20

You are disturbing the House. Mr. Revanth Reddy, please sit down. కూర్చోండి.

( అంతరాయం)

శ్రీమతి జె. గీతారెడ్డి : వాళ్ల ఫ్లోర్ లీడర్‌కు చెప్పండి, వాళ్ల మెంబరును కంట్రోల్ చేయమని.

మిస్టర్ ఛైర్మన్ : ఫ్లోర్ లీడర్స్‌తో నేను మాట్లాడతాను. Please resume your seat.

డా. జె. గీతారెడ్డి : అక్కడ కాంపౌడు వాల్ కన్‌స్ట్రక్షన్ అయిపోయింది. ఆఫీసు కన్‌స్ట్రక్షను అయిపోయింది. కన్‌స్ట్రక్షన్ వర్కర్సు పని చేస్తున్నారు. It is definitely happening. కావాలంటే వాళ్లు చూసి కూడా రావచ్చు. వాళ్ల సభా కమిటీ కూడా పోయి చూసి వచ్చింది. చూసి వచ్చి, వాళ్లే అన్నారు, అక్కడ సెలయేళ్లు పారుతున్నాయని. మీ పార్టీయే చెప్పింది, అందుకే కోట్ చేస్తున్నాను.

అలాగే సభ్యులు పద్మరాజు గారు మాట్లాడుతూ దీనిని అహ్వానించారు. వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జల్లి విల్సన్ గారు మాట్లాడేరు. ఎస్ఇజడ్ ల గురించి సిమిలర్‌గా మాట్లాడేరు. నా ఆన్సర్ కూడా అదే వుంది.

సీతారాములు గారన్నారు, మీరు ఎంత భూమి ఇచ్చారు, ఎంప్లాయిమెంటు ఎంత అని. What answer I gave to Revanth, the same answer will apply to him too. అలాగే భట్టి విక్రమార్క గారు కూడా పాజిటివ్‌గా మాట్లాడేరు. వారికి కూడా థేంక్స్. నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ మీరు భూములు అమ్మి ఎంత అమౌంట్ అఛీవ్ చేశారని అడిగేరు. SEZs లో lands cannot be sold అన్నారు. నాగేశ్వరరావు గారు నాకిపుడు కనబడటం లేదు. రియల్ ఎస్టేట్ బిజినెస్ అన్నారు. అది కాదని నేను చెప్పడం జరిగింది. Land can not be sold. It is only being leased out. జూపూడి ప్రభాకరరావు గారు మాట్లాడుతూ ల్యాండ్సు దళితులకు ఇవ్వాలన్నారు. Assigned lands are being taken away. So, land losers should be made partners in the industry. కాని మీరు లాండ్ లూజర్స్‌కి పార్ట్‌నర్స్ ఇన్ ద ఇండస్ట్రీ చేయాలన్నారు. దీనిని గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అందులో pro active Chief Minister like Sri Rajasekhar Reddy Garu will certainly be participating in this. ఒకవేళ ఇండస్ట్రీస్ పెట్టిన చోట ల్యాండ్ లూజర్స్ ఉంటే, వారిని షేర్ హోల్డర్సుగా చేసుకోడానికి, పూర్ పీపుల్ వుంటే, అలాంటి దానికి దేశ వ్యాప్త చర్చ జరుగుతోంది. మేము కూడా పాజిటివ్‌గా ఉన్నామని సభకు తెలియజేస్తున్నాను. ఎంప్లాయిమెంట్ గురించి చెప్పారు. రిజర్వేషన్స్ గురించి చెప్పారు. దీని మీద కూడా ఆల్ ఇండియా లెవెల్లో చర్చలు ఉన్నాయి. In both aspects we are for it.

తర్వాత పిసిపిఐఆర్ గురించి రెండు మూడు పాయింట్సు చెబుతాను. పెట్రో కెమికల్స్, పెట్రోలియం ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ అంటారు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది. మళ్లీ ఇక్కడ కూడా మేము పోటీ పడుతున్నాము. పక్కనే ఉన్న 7 కోస్టల్ స్టేట్సు పోటీ పడుతున్నాము. వెస్ట్ బెంగాల్, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ అందరూ పోటీ పడుతున్నారు . Everybody is trying. మనం కొంచెం ముందున్నాం . మేము ఫస్ట్ ఫేజ్‌లో ఉన్నాం కాబట్టి మనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఒకసారి ప్రధానమంత్రిగారు వచ్చి పెద్ద కోస్టల్ రీజియన్ ఉంది కాబట్టి ఐడియల్ లొకేషన్ అన్నారు . అప్రూవల్ స్టేజ్‌లో ఉంది . దానికి ఎక్కువగా ల్యాండ్ అక్వైర్ చేయడానికి పిసిపిఐఆర్ కొరకు అవసరం లేదు . ఎందుకంటే ఆల్‌రెడీ ఆ రీజియన్‌లో ఎగ్జిస్టింగ్ ఉన్నాయి, ఫార్మాసిటీ ఉంది, బ్రాండిక్స్ ఉంది. ఎపియస్ఇజడ్ ఉంది . It was initially championed by Mr.Chandrababu Naidu. Hetro drugs ఉంది.

జల్లి విల్సన్ గారు మత్స్యకారులు నష్టపోతున్నారన్నారు . సాధ్యమైనంత వరకు మత్స్యకారుల గ్రామాలు ఏమైనా ఉంటే వాటిని అవాయిడ్ చేస్తాము . విల్సన్ గారు కూడా సభలో కనిపించడం లేదు . మత్స్యకారులకు ఎలాంటి భయం అవసరం లేదు . ఎందుకంటే సెంట్రల్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ CETP అని ఒకటి ఉంటుంది . అన్ని

ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్సు చేశాక రెండు కిలో మీటర్లు సముద్రంలోకి పైపులైను వెళుతోంది. వెళ్లి 20 మీటర్ల లోతులోకి వెళ్లాక అక్కడ విసర్జిస్తారు . కాబట్టి మత్స్య సంపదకు ఎటువంటి నష్టం జరుగదు. దానివల్ల భయాందోళనలు ఏవీ పెట్టుకోవద్దని విల్సన్ గారికి మనవి చేస్తున్నాను . ఆహార భద్రత గురించి చెప్పారు . I have already answered. Rehabilitation is the best policy in R & R today. మన రాష్ట్రానిది బెస్ట్ పాలసీ అని దేశ వ్యాప్తంగా అందరూ కొనియాడుతున్నారు . మనం ఇచ్చిన రిహాబిలిటేషన్, సెటిల్‌మెంటు ఎవ్వరూ ఇవ్వడం లేదు . ఇళ్లు ఇవ్వడం, ఒక ఇంట్లో నలుగురు పెళ్లైన వారు ఉంటే నాలుగు ఇళ్లు ఇవ్వడం . అలాగే వాళ్లకు మిల్చ్ యానిమల్స్ ఇస్తున్నాం . డైలీ వేజెస్ కూడా కొంత వరకు ఇస్తున్నాం . ఇళ్లు కట్టిస్తున్నాం . ఇంకా ఎన్నెన్నో ఉన్నాయి . కాపీ కావాలంటే వారికి పంపిస్తాను. మా పద్ధతి బెస్ట్ అని అందరూ చెబుతున్నారు .

సీతారాములు గారు ఫిషర్‌మెన్‌కి పొల్యూషన్ ఎఫెక్ట్ గురించి వారు కూడా చెప్పారు. Same answer to him. దాదాపు అందరు అడిగిన దానికి జవాబు చెప్పాననుకుంటున్నాను . Once again, through you, I would like to thank the Members who have shown interest and participated in this discussion on SEZs. కొన్ని అపోహలు తొలగించి, మన రాష్ట్రానికి మేలు జరుగుతుంటే, నిరుద్యోగ సమస్య నిర్మూలించబడుతుంటే దానిని స్వాగతించాలి . నిరుద్యోగ యువతకు మేం కల్పించే అవకాశాలకు మీరంతా సహకరించాలని, అడ్డుపడకూడదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, సమయం 1.30 గంటలైంది . క్లారిఫికేషన్ ఇంపార్టెంట్ . రెండూ ముఖ్యమైన సబ్జెక్ట్స్. అందరు అడుగుతారు కాబట్టి ఒక గంట పడుతుంది . కంటిన్యూ చేయడం కష్టం కాబట్టి నెక్స్ట్ డేకు క్లారిఫికేషన్ పోస్ట్‌పోన్ చేస్తారా?

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు (ఓడరేవులు మరియు మౌలిక సదుపాయాల కల్పనా శాఖ మంత్రి) : సార్, ఈరోజు రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినప్పటికీ కోస్టల్ కారిడార్ అనే అంశం మీద రాష్ట్ర ప్రజానీకంలో గాని గౌ. ప్రతిపక్ష నాయకులలో గాని కొన్ని అపోహలు వినిపిస్తున్నాయి . కారిడార్ వస్తుంది, దానితో తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకార గ్రామాలన్నీ ఖాళీ చేస్తారని, అలాగే ఆ ప్రాంతమంతా ఏవో ఇండస్ట్రీస్ వస్తాయి, పొల్యూట్ అవుతుంది అని రక రకాల అపోహలు, భయభ్రాంతులు కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి .

మ. 1.30

ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించినంత వరకు దాదాపు వెయ్యి కి.మీ.ల పైచిలుకు సముద్రతీరం ఉంది. అది ఆంధ్ర రాష్ట్రానికే మణిహారంలా ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత, తీర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న అన్ని ప్రాంతాల్లో ఈ పోర్టులను అభివృద్ధి చేయాలని, దాని తరువాత ఆన్‌సిలరీ పరిశ్రమలను తీసుకురావాలన్న ఏకైక సంకల్పంతో గంగవరం, మచిలీపట్నం పోర్టు, నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం, ప్రకాశం, గుంటూరులను కలుపుతూ రెండు పోర్టులను తీసుకురావడం, ప్రతి జిల్లాలో ఒక పోర్టు తీసుకురావాలని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి చేయాలన్న సత్‌సంకల్పంతో పనిచేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తీర ప్రాంతం మొత్తం, నేషనల్ హైవేకి ప్యారలల్‌గా కొన్ని ప్రాంతాలకు, కృష్ణా గుంటూరు జిల్లాల ప్రాంతాలకు వచ్చేసరికి నేషనల్ హై వే కనెక్టివిటీ, తీర ప్రాంతాల్లో ఎక్కడాలేని పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంతం మొత్తం నేషనల్ హై వేకి ప్యారలల్‌గా తీర ప్రాంతాన్ని డెవలప్ చేసుకొంటూ, ఒక కారిడార్ రోడ్డు ఫార్మ్ చేయాలని చేస్తున్నాము. ఈ ప్రాంతాలను ఎంతెంత అభివృ

ద్ధి చేయడానికి ఆస్కారం ఉంది, ఏ రకమైన పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉంది అన్న వాటిని కూడా పరిశీలించడం జరుగుతోంది. వీటితోబాటు, ఈ తీర ప్రాంతంలో ఉన్న ప్రజల జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయి, వారి జీవన విధానాన్ని మార్చడానికి ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు తీసుకొంటె బాగుంటుందనే విషయాలను అధ్యయం చేయడానికి సర్వే చేయమని చెప్పి A.P.Investment Corporation కి ఇవ్వడం జరిగింది. 2008 జూలై నాడు తీర ప్రాంతంలో ఉన్న సామాజిక పరిస్థితులు అధ్యయనం చేయాలని చెప్పి ఎల్. అండ్ టి కంపెనీకి సంబంధించిన రంబోలా కన్సల్టెన్సీకి ఇవ్వడం జరిగింది. వారు సమగ్రంగా సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలి. ఏదో జరగరానటువంటి ప్రమాదం వచ్చి పడుతోంది అన్న అభద్రతాభావం ఈనాడు రాష్ట్ర ప్రజలకు కనిపిస్తున్నది. కారిడార్స్‌కి సంబంధించి ఏటువంటి పరిశ్రమలు ఏ ప్రాంతంలో ఏర్పాటు కావాలి, కారిడార్ రోడ్డు ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికి తీసుకువెళ్లాలన్న విషయమై సర్వే రిపోర్టు నేటి వరకు రాలేదు. ఎల్ అండ్ టి వారిని సర్వే రిపోర్టుని అడగ్గా, వారు ఒకటిన్నర మాసాల్లో సబ్మిట్ చేస్తామని చెప్పడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో సమగ్రమైన సర్వే రిపోర్టు వచ్చిన తరువాత నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఈ కారిడార్స్‌ని అభివృద్ధి చేయడానికి, ఫైనాన్స్ చేస్తామని ముందుకు రావడం జరిగింది. ఈ తీర ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు, సునామి వంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు, అనువైన ప్రాంతాలకు రావడానికి సరైన రోడ్డు, రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఈ కారిడార్స్‌ని రూపకల్పన చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అనేక అంశాలు చెప్పారు. కారిడార్స్ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలు గుర్తించాయి. జపాన్, న్యూజిల్యాండ్ ఈ రెండు దేశాలు కారిడార్స్‌ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశాయి. యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డం తదితర దేశాల్లో కారిడార్స్ డెవలప్‌మెంట్ ఇంకా ప్రాసెస్‌లోనే ఉంది. ఈ రాష్ట్రంలో ఉన్న తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇవన్నీ డిఫరెంట్ స్టేజస్‌లో తీసుకురావాలని, కాకినాడ నుండి విశాఖపట్టణం వరకు ఉన్న ప్రాంతంలో అపారమైన సహజవనరులు, గ్యాస్ నిక్షేపాలు వెలికి తీసి, వాటిని శుద్ధి చేసే అన్‌సిలరీ శుద్ధి కర్మాగారాలను తీసుకురావాలని ఫేజ్ వన్ క్రింద వీటిని గుర్తించడం జరిగింది. దీంట్లో భాగంగా నేటి వరకు ఎటువంటి ల్యాండ్ అక్విజేషన్ చేయలేదు. మత్స్యకార గ్రామస్థులను ఖాళీ చేయించలేని పరిస్థితులు ఉన్నాయి. ఈ కారిడార్స్ గురించి రేవంత్ రెడ్డి గారు పెద్దగా చెప్పలేదు. పద్మరాజు గారు మాట్లాడుతూ తీర ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. విల్‌సన్ గారు మాట్లాడుతూ, కారిడార్స్ పేరుతో ఇప్పటికే ఆరు మండలాల్లో ఉన్న లక్షా 50 వేల మందిని తరలించారని చెప్పడం జరిగింది. ఇది పూర్తిగా అవాస్తవం. నేటి వరకు సెంటు భూమి కూడా ల్యాండ్ అక్విజిషన్ చేయలేదని తెలియజేస్తున్నాను. సీతారాములు గారు మాట్లాడుతూ, గంగవరం పోర్టుకి సంబంధించి నిర్వాసితులకు ఉద్యోగ ప్యాకేజీ గురించి చెప్పారు. గంగవరం పోర్టుకి సంబంధించినంతవరకు దిబ్బపాలెం గ్రామం వారిని బయట ప్రాంతానికి షిఫ్ట్ చేయడం జరిగింది. రెండు వేల మందికి హౌస్ సైట్స్‌తోబాటు ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేయడం జరుగుతోంది. 60 నుండి 70% ఇప్పటికే ఇళ్ల నిర్మాణమయ్యే పరిస్థితులు ఉన్నాయి. గంగవరం పోర్టు గురించి, గంగవరం మరియు దిబ్బపాలెం గ్రామలకు సంబంధించి పోర్టు యాజమాన్యంతో from the beginning agreement చేయడం జరిగింది. గంగవరం పోర్టు ఫుల్లీ మెకనైజ్డ్ కంప్యూటర్ ఆపరేటెడ్ పోర్టు. మ్యాన్యువల్‌గా అక్కడ లేబర్‌తో పని చేయించే అవకాశం లేదని అన్నప్పటికి ప్రభుత్వం ఆ రెండు గ్రామల ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండడానికి తప్పకుండా ఉద్యోగాలు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించి, పోర్టు మేనేజ్‌మెంట్‌ని ఒప్పించి, రెండు గ్రామాలకు కలిపి ఆరు వందల మందికి ఉద్యోగాలు ఇప్పించడానికి కమిట్ చేయించాము. అర్హులైన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. కొంత మంది సభ్యులు ప్యాకేజీ గురించి చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు కానీ, పోర్ట్స్ కానీ ఏర్పాటు చేస్తున్నప్పుడు ఐదు నుండి పది శాతం వరకు ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. కాబట్టి, ఏ ఒక్కరూ ఇబ్బంది పడరాదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం, సూచనలు చేయడం దానికి అనుగుణంగా మంచి ప్యాకేజీ ఇస్తూ, నిర్వాశితులను ఆదుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భట్టి విక్రమార్క గారు, నాగేశ్వరరావు గారు మాట్లాడారు. ప్రభాకర్ గారు ఈ కారిడార్స్ వస్తే తీర ప్రాంతం అభివృద్ధి చెందే అవకా

శాలు బాగా ఉంటాయని చెప్పారు. చాలా సంతోషం. ఈ కారిడార్స్ పేరుతో ఏ ఒక్కరిని ఖాళీ చేయించి గానీ, ఎక్కడా సెంటు భూమిని అక్వయిర్ చేయడం గానీ, వారికి ఇబ్బంది కలిగే పరిస్థితి లేదని గుర్తిస్తారని తెలియజస్తూ నాకు ఈ అవ కాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సమయం గం.1.40లు అయింది. మీరు ఇంత సేపు కూర్చోపెట్టారు. మేము కొన్ని ప్రశ్నలు అడగాల్సి ఉంది. మంత్రి గారు వాటిని క్లారిఫై చేయాల్సి కూడా ఉంది. ఈ చర్చకు నిజంగా న్యాయం జరగాలంటే సాయంత్రం మరో గంట ఎక్కువగా కూర్చుందాము. కన్‌స్ట్రక్టీవ్ సజషన్స్ ఇస్తాము.

శ్రీ దర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రెండు సభల్లో సాయంత్ర సమావేశాలు ఉన్నాయి. మాకు బిల్స్ ఉన్నాయి. ఈ రోజు ఇక్కడ రిప్లై చెప్పాలని స్పీకర్ గారి అనుమతి తీసుకొని రావడం జరిగింది. ఇప్పుడే ఒక అరగంట సమయం పట్టినా రిప్లై చెపుతాము. క్లారిఫికేషన్స్‌కి గంటల సమయం ఎట్లా ఇస్తారు అధ్యక్షా?

మ. 1.40

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అడగడం కాదు. మేం ఇక్కడ కూర్చోలేము. మా ఆరోగ్యం పర్మిట్ చేయదు. మా ఆరోగ్యం కూడా మీరు చూడాలి. మీ ఆరోగ్యాన్ని కూడా మేం దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాము. తర్వాత మీకు ఎంత కోపం వస్తుందో కూడా మాకు తెలుసు. మీకు వస్తే మాకు వచ్చినట్లే, మళ్లీ ఒకసారి వారు ఈ వినింగ్ ఎప్పుడు అయితే అప్పుడు చెప్పమనండి. ఎప్పుడు వీలయితే అప్పుడు చెప్పమనండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇప్పుడు అయితే, మాకు న్యాయం జరగదు. మేం అడగాలి. తలా 5 నిమిషాలు మాట్లాడాలి. క్వశ్చన్సు అడగాలి, దానికి వారు అరగంట సమాధానం చెప్పాలి. ఇప్పుడు అవదండీ.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు : అధ్యక్షా, మనకు వున్నవే రెండు రోజులు. అసెంబ్లీలో బిల్లు కూడా మాకు వున్నాయి. ఈ రోజు కూడా నేను అక్కడ ఫ్లడ్సు మీద వారికి రిప్లై ఇవ్వాల్సి వుంది. స్పీకరు గారి పర్మిషను తీసుకుని పెద్దల సభ దీనికి ముందు ప్రెయారిటీ ఇవ్వాలని చెప్పి దీనిని తీసుకోవడం జరిగింది. క్లారిఫికేషన్సుకు గంటల సమయం యిచ్చే సందర్భం వుండదు. క్లారిఫికేషన్సుకు స్పెసిఫిక్‌గా మాట్లాడినట్లైతే దాని మీద వుంటే మేం మీకు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. దాని కోసం అని చెప్పి ఆఫీసర్సును అందరినీ ఇక్కడే వుంచేశాం . ముగ్గురు మినిస్టర్సు చెప్పడం అన్నది ఈ రెండు రోజులలో కుదరదని నా వుద్దేశ్యం . మీరు ఆలోచించండి. బిల్సు జరిగేప్పుడు మధ్యలో వారు ఎప్పుడు వచ్చినా వారికి చెప్పడానికి మాకు అభ్యంతరం లేదు.

SRI DADI VEERABHADRA RAO: This way of conducting the House, I protest Sir.

SRI PUVVADA NAGESWAR RAO: We don't want any clarifications.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, వారి ఆరోగ్యం దృష్ట్యా వారు ఎక్కువ వుండలేరని అంటున్నారు. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకున దయచేసి సాయంత్రానికి దానిని చేయండి. లేదంటే రేపు వన్ అవర్ తీసుకుందాం . ఎలా అయినా ఫర్వాలేదు. మీ ఇష్టం .

(అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, వద్దు అవసరం లేదు అనుకుంటే It is all right. మేం చెప్పేది మేం చెబుతాం . మీరు చెప్పేది మీరు చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఒరిజినల్‌గా బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఒక్కరోజు చర్చ అనే పెట్టారు. అయినా , ఇంపార్టెన్సును బట్టి పెద్దలు నాగేశ్వర రావు గారు గాని, వీరభద్ర రావు గారు గాని అడిగితే రెండవ రోజుకు కూడా వీలైతే పెట్టండని మనం లాస్ట్ టైం అనుకోవడం జరిగింది. మళ్లీ ఇప్పుడు మూడో రోజు అడుగుతున్నారండీ. ధర్మం కాదండీ? రెండువైపులా సెషన్సు వుండటం మూలంగా ఇబ్బందిగాని, లేకపోతే ఎన్ని రోజులైనా మాట్లాడటానకి కూడా మాకు కూడా ఈ విషయంపై ఆసక్తిగా వుంది. కాకపోతే , అక్కడ బిల్సు వున్నాయి, బిజినెస్ వుంది, ఎజెండా వుంది.

MR.CHAIRMAN: The House is adjourned to meet again in the evening today at 4.30 pm.

(THEN THE HOUSE WAS ADJOURNED TO MEET AGAIN AT 4.30 P.M. ON THURSDAY, THE 4TH SEPTEMBER, 2008).

సా. 4.30

(సభ సాయంత్రం 4.30 నిమిషాలకు తిరిగి సమావేశమైంది. గౌరవ ఛైర్మన్‌గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

ఉపాధ్యాయుల సమస్యలపై సంబంధిత మంత్రితో సమావేశం గురించి.

శ్రీ దాడి వీరభద్ర రావుః అధ్యక్షా, సభ్యులు శ్రీ చుక్కా రామయ్య గారు, శ్రీ దాచూరి రామిరెడ్డి గారు, శ్రీ కె.యస్.లక్ష్మణరావుగారు, శ్రీ వి.బాల సుబ్రమణ్యం గారు టీచర్స్ తాలూకు ధర్నాకు వెళ్లి అరెస్ట్ అయ్యారు. టీచర్స్ తాలుకు సమస్యల మీద ఈరోజు ఉదయం వారు చర్చించి తమరితో చెప్పారు. గనుక ఒక సిటింగ్ ఎడ్యుకేషన్ మినిష్టర్ గారితో సమావేశం పెట్టి, ఈ సమస్యలకు పరిష్కరించడానికి తమరు చొరవ తీసుకోవాలని కోరుతున్నాము.

మిష్టర్ ఛైర్మన్ః అది స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన విషయం, ప్రస్తుతం సంబంధిత మంత్రిగారు సభలో లేరు కాబట్టి, వారు వచ్చిన తరువాత మాట్లాడుదాం.

ప్రభుత్వ బిల్లులు

2008, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.

(శాసన సభ ఆమోదించిన విధంగా )

(ఆమోదించబడినది.)

SRI R. CHENGA REDDY ( Minister for Law & Courts): Sir, I beg to move –

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2008 ( L.A. Bill no. 26 of 2008) (as passed by the A.P. Legislative Assembly) be taken into consideration."

MR. CHAIRMAN : - Motion moved.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో లా యూనివర్శిటీ పెట్టాలని చెప్పి, ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. మీకు తెలుసు ఆంధ్రప్రదేశ్‌లో (NALSAR University) National Academy of Legal Study and Rearch 1998 లో స్థాపించబడింది. ఇప్పటివరకు నాలుగు బ్యాచీలు గ్రాడ్యుయేట్స్, మూడు

బ్యాచీలు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఉత్తీర్ణులై అక్కడి నుండి బయటకు వచ్చారు. వారు ప్రాక్టీసు పెట్టకముందే హండ్రెడ్ పర్సెంట్ ప్లేస్‌మెంట్ వారికి దొరికింది. 80 అడ్మిమిషన్స్ B.A LLB (Honours) Programme లో కూడా వాళ్లు ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ కూడా పెట్టడం జరిగింది. కాని, మన ఆంధ్రప్రదేశ్‌లోని ఎక్కువ మంది స్టూడెంట్స్‌కి Law లో చేరాలనే ఆలోచన ఉన్నప్పటికీ, NALSAR Universityలో అడ్మిషన్స్ దొరకకపోగా, కేవలం 11 శాతం అభ్యర్థులకు మాత్రమే 2002, 2008లో అడ్మిషన్స్ దొరకడం జరిగింది. అందుచేత, చాలామంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లో ఈ అవకాశాన్ని కోల్పోతున్నారు. అందువలన, Law University ఆంధ్రప్రదేశ్‌లో, విశాఖపట్నం హెడ్ క్వార్టర్‌గా Campuses at Kadapa and Nizamabad with an intake of 80 students each. ప్రభుత్వం నిర్ణయించింది Law University యొక్క ఉద్దేశం,క్వాలిటీ ఎడ్యుకేషన్ పెట్టాలని, NALSAR Universityలో ఏవిధంగా క్వాలిటీ ఉందో, on par with that ఆంధ్రప్రదేశ్ Law University కూడా to achieve excellence and Legal Education in each Campus లో 80 స్టూడెంట్స్‌ని సెలక్ట్‌చేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో salient features ఉన్నాయి. విశాఖపట్నం Head Quarter and Campus are at Nizamabad and Kadapa.

Chancellore of the University, లీగల్ ఫీల్డ్‌లో మంచి ఎమినెంట్‌గా, ఎక్స్‌పర్ట్స్‌గా ఉండే వాళ్లను మూడు సంవత్సరాల కొరకు ప్రభుత్వం నియమిస్తుంది. The Vice-Chancellor also should be an outstanding scholar in Law, ఉన్నవారినే సెలక్ట్ చేయడం జరుగుతుంది. The first Vice-Chancellore and the Registrar of the Law Unviersity కూడా మిగతా యూనివర్శిటీలలో చేసినమాదిరిగా ఇక్కడకూడా చేయడం జరుగుతుంది. The subsequent VC will be appointed by the Chancellor, తరువాత మళ్లా అపాయింట్ చేసేటప్పుడు The Chancellor, by a panel prepared by a Committee consisting of University Executive Council, University Grants Commission nominee and the Government nominee. The authority of University దీనిలో ముఖ్యంగా General Council, Executive Council, Academic Council, Finance Committee, Planning and Monitoring Board, General Council which is the apex body of the University. Chancellor, Vice Chancellor, Director of campus and two sitting and retired Judges of High Court, Chairman of Bar Council of India, Member of Bar Council of India, Chairman of University Grants Commission, Advocate General of High Court of Andhra Pradesh, Chairman, Bar Council of State of Andhra Pradesh, Two eminent persons in the discipline and social science and humanities, two eminent persons in legal and education field, Chairman State Council of Higher Education, Chief Secretary to Government, Secretaries, Law, Finance and Higher Education Departments. The Executive Council is the Executive Authority.

Vice Chancellor, Director of Campus, sitting retired judge, Eminent Legal Persons, Chairman, State Council of Higher Education, Secretary Law and three Officers. The Campuses, now at Nizamabad and Cuddapah, are under the control of the Director who will function under the supervision of the V.C. of the University. 85% of the seats will be given to the local candidates of Andhra Pradesh and 15 % of the seats to the non-local candidates. Because the Law University is the state wide University, admissions will be made in the campus college at the ratio of 42-Andhra, 36–Telangana, and 22-Rayalaseema regions. Out of 240 seats, 101 seats are allotted to Andhra Region, 86 seats are allotted to Telangana region and 53 seats are allotted to Rayalaseema region. ఈ విధంగా, ఇందులో సీట్స్ రేషియే తదితర అంశాలన్నీ కూడా పొందుపరచబడింది. ఈ NALSAR University గురించి మీకు కూడా తెలుసు అధ్యక్షా, మీరు కూడా బీహార్ వెళ్లినప్పుడు సదరు యూనివర్శిటీని సందర్శించి, బాగుందని చెప్పారు. ఆ విధంగా, మన ఆంధ్రప్రదేశ్ లా యూనివర్శిటీ కూడా on par

with NALSAR University మాదిరిగా మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలనే ఉద్దేశంతోనే విశాఖపట్నం లో ఏర్పాటుచేసి, కడప, నిజామాబాద్‌లలో క్యాంపస్‌గా పెట్టడం జరిగింది.

అప్పుడు సెషన్స్ లేవు కాబట్టి, దీనిని ఆర్డినెన్స్ క్రింద తీసుకురావడం జరిగింది. దానిని బిల్లు రూపేణా ఈ రోజు హౌస్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. మొన్ననే అసెంబ్లీలో ఏకగ్రీవంగా పాస్‌చేశారు, ఈరోజు కౌన్సిల్‌లో కూడా, ఏకగ్రీవంగా దీనికి ఆమోదం తెలపాల్సిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన L.A. Bill no. 26 of 2008 ను తెలుగు దేశం పార్టీ తరపున సమర్థిస్తూనే, కొన్ని సూచనలు ప్రభుత్వానికి ఇస్తున్నాము. ఈ మధ్య కాలంలో చాలా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వం కుప్పలు కుప్పలుగా యూనివర్శిటీలను జిల్లాకొక యూనివర్శిటీని ఇస్తావుంది. జెఎన్‌టియుని నాలుగు యూనివర్శిటీలుగా చేసింది, ఇప్పుడు మళ్లా లా యూనివర్శిటీ అంటున్నారు. తగిన మౌలికసదుపాయాలు లేకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రమాణాలను పాటించకుండా, యూనివర్శిటీలను ఇస్తున్నారని చెప్పి, అందరిలో సందేహం ఉంది. Andhra Pradesh University of Law ను విశాఖపట్నం కేంద్రంగా, క్యాంపసెస్ వచ్చేసి, కడప, నిజామాబాద్ అని మంత్రిగారు చెప్పారు.

సా.4.47

ప్రతి ఒక్కరూ ఏది వచ్చినా కడపే అంటున్నారు. కానీ భారతదేశంలో రాయలసీమ ప్రాంతం మొత్తంలో అత్యంత వెనుకబడ్డది అనంతపురం జిల్లా కావున రాయలసీమలో నెలకొల్పే క్యాంపస్‌ను కడపకు బదులుగా అనంతపు రంలో స్థాపించే ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. డిగ్రీ కళాశాల స్థాపించాలంటే ఎనిమిది వేల చదరపుటడుగుల విస్తీర్ణంతోబాటు రెండెకరాల ల్యాండ్ కావాలి, 7.5 లక్షల డిపాజిట్ కావాలి. ఇంజనీరింగ్ కళాశాల స్థాపించాలంటే 45వేల చదరపుటడుగుల విస్తీర్ణంతోబాటు, 35 లక్షల డిపాజిట్‌తోబాటు 16 మంది ఎంటెక్ చేసిన లెక్చరర్లు, పీహెచ్‌డీ చేసిన ప్రిన్సి పాల్ ఉండాలి. విశ్వవిద్యాలయాలు స్థాపిస్తున్నారు కానీ తగినంత ల్యాండ్ ఉండదు. ఇప్పటివరకు ఎన్నో విశ్వవిద్యాలయా లను మంజూరు చేశారు. వాటిలో వేటికీ కూడా ల్యాండ్ అక్వైర్ చేసిన దాఖలాలు లేవు. కావలసిన మౌలికవసతులు, భవనాలు లేవు. కానీ అవేమీ లేకుండా విశ్వవిద్యాలయాలన్నీ పెట్టడం కరెక్ట్ కాదు. విశ్వవిద్యాలయం మంజూరు చేసేట ప్పుడు తగినంత భూసేకరణ జరిపి, మౌలికవసతులు ఇచ్చి, తగినంత సిబ్బందిని కూడా నియమించి, ప్రారంభిస్తే బాగుంటుంది. ఇప్పటికే చాలావరకు ఇచ్చారు, వాటికి మా అభ్యంతరం లేదు. ఇప్పటికైనా ఈ సూచనలు పాటించి తగిన ప్రమాణాలు ఉండే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. ఇంతకు ముందు నల్సార్ గురించి చెప్పారు. నల్సార్ విశ్వవి ద్యాలయం చాలా పేరు ప్రఖ్యాతులు సాధించిందని, అందులో చదివినవారికి చాలా మంచి మంచి ఉద్యోగాలు వస్తున్నా యాని చెప్పారు. మంచి ప్రమాణాలను స్థాపించబోయే విశ్వవిద్యాలయంలో పాటిస్తున్నామని చెప్పారు. క్యాంపస్‌లో అర్హు లైన సిబ్బందిని నియమించి, కావలసిన ప్రమాణాలు పాటించి, నల్సార్ విశ్వవిద్యాలయంలో ఏ ఏ విధంగా ప్రమాణాలు పాటిస్తున్నారో అదే విధంగా న్యాయ విశ్వవిద్యాలయంలో కూడా పాటించవలసిందిగా కోరుతున్నాను. ఉపాధ్యక్షులకు వయోపరిమితిని 70 సంవత్సరాలకు పెంచారా అనే విషయం తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. జనరల్ కౌన్సి ల్‌లో two eminent.. persons in the disciples of Social sciences and humanities nominated by the Chancellor. అదే విధంగా two eminent persons in Legal nominated by the Chancellor శాసనమండ లిలో కూడా నిష్ణాతులున్నారు. టెక్నికల్ ఫీల్డులో, విద్యారంగంలో అనుభవమున్న కౌన్సిల్ సభ్యులకు కూడా ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని తెలియజేస్తూ, ఆ దిశలో ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏ రీజియన్‌లో కళా శాల ఉంటే ఆ రీజియన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది. రాయలసీమ రీజియన్ అయితే అక్కడివారికి

ఎక్కువ సీట్లు కేటాయించడం, ఆంధ్ర ప్రాంతంలో అయితే అక్కడివారికి ఎక్కువ సీట్లు కేటాయిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా, ఈ బిల్లును మేం వ్యతిరేకించకుండా సమర్థిస్తున్నాం కావున తగిన మౌలికవసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, నేను ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈ సందర్భంగా రెండు ముక్కలు మీముందు పెట్టే ప్రయత్నం చేస్తున్నాను. Law is nothing but common sense అని మేం లా చదువుతున్నప్పుడు మా ప్రొఫెసర్లు తొలిరోజున చెప్పారు. నిజంగానే ఇది కామన్‌సెన్స్‌కు సంబంధించిన విషయం . ఇందు కోసం ఒక ప్రత్యేకమైన విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తున్నందుకు సంతోషం . Law profession is second largest profession in the world. రాజశేఖరరెడ్డిగారు పది సంవత్సరాల కిందట ముఖ్యమంత్రి అయి ఉంటే, పది సంవత్సరాల క్రితమే ఇన్ని విశ్వవిద్యాలయాలతోబాటు న్యాయ విశ్వవిద్యాలయం వచ్చి ఉండేదని భావిస్తున్నాను. లా వృత్తికి అత్యంత ప్రాధాన్యతనివ్వవలసిన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడి ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ, న్యాయ విశ్వవిద్యాలయం తీసుకరావడం హర్షించదగిన విషయం . లా యూనివర్సిటీ ఎందుకు తీసుకరావాల్సి వచ్చిందంటే, ఎప్పుడో త్రేతా యుగంలో శ్రీరామచంద్రుడిని 14 సంవత్సరాలు అడవికి పంపించే చిన్న కుట్ర ఆనాడు జరిగింది. అప్పుడు వారు ఇరవై ఐదు సంవత్సరాలు అడగలేదు. ఆనాడు ఉన్న లిమిటేషన్ ఏమంటే పద్నాలుగు సంవత్సరాలు ఎవరైతే అధికారంలో ఉండరో వారికి రాజ్యాధికారం తరువాత కూడా రాజ్యాధికారం ఉండదు. ఈ చట్టాన్ని తయారుచేసి, ఆ చట్టం ఉల్లంఘన చేసేందుకు వీలు లేకుండా శ్రీరామ చంద్రుడిని అడవులకు పంపించి, రాజ్యాధికారం ఇవ్వకుండా చేశారు. తరువాత ద్వాపర యుగంలో యుగం మారడం ఆ పరిమితిని పదమూడు సంవత్సరాలకు తగ్గించి, 12 సంవత్సరాలు అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం విధించారు. ఆ తరువాత కలియుగం రావడంతో ఆ పరిమతిని 12 సంవత్సరాలకు తీసుకవచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆ పరిమితిని 11 సంవత్సరాలకు తగ్గించారు. ఈ విషయం మేం కొత్తగా చేప్పినది కాదు. ఆ విధంగా మార్పులు జరుగుతున్నందువల్ల ఈ చట్టంలో మార్పులు తీసుకరావలసిన పరిస్థితి ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వచ్చిన చట్టాల గురించి చెప్పుకుంటూ పోతే అది చాలా పెద్దది అవుతుంది. దానికి సంబంధించి రెండు ముక్కలు చెబుతాను. India cannot compete in its economic venture of appropriate legislation of leader education is not made ఎందుకంటే, సైబరైజేషన్, గ్లోబలైజేషన్‌లాంటివన్నీ జరుగుతున్నది. 1955లో కేవలం ముప్పై కళాశాలలు భారతదేశంలో ఉంటే యాభై వేల మంది న్యాయవాదులున్నారు. ఈనాడు ఆరు లక్షల మంది న్యాయవాదులు, 55 వేల కళాలలు భారతదేశంలో ఉన్నాయి. సంవత్సరానికి నలభై వేల మంది న్యాయవాద పట్టభద్రులై విశ్వవిద్యాలయాలనుంచి బయటకు వస్తున్నారు. అయినప్పటికీ కూడా క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్ ఈ లా ప్రొఫెషన్‌లో లేదని పదమూడు కమీషన్‌లు వేశారు. పదమూడు కమీషన్లు అదే విధమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. పద్నాలుగవ కమీషన్ అందచేసిన రిపోర్టును ఒకసారి చూడండి. Sethalwad Commission Report. i.e., 14th Commission Report on Law Commission:- There are already plethora of L.L.Bs , half backed lawyers who do not know even the elements of law and who are let loose upon the Society as parasites in different parts of the world. Several of them did not know what subjects were prescribed in LL.B., did not know the names of the books of LL.B. but they are Lawyers and they are the professionals. .... ఎందుకు జరుగుతుందంటే అప్పుడు అటెండెన్స్ పెద్దగా పట్టించుకొనేవారు కాదు. చదువుకోడానికైతే చదువుకున్నాం . పార్ట్‌టైంగా చదువుకున్నాం, లాయర్లమయ్యాం . బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని కొన్ని రోజులు ప్రాక్టీసు కూడా చేశాను. కానీ ఇప్పుడు ప్రాక్టీసు చేయడంలేదు. లా ప్రొఫెషన్ మీద ఇప్పుడు ఎక్కువ కాన్‌సెన్‌ట్రేషన్ జరుగనందువల్ల ఇలాంటి తక్కువ శ్రమతో ఈ ప్రొఫెషన్‌లోకి వెళ్లడం జరుగుతుంది. ఈ వృత్తిలోకి ఎవరు వస్తున్నారు? మీరు కూర్చునే ఉన్నత స్థానంలో జడ్జిగారు కూర్చుంటారు. జడ్జిగారు ఇరు వైపుల లాయర్ల వాదనలు వింటారు. అటు వైపు పెద్ద లాయరు ఉన్నారని, ఇటు వైపు వారు పెద్ద లాయరును నియ

మించుకుంటారు. అటువైపు ఇంకొక పెద్ద వకీలును పెట్టుకుంటారు. న్యాయవాదులు బాగా వాదిస్తారు. జడ్జి స్థానంలో ఉన్నవారికి నేను వాదించినపుడు నేను చెప్పిందే కరెక్టనిపిస్తుంది. తరువాత ఆయన ఆర్గ్యూ చేసినపుడు ఆయన చెప్పినది కరెక్టనిపిస్తుంది. ఆయన చదువుకున్నదాని వల్ల అయితేనేమి, ఆయన సముపార్జించిన అనుభవం వల్లనైతేనేమి, ఇంతకు ముందు తీసుకున్న రిఫరెల్ కేసులు అయితేనేమి ఉపయోగపడి మంచి తీర్పు ఇచ్చే అవకాశ ముంటుంది. అక్కడ కూర్చున్న వ్యక్తికి అలాంటి నాలెడ్జిని ప్రసాదించేది విశ్వవిద్యాలయమని గర్వంగా చెప్పగలుగుతాను. అలాంటి శక్తిసామర్థ్యాలను ప్రసాదించేది highly qualified professionals బోధనవల్లే వస్తుందని నేను నమ్ముతు న్నాను. దానికి విశ్వవిద్యాలయం అవసరమని నేను చెబుతున్నాను.

మా మిత్రులు ఇంతకు ముందు మాట్లాడుతూ, అన్నీ కడపలోనేనా అన్నారు. రాయలసీమలో భౌగోళికంగా చూసినా, కళ్లులేని కబోది చెప్పినా కూడా రాయలసీమకు సెంటర్ పాయింట్ కడప అవుతుందని ఎవరైనా చెబుతారు. కర్నూలుకు గానీ, అనంతపురానికి గానీ, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు కడప కేంద్ర స్థానమవుతుంది. రాయలసీమ రీజి యన్‌లో కడపను సెలక్ట్ చేయడంలో ఎలాంటి దురుద్దేశం లేదని పక్క జిల్లాలలోని మా మిత్రులు కూడా తెలుసుకుంటా రని చెబుతున్నాను. There is no dispute and there is no further argument also about Kadapa, as it is centrally located in Rayalaseema.

సా. 4.50

There is no dispute and there is no further argument also, geographically, topographically it is a centrally located place. అధ్యక్షా, నేను ముందే చెప్పాను. నేను మాట్లాడేటప్పుడు మీకు నేను చెప్పిందే కరెక్టనిపిస్తుందని. అవతల వాళ్లు మాట్లాడేటప్పుడు కొంచెం అది కూడా కరెక్టనిపిస్తుంది. టోపోగ్రాఫికల్‌గా చూస్తే నిజం మీకు తెలుస్తుంది. నేషనల్ లా యూనివర్సిటీ నల్సార్ లో సీట్లు తక్కువగా ఉన్నాయి. ఎక్కువ డిమాండు ఉంది. అక్కడ క్యాంపసు సెలక్షన్ జరుగుతున్నది. హైలీ క్వాలిఫైడ్ లాయర్లు అక్కడ రిక్రూట్ చేయబడుతున్నారు. ఎక్కువ ఫీజు అక్కడ కట్టవలసి వస్తున్నది. అందువలన on par with National Colleges ఆంధ్రప్రదేశ్‌లో ఒక యూనివర్సిటీని తీసుకుని వచ్చి మంచి స్కిల్డు లాయర్లని, స్కిల్డు ప్రొఫెషనల్స్‌ని ఇక్కడకు తయారు చేసే దానికి ఏ ఉద్దేశంతో పెట్టిందో దాన్ని మనమందరం మెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. దీంట్లో అన్నీ యాంగిల్స్ నుంచి చూసుకుంటే ఈ యూనివర్సిటీలో ఎప్పుడో ప్రవేశ పెట్టవలసిన దాన్ని ఇప్పుడు తీసుకొని వచ్చారు. ఇంతకు ముందే నేను చెప్పాను. కొన్ని సజెషన్లు నేను చేయదలచుకున్నాను. దీంట్లో సైబర్ క్రైమ్స్.... ఈ మల్టీ నేషనల్ కంపెనీలన్నీ రంగ ప్రవేశం చేస్తున్నాయి. వాళ్లు రావడంతోనే బ్యూరోక్రాట్స్ ఏ వర్కూ తీసుకోవడం లేదు. నేను ఇక్కడేదో బ్యూరోక్రాట్స్‌ని విమర్శిస్తున్నానని కాదు. Fittest personalities ని వారు సెలక్ట్ చేసుకొంటున్నారు. ఏది తీసుకొన్నా లిటిగేషన్‌తోనే మొదలవుతున్నది. కాబట్టి అక్కడ మేనేజ్‌మెంట్ ఆ లిటిగేషన్‌ని ఓవర్ టేక్ చేసే దానికి కొంచెం entrepreneur aspect లో fittest persons ని తీసుకొని వాళ్లు తన యొక్క మల్టీ నేషనల్ కంపెనీలకు ప్రొటెక్షన్ కల్పించే దానికి లిటిగేషన్ ఫ్రీగా ఎదుర్కొనే సత్తా, స్తోమతు గల అభ్యర్థులను వాళ్లు సెలక్ట్ చేసుకొని వాళ్ల యొక్క వెంచర్స్‌ని ముందుకు తీసుకొని పోవడానికి వారు అవసరమని గుర్తించారు.

మీకు తెలుసు, కేసుల్లో ఎంత మందికి శిక్ష పడేది, ఎంత మందికి శిక్ష పడంది. మనకు రికార్డులు బాగా చెబుతాయి. ఇంతకు ముందు మంత్రి గారు చెప్పినట్లు కేసులు ఫెయిల్ కావడానికి చాలా రీజన్స్ ఉన్నాయి. ఇప్పుడు ఈ సిలబస్ మనం మూడు సంవత్సరాల లా ను తీసివేసి అయిదు సంవత్సరాల లా ను ఈ యూనివర్సిటీల్లో ప్రవేశ పెట్టించాలి. పోలీస్ కానిస్టేబుల్‌కి కూడా దీని పట్ల నాలెడ్జ్ ఉండాలి. పోలీస్ కానిస్టేబుల్ సెలక్షన్ ...... అధ్యక్షా, అక్కడ

FIR తయారు చేస్తాడు. FIR తయారు చేసేటప్పుడే మనకు తెలుస్తుంది శిక్ష పడుతుందా, లేదా అని. మీకు తెలుసు, జైలు, బెయిల్, ట్రైల్ ఈ ముడింటి మీద కేసు నడుస్తుంది. జైలుకి పోవాలంటే.... జైల్లో ఉన్నప్పుడే బెయిల్ తెచ్చుకొంటాం. దానికి కొన్ని కారణాలు 90 రోజుల లోపల ఛార్జిషీట్ ఫైల్ చేయకపోతే బెయిల్ వస్తుంది. బెయిల్ తెచ్చుకుంటే తెచ్చుకున్నాడు. వానిని జైలుకి పంపించాలంటే శిక్ష విధించే దానికి చేయాలంటే ట్రైల్‌లో కూడా సమర్ధవంతమైన లాయరు అవసరం. లా ప్రొఫెషను నాలుగు గోడల మధ్య ఉండేది మాత్రమే కాదు. ఏదో కొంత మంది లాయర్లను డాక్యుమెంట్లు తయారు చేయడానికో, నోటరీలుగా ముద్ర వేయడానికో పనికొచ్చే లాయర్లను ఈనాడు కాలేజీలు తయారు చేస్తున్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టబోయే లా యూనివర్సిటీలో ఎమినెంట్స్‌ని ప్రపంచంలో కెల్లా పెద్ద మేధో సంపత్తి గల లాయర్లను తయారు చేసే విధంగా మంచి లా యూనివర్సిటీని తీసుకు వచ్చే దానికి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారైతే నేమి, ప్రొఫెషనల్ అడ్వకేట్ అయినటువంటి న్యాయశాఖా మంత్రి గారైన చెంగారెడ్డి గారైతేనేమీ, మిగతా వాళ్లంతా కూర్చుని చేసినందుకు అభినందనీయులు.

చివరగా ఇందులో ఒక సలహా ఏమిటంటే అంతర్జాతీయ లా ను తీసుకొని రావాలి. మర్కెంటైల్ లా తీసుకొని రావాలి. లెజిస్టేటర్లను కూడా ఈ ఎగ్జిక్యూషన్ కమిటీలో పెట్టాలి. ఉపాధ్యాయులను కూడా నేను పెట్టమని చెబుతాను. లాయర్లను మాత్రం పెట్టమని చెప్పను. Legislators must be in the executive council. అక్కడ ఏదైనా అవసరమయితే అక్కడ జరుగుతున్న సమస్యల గురించి మనం మాట్లాడాలంటే ఏదైనా రాటిఫికేషన్ తీసుకు రావలసి వస్తే లెజిస్లేటర్స్ యొక్క ప్రజెన్స్ అవసరమని నేను భావిస్తున్నాను. మనం చట్టాన్ని తయారు చేస్తున్నాం. ఎగ్జిక్యూటివ్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నారు. Judiciary is a separate body, independent body తన యొక్క కర్తవ్యాన్ని తాను నెరవేరుస్తున్నాడు. కానీ ఇక్కడ చట్టాన్ని తయారు చేసే వాళ్లు మనకు అలాంటి నాలెడ్జ్‌ని మనం తీసుకొని అక్కడ అవకతవకలు ఏమన్నా ఉంటే చట్ట సభల్లో తీసుకు వచ్చే దానికి ఒక లెజిస్లేటర్ కూడా దాంట్లో ఉండాలని నేను గట్టిగా చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. నేను లెజిస్టేటర్‌ని కాబట్టి నా పేరు దాంట్లో ఉండాలనో, లేకపోతే ఇంకొకరు ఉండకూడదనో కాదు. whoever it may be, a Legislator must be preferable from Council. మేము ఒక మీటింగుకి వెళ్లి వచ్చాం. కానీ అక్కడ అందరూ ఎం.ఎల్.సీ.లే ఉన్నారు, ఎం.ఎల్.ఏలు ఎవరూ లేరు. కాబట్టి ప్రిఫరబుల్‌గా ఎం.ఎల్.సీ. లను దాంట్లో పెడితే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను. లెజిస్లేటర్ అనే పదానికే నేను కట్టుబడి ఉంటాను.

సైబర్ క్రైమ్ గురించి రెండు మాటలు చెబుతాను. ఈ గ్లోబలైజేషన్ లేకపోతే ప్రపంచీకరణ, లిబరలైజేషన్ ఈ పదాలన్నీ ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్లే ప్రయత్నంలో నేరాలు కూడా జరుగుతున్నాయి. ఇంతకు ముందు రిటైర్డ్ డిఐజి అయినటువంటి శ్రీనివాసులు గారు కూడా చెప్పారు వైట్ కాలర్ క్రైమ్స్ అని. వీటన్నింటిని అరికట్టే దానికి స్కిల్ కూడా అవసరం. ఈ లా ప్రొఫెషన్‌లో ఆ స్కిల్‌ని నేర్పబడే విధంగా ఉండాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియచేసుకుంటూ, ఈ సలహాలన్నీ పాజిటివ్‌గా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్యులను కోరుకుంటూ, మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు, ముఖ్యంగా బెల్లు కొట్టనందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

**సా. 5.00**

శ్రీ టి.శ్రీనివాసులు : అధ్యక్షా, ఈ ఆంధ్రా లా యూనివర్సిటీని సపోర్ట్ చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. ఒక లెజిస్లేషన్ వచ్చిందంటే, it should have three characteristics. Firstly, it should withstand the test of time, secondly, it should be unambiguous and thirdly, it should not be litigant. Sir, this bill possesses all these three characteristics. Sir, you yourself are a doctorate in law and are aware of all these things.

Sir, I would not like to go into aspects such as syllabus, international law, mercantile law etc., and would only concentrate on some aspects of the bill.

Sir, firstly, I feel that certain ambiguity rests with the point as to whether these universities are directed for Kadapa and Nizamabad and are not meant for Visakhapatnam. I hope the Minister would clarify this point while presenting his answer to this august House.

Secondly Sir, a particular thing was mentioned about the Academic Council. It says "that the Executive Council will have the power to invest any money belonging to the universities including any unapplied income in such stock, funds, shares and securities as it may think fit or invest in the purchase of immovable property." Sir, I do not find the reason as to why this has been mentioned here. The aim of the university is to promote study, research and education of law. But I do not know as to why this commercial aspect has come in here and the universities were asked to take up the investment activity. If this is the case, in future they may take up consultancy services also. Though you, I would like the Minister to clarify this point.

Sir, thirdly, while speaking on the Jawaharal Technological Universities Bill, yesterday, I suggested that MsLC should also be there on the Academic Council. I want to reiterate the same suggestion with regard to this bill. Here, in this bill there is no representation for either MsLA or MsLC. There are three councils proposed in this bill, namely, Executive Council, General Council and Academic Council. I sincerely feel that on any one of these councils both MsLA and MsLC should be nominated. In fact, they are aware of the pulse of the society and they rightly reflect the aspirations of the people. So, their nomination to these councils is a positive contribution and would not cause any overcrowding. I hope the Minister would positively respond to my suggestion while giving his reply.

Sir, lastly, we have enacted the Indian Penal Code in the year 1860 and now it has become a 160 year old statute and had successfully withstood the test of time. I hope, similarly, this bill would also successfully survive the test of time. Sir, through you, my request to the Government is to provide the necessary infrastructure to all these universities on a priority basis.

I would also utilize this opportunity to heartily congratulate the Chief Minister, the concerned Minister and the Government as a whole, for bringing in this nice statute.

Sir, I thank you for giving me this opportunity.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః అధ్యక్షా, ముందుగా ఇటువంటి మంచి బిల్లును ప్రవేశపెట్టినందుకు మన న్యాయశాఖామాత్యులు చెంగారెడ్డిగారిని అలాగే మన ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. ఎందుచేతనంటే మారిపోతున్న ~~ఈ~~ రోజులలో ~~ఈ~~ గ్లోబలైజేషన్‌లో, ప్రపంచీకరణలో విద్యకు ప్రాముఖ్యత అందరికీ తెలుసు . అయితే ఎప్పుడో పాతకాలపు పద్దతులు మారుకుంటూ న్యాయ శాస్త్రానికి ఒక ప్రత్యేకమైన యూనివర్సిటీ ప్రారంభించడం చాలా అవసరం, ఆవశ్యకత ఉంది . ఎందుచేతనంటే ఒక యూనివర్సిటీలో ఎన్నో విభాగాలు ఉన్నప్పుడు ~~ఈ~~ యొక్క న్యాయవాదం అనేది ఒక్క విభాగం అయినప్పుడు దానికి ఎటువంటి ప్రత్యేకత గాని, ఎటువంటి ప్రయత్నాలు గాని చేయకపోవడం నెగ్లెక్ట్ చేయబడుతుంది . అటువంటి సందర్భాలలో ఏ విధంగా అయితే JNTU ప్రారంభించామో, ఏ విధంగా JNTU నాలుగు యూనివర్సిటీలు చేశామో అదే విధంగా ఇవ్వాళ రాష్ట్రం మొత్తానికి ఇటువంటి న్యాయ

యునివర్సిటీ ప్రారంభించడమనేది చాలా ముదావహం, చాలా మంచి విషయం . నేను నిన్ననే బిల్లులో చెప్పడం జరిగింది. కేవలం న్యాయ వ్యవస్థకే కాకుండా అలాగే ఫార్మర్స్ విభాగానికి ఒక యూనివర్సిటీ, అలాగే మేనేజ్‌మెంటు వాళ్లకు ఒక యూనివర్సిటీ ఇలాగ ప్రత్యేకమైన యూనివర్సిటీలు ప్రారంభించడం అనేది చాలా మంచిది . ఈ న్యాయ విధానంలో నాయొక్క విన్నపం ఏమిటంటే ముఖ్యంగా స్ట్రెంత్ గురించి ఎక్కడ కూడా మెన్షన్ చేయలేదు . strength in-take ఎనభై అనుకున్నట్లైతే అది చాలా తక్కువవుతుంది . ఎందుచేతనంటే ఇంత మంచి యూనివర్సిటీ ఉన్నప్పుడు all faculty కావాలి కాబట్టి అంతకు ముందు ఫ్యాకల్టీ ఉన్నప్పుడు ఈ స్ట్రెంతును అరవైకో, ఎనభైకో కుదించకుండా కనీసం యూనివర్సిటీ క్యాంపస్‌లో నాలుగు సెక్షన్సుగా చేసినట్లయితే ఈ పోలీసు వచ్చేటప్పటికి మనం ఈ యొక్క స్ట్రెంతును ఉపయోగించుకోవాలి కాబట్టి సెక్షన్సు యొక్క స్ట్రెంతును పెంచడానికి వీలుగా ఉంటే ప్రయత్నం చేయమని మినిస్టర్ గారిని కోరుతున్నాను . అదే విధంగా, మనం నియమించేటటువంటి ప్రొఫెసర్‌లే కాకుండా, న్యాయ విభాగంలో చాలా నిష్ణాతులైన పెద్దలు ఉంటారు. వాళ్లచే తప్పనిసరిగా గెస్ట్ లెక్చర్స్ ఇప్పించడం అన్నది ఒక రొటీన్ కార్యక్రమంగా చేసి, అవసరమైతే ఆదివారాలు ఈ యూనివర్సిటీ పనిచేసే విధంగా పెట్టి, న్యాయవేత్తలను పార్ట్ అండ్ పార్సిల్ ఆఫ్ ది రెగ్యులర్ అడ్మినిస్ట్రేషన్‌గా చేస్తే బాగుంటుందని తెలియజేసుకుంటూ మరొక్కసారి ముఖ్యంగా హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ అయినటువంటి కె.సి.రెడ్డి గారిని మరియు అందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను . ఇటువంటి కొత్త పద్ధతిలో యూనివర్సిటీని ప్రారంభించినందుకు, సలహా ఇచ్చినందుకు వారిని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను .

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎన్నో రోజుల నుంచి విశ్వ విద్యాలయాలలో 'లా' కాలేజీ అనేది ఒక విభాగంగా ఉండేది. మరి రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఆలోచన చేసి దీనికి ప్రత్యేకమైన యూనివర్సిటీ ఉంటే బాగుంటుందని చెప్పి ఆలోచన చేయడం మరి యూనివర్సిటీ పెట్టాలని బిల్ తీసుకురావడం న్యాయశాఖా మంత్రి చెంగారెడ్డి గారిని, రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని నిండు మనసుతో అభినందిస్తూ ఈ బిల్లును సమర్థిస్తూ ముఖ్యంగా మా నిజామాబాద్ జిల్లాలో కూడా బ్రాంచి పెట్టినందుకు హర్షం ప్రకటిస్తూ, యూనివర్సిటీలు అయితే స్థాపించడానికి చర్యలు తీసుకుంటున్నారు మరి మౌలికమైన సదుపాయాలు యాభై ఎకరాల భూమి ఆ పరిసరాలలో దొరకాలంటే ఇప్పుడున్న పరిస్థితులలో కొంచెం కష్టమైన పని కాబట్టి ఎలాగైనా సరే నిర్ణయం తీసుకున్నారు కాబట్టి బిల్డింగులు, ల్యాండు, స్టాఫ్ ఇవన్నీ కూడా మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఈ యూనివర్సిటీలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తుందని తెలియజేస్తూ చెంగారెడ్డి గారిని మరోసారి అభినందిస్తూ నేను ముగిస్తున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, లా యూనివర్సిటీ బిల్లును నేను బలపరుస్తున్నాను . తర్వాత లక్ష్యం, ఆశయాల గురించి ఈ బిల్లులో చెప్పారు చాలా బాగున్నాయి . అయితే మంజూరు ఇవ్వగానే సరిపోదు దానికి కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది . నేను తమరి ద్వారా మంత్రి గారిని కోరేది ఏమిటంటే ఎప్పటి నుంచి ప్రారంభం చేస్తారు? ఎందుకంటే యాభై ఎకరాల భూమి కావాలి . ఒక్కొక్కటి రూ.60 కోట్లు మొత్తం రూ.180 కోట్ల రూపాయల ఖర్చుతో కుదిరేటటుమంటి విషయం . కేవలం మంజూరు చేయగానే సరిపోదు. మంజూరు ఇచ్చిన తర్వాత దీన్ని ఎప్పటి వరకు ప్రారంభం చేసే అవకాశం ఉన్నది . అది కూడా తెలియజేస్తే మనకు ఒక రకమైనటువంటి విశ్వాసం రావటానికి వీలుంది అధ్యక్షా . ఆ విషయాన్ని కూడా తెలియజేయాల్సిందిగా నేను కోరుతున్నాను . అదే విధంగా ఇంకొక విషయం ఏమిటంటే రిజర్వేషన్స్‌కు సంబంధించిన విషయం ఒకటి ఉంది అధ్యక్షా . ఏదేని విశ్వ విద్యాలయ కళాశాలలో మహిళల కోసం సామాజికంగానూ, విద్యా విషయంగానూ వెనుకబడిన తరగతుల వారి కోసం అనుసూచిత కులములు, అనుసూచిత జన జాతుల వారి కోసం మరియు వికలాంగుల కోసం సీట్లను ప్రత్యేకించ వచ్చును లేక విశ్వ విద్యాలయం ప్రఖ్యానించినటువంటి ప్రాంతపు ప్రాంతీయ ప్రాతిపదికపై సీట్లను కేటాయించవచ్చును

అని ఉంది అధ్యక్షా . అంటే రిజర్వేషన్ ఉన్నట్లా లేనట్లా? ఉంటే అసలు వాళ్లకే పూర్తి అధికారం ఉన్నదా? దీని మీద కూడా స్పష్టత లేదు. దీనికి సంబంధించినటువంటి స్పష్టతను కూడా తెలియజేయాల్సిన అవసరం ఉన్నది .

సా. 5.10

దానితో పాటే ఇంకొకటి. ఛాన్స్‌లర్, నాయ శాస్త్రంలో నిష్ణాతులైనటువంటి వ్యకులై వుండి ప్రభుత్వంచే నియమింపబడి వుండవలెననేడిది వుంది. అంటే నిష్ణాతులంటే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తినా, లేకపోతే ఎవరు, ఏమిటనేది కూడా స్పష్టత వుండాలని నా అభిప్రాయం. లేకపోతే సర్కారుకు అనుకూలంగా వుండే వాళ్లే, నిష్ణాతులయ్యేటటువంటి ప్రమాదముంది. న్యాయ శాస్త్రంలోనే ఒక అడ్వకేట్ అనవచ్చు. లేదా జడ్జి అన వచ్చు. లేదా హై కోర్టు న్యాయమూర్తి అని అనవచ్చు. అదే స్పష్టత వుంటే బాగుంటుంది. ఇది కూడా ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా స్పష్టంగా పొందుపర్చినట్లైతే బాగుంటుందనేది నాకున్నటువంటి అభిప్రాయం. తరువాత ఇంకో విషయం, ఇందులో ప్రతి క్యాంపస్‌లో 85% సీట్లను స్థానిక అభ్యర్థులతోనూ, 15% సీట్లను స్థానికేతర అభ్యర్థులతోనూ, మరియు అదనపు 10% సీట్లను జాతీయ సమైక్యతను ప్రోత్సహించుట కొరకు ఇతర రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులతో భర్తీ చేయవలెనని వున్నది. మరి ఇట్లా చూస్తే 110% అవుతుంది. అంటే అదనం అంటే నూటిలో అదనమునా? లేకపోతే జనరల్‌గా అదనమునా? అది కూడా కొంత confusionగా వుంది. ఎందుకంటే సహజంగానే వంద అనుకుంటాం కాబట్టి వంద అనుకుంటే 110 అవుతుందనే భావన వస్తుంది. కనుక దీనికి సంబంధించిన వివరణను ఇవ్వవలసిందిగా కూడా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట్రామారెడ్డి: అధ్యక్షా, ఈ లా యూనివర్శిటి బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారిని, మంత్రి గారైన శ్రీ ఆర్. చెంగా రెడ్డి గారిని అభినందిస్తున్నాను. ఎందుచేతనంటే లా వృత్తికి ఒక మంచి అభిప్రాయం సంఘంలో లేదు. మా రోజుల్లోగాని, ఇప్పుడు గాని, విద్యలో ఏ సీటు దొరకని వాడు, యం.యస్‌సి, ఇంజనీరింగ్‌లో సీట్లు దొరకని వాళ్లు లా ప్రొఫెషన్‌కు వస్తారనేటటువంటి దురభిప్రాయం వుంది. ఈ లా యూనివర్శిటి ప్రత్యేకంగా పెట్టిన తరువాత అది కూడా నల్సర్ యూనివర్శిటి స్టాండర్డ్‌లో పెట్టినప్పుడు eminent persons, విద్యావేత్తలు, చదువుకున్న వాళ్లు క్రీం ఆఫ్‌ది సొసైటి జాయిన్ అయిన తరువాత, ఈ లా కోర్సుకు ఫ్రీ ఇండిపెండెన్స్ పిరియడ్‌లో ఏదైతే గౌరవం వుండిందో, ఆ గౌరవం వస్తుందని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే, అవునన్నా కాదన్న పోస్ట్ ఇండిపెండెన్స్ పిరియడ్‌లో లా కోర్సుకు వుండాల్సిన గౌరవం లేదు. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారైన, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు, న్యాయ శాఖ మంత్రి, శ్రీ ఆర్. చెంగా రెడ్డి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని నల్సర్ యూనివర్శిటి స్థాయిలో ఈ లా యూనివర్శిటిని ప్రవేశపెట్టడం చాలా సంతోషించదగ్గ విషయం. ఎందుకంటే ఒకసారి కాలేజీకి యూనివర్శిటీకి చాలా తేడా వుంటుంది. యూనివర్శిటి అనగానే దాని స్థాయి పెరుగుతుంది. కాబట్టి స్థాయి పెరిగినప్పుడు అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందుతుందని నేను ఆశిస్తున్నాను. ఒక మాట మళ్లీ మనవి చేసేదేమిదంటే ఇక్కడ ఒక సూచనను ప్రభుత్వం దృష్టికి ఇవ్వదలచుకున్నాను. విశాఖపట్టణం హెడ్‌క్వార్టర్‌గా, కడపలో, నిజామాబాద్ జిల్లాల్లో ఏర్పడేవి constituent కాలేజీలు అని నేను అనుకుంటున్నాను. అంటే వీటికి అఫిలియేటెడ్ కాలేజీలు మళ్లీ లా ప్రొఫెషన్‌లో చూస్తే ఉదాహరణకు విశాఖపట్టణం ఆంధ్ర ప్రాంతానికైతే, ఆంధ్ర ప్రాంతంలోని లా కాలేజీలు దీనికి అఫిలియేటెడ్ అయినట్లు ఇందులో లేదు. కాబట్టి ఒకవేళ అఫిలియేటెడ్ కాలేజీలైతే, ఇంకా యూనివర్శిటీకి స్థాయి ఇంకా పెరుగుతుందని నేను ఆశిస్తున్నాను. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, some of the Colleges must be affiliated to the Universities and Campus Colleges so as to improve their status. దేశంలో కూడా మన రాష్ట్రానికి గౌరవం దక్కుతుందని కూడా నేను

ఆశిస్తున్నాను. ఎందుకంటే ఏ యూనివర్శిటీకి గౌరవం, ఎక్కువ విలువ వుంటుందో, అప్పుడే విద్యార్థులు చాలా మంది కోర్సులో ప్రవేశిస్తారు. శ్రద్ధగా చదువుకుని, లా గ్రాడ్యుయేట్స్ అవుతారు. ఈ లిటిగేషన్స్‌తో ప్రపంచంలోపల ఇప్పుడు లా ప్రొఫెషన్‌కు, లాయర్స్‌కు ప్రాధాన్యం, న్యాయం జరుగుతుంది కాబట్టి, నేను ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ సైన్స్ విద్యార్థిగా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, లా గ్రాడ్యుయేషన్‌కు కూడా విద్యార్థులు అధిక ప్రాధాన్యం చేకూర్చాలని, విద్యా వేత్తలు, చదువుకున్న వాళ్లుగా తయారై, ఈ సంఘంలో గౌరవం సంపాధించి సంఘానికి ఉపయోగపడవలసిందిగా కోరుతున్నాను. ఇంకొక సూచన చేయదలచాను. ఇక్కడ పేజి నెంబరు 65 లో "వైస్ ఛాన్సలర్‌చే నామనిర్దేశితులైన ఇతర విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్లు ఇద్దరు" అని వ్రాసి వుంది. అది, within limits of the State or in the Country అనేది నెంబరు ఒన్. రెండవది ఏమిటంటే వైస్ ఛాన్సలర్‌చే నామనిర్దేశితులైన ఇతర విశ్వ విద్యాలయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్లు అంటే, my personal appeal, it should be approved by the Chancellor but not by the Vice Chancellor.

So, once again I support this Bill and I congratulate the Government for having brought forward such an important Bill before this august House. At the same time I am thankful to the Hon'ble Chairman, for having given me this opportunity to speak on this Bill. I wish all the success for the new University.

శ్రీ పోచిరెడ్డి సుబ్బా రెడ్డి: అధ్యక్షా, ఈ లా యూనివర్శిటి బిల్లుపై గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. మొత్తం మీద ప్రభుత్వాన్ని ఈ బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా నేను అభినందిస్తున్నాను. ఐతే, రెండు మూడు విషయాలను ఇందులో చెప్పదలచాను. వైస్ ఛాన్సలర్ విషయానికొస్తే, న్యాయశాస్త్రంలో మహోన్నతమైన విద్యావేత్త అయి వుండవలెననేటువంటిది, మహోన్నత మైన విద్యా వేత్త అంటే, దానికి అనుభవమా, విద్యార్హతలా అనేది నిర్ధేశిస్తే బాగుంటుంది.

MR.CHAIRMAN: An eminent person in the field of law.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి: అవును దానికి క్వాలిఫికేషన్స్ ఏమిటనేది దయచేసి దీనికి విద్యార్హతలను, అనుభవాన్ని జోడిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. తరువాత రెండవది వయస్సు విషయంలో స్పెసిఫిక్‌గా రౌండ్ చేసి 70 అన్నారు. మరి ప్రభుత్వోద్యోగులు 58 సంవత్సరాలకే పదవీ విరమణ వయస్సు వుంది కాబట్టి మరి వీళ్లకు 70 ఏళ్లంటే అంటే అది సమంజసంగా వుంటుందా అనేది ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. నాకున్న అనుమానాన్ని మిత్రులు ఇది వరకే చెప్పారు. ఈ యూనివర్శిటి పెట్టడానికి రాష్ట్రంలో న్యాయ శాస్త్ర పట్టభద్రుల కొరత అనేది ఒకటి, రెండవది న్యాయ శాస్త్ర పట్టభద్రులు ఎలా వుండాలి అనేది స్పష్టంగా నల్సర్ యూనివర్శిటి ద్వారా అనుభవం పొందిన మనం ఆ విధమైన పద్ధతిలో తీసుకురావడం అనేది, దానికి ప్రారంభమెప్పుడు అనేది ఇందులో స్పష్టంగా వుండాలని, దీంట్లోనే గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాన్నే అకడమిక్ కౌన్సిల్ లో గాని, అడహక్ కౌన్సిల్‌లో గాని, చట్టం చేసే మనం అందులో సభ్యులుగా వుండకపోవడమనేది సరైనది కాదు. అది వుండాలనేది మరో పాయింట్. ఇక్కడ ప్రాంతాల వారిగా పెట్టారు. విశాఖపట్నం హెడ్ యూనివర్శిటిగా, దానికి కడప మరియు నిజామాబాద్ అని పెట్టారు. మనం దాని గురించి ప్రస్తావించకూడదుగాని, తెలంగాణ ప్రాంతానికి ఒకటి, ఆంధ్ర ప్రాంతానికి ఒకటి, రాయలసీమ ప్రాంతానికి ఒకటని మూడు భాగాలుగా విభజించినట్టు మనకనిపిస్తుంది. ఆ ప్రాంతాల వారిగానే సీట్ల కేటాయింపు కూడా వుండాల్సిన అవసరముందని నా అభిప్రాయం. చివరగా ఉద్యోగులుగా వున్న వాళ్లు, లా చేసుకోవడానికి అనువుగా ఉండడం కోసం ఈవినింగ్ కాలేజీల మాదిరిగా ఇందులో చేరుస్తారా, అట్లాసే దూర విద్య ద్వారా లా కోర్సు చదవడానికి అవకాశం కల్పించేవిధంగా ఇందులో చేర్చినట్లైతే బాగుంటుందని నా అభిప్రాయం.

డా.పి.వి.రంగారావు: అధ్యక్షా, విద్యార్థి దశ నుంచి న్యాయ శాస్త్రానికి ఒక విశ్వ విద్యాలయం వుండాలని మేమంతా కన్న కలలు ఈ రోజు వాస్తవ రూపం దాల్చినందుకు ముందుగా మంత్రిగారిని, రాష్ట్రప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. (సభలో చప్పట్లు) రెండు, మూడు చిన్న సూచనలను మాత్రం నేను సభ ముందుంచదలచాను. ఒక విశ్వ విద్యాలయాన్ని మొట్ట మొదటిసారిగా ప్రారంభం చేసినప్పుడు, ముఖ్యంగా ఉపాధ్యక్షుల వారికి సంబంధించిన విషయం. అది వయస్సుకు సంబంధించినదిగా నేను భావిస్తాను ఆదిగా. వీలైనంతవరకు వయస్సు నిబంధన లేకుండా వుంటే బాగుంటుందని అనుకుంటున్నాను. 1993-94 సంవత్సర ప్రాంతంలో తెలుగు విశ్వ విద్యాలయానికి డా. సి.నారాయణ రెడ్డి గారు ఉపాధ్యక్షులుగా వున్నప్పుడు, ఆయన ఇంకో రెండు నెలల్లో పదవీ విరమణ కావింపబడతాడనే కాలంలో 64,65 సంవత్సరాలు నిండబోతున్నాయనేటప్పుడు, విశ్వ విద్యాలయ చట్టానికి అప్పుడు ఒక సవరణ తీసుకురావడం జరిగింది. అదే కాలంలో నేను రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పనిచేశాను. నాకు అప్పుడు ఆ అవకాశం, అదృష్టం కల్గింది. అలాగే సర్ సి.ఆర్.రెడ్డి, డా. రాదాకృష్ణన్ లాంటి వాళ్లు, చాలా గొప్ప వాళ్లు, మా ప్రొఫెసర్ సుబ్బారావు గారు వుండే వారు. ఆయన గురించి గౌరవ మండలి ఛైర్మన్ గారైన, డా. ఎ. చక్రపాణి గారికి కూడా తెలుసు. ప్రొఫెసర్ సుబ్బారావు గారు లా కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ఆయన పదవీ విరమణ తరువాత ఉస్మానియా యూనివర్శిటీ లా కాలేజీకి వచ్చి 32 సంవత్సరాల్లో 32 లా పుస్తకాలను వ్రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎవరు న్యాయ శాస్త్రం చదివిననూ, పాసైననూ ప్రొఫెసర్ సుబ్బారావు గారు వ్రాసినటువంటి లా పుస్తకాలైనటువంటి లా ఆఫ్ కాంట్రాక్ట్సుగాని, లా ఆఫ్ టార్ట్స్ గాని చదువకుండా వుండనటువంటి విద్యార్థులు న్యాయ శాస్త్రమందు ఎవరూ వుండరు. ఏ విద్యార్థి అయిననూ ఇవి చదువకుండా వుండరు. అంత గొప్పగా వారు లా పుస్తకాలను వ్రాశారు. గొప్ప అనుభవమున్న వ్యక్తి ప్రొఫెసర్ సుబ్బారావు గారు.

సా. 5.20

అందువల్ల ఈ 65 వయసు అన్నదానిని 70 అని మార్చకుండా, అలా మార్పులు చేర్పులూ లేకుండా వుంటేనే బాగుంటుంది. దీనిని అలాగే వుంచి, ఛాన్సలర్ విజ్ఞతకు, ప్రభుత్వ విజ్ఞతకు వదలిపెడితే బాగుంటుందని నా అభిప్రాయం.

మరొక చిన్న సలహా. మీరిచ్చిన చిన్న పుస్తకం గెజిట్‌లో ఎక్కడా అంతర్జాతీయ సెమినార్‌లో ఉపయోగిస్తామని రాయలేదు. రాయనంత మాత్రాన నిబంధన లేకుండా వుంటే అది అడ్డు వస్తుందేమో. ఆ అడ్డు తొలగించాలంటే, జాతీయ స్థాయితో బాటు అంతర్జాతీయ స్థాయి సెమినార్ కూడా నిర్వహిస్తే బాగుంటుందని, ఇది మీరు పొందుపరిస్తే బాగుంటుందని నా సూచన.

చిన్న సూచన. నేను ఇంతకు ముందు ఉస్మానియా యూనివర్సిటిలో 6 సంవత్సరాలు సెనేట్ మెంబరుగా ఉన్నాను. ఆ అనుభవంతో చెప్పదలచుకున్నాను. మా రాఘవాచారి గారు మెంబరుగా వుండేవారు. వారు సెనేట్ మెంబరుగా కాకుండా 18 సంవత్సరాలు సిండికేట్ మెంబరుగా వున్నారు. ఆయన ఉపాధ్యాయ నాయకుడు. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా వుంటారు. వారి అనుభవాన్ని విశ్వవిద్యాలయ స్థాయిలో ఉపయోగించుకుంటే బాగుంటుంది.

ఈ అవకాశాన్నిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

SRI B. KAMALAKER RAO: Mr. Chairman, Sir, while appreciating the laudable objectives of this Bill, I support this Bill which is brought forward by the Government and in

this connection I would like to seek a couple of clarifications where I thought that there is some ambiguity.

Sir, there is ambiguity which is related to the in-take of the students when these three centers are proposed under the University as the branches of this University. The in-take of these three campuses is 80 nos. in each campus. But while having independent University with two campuses elsewhere from Vishakapatnam being the headquarters, there is no specific number of in-takes which is mentioned here. Therefore, I would like to know from the Government as to how many students will be taken in each campus. This is one aspect of the ambiguity.

Sir, the other is related to the percentage of the locals, non-locals and students from outside the state. The Government has stated that 85% of the students will be taken-up from the local quota and 15% of them will be taken-up from the non-local quota. First of all, I would like to know the definition of the locals and non-locals because it should not become tomorrow a contentious issue as to who are the locals and non-locals. For example, for Nizamabad Center who are the locals and non-locals? Of course, there is no doubt that the 10% of the seats will be ear-marked for the students of outside the state. Coming to the 10% of the quota to the students of outside the state, if we talk in terms of the percentage, we take it as 100 Nos. and keeping the same quantum, we take the percentage. Out of 100 seats, 85% of them from local and 15% from non-local which comes to 100 seats in total, but where from the 10% seats would come? This is another aspect of the ambiguity which I would like the Government to clarify.

While concluding my speech, I would like to mention that from all section of this august House, irrespective of party affiliations on the Floor of the House, there is a wide-spread and whole-hearted support and demand for accommodating the Legislators in the Executives and the Senates. Therefore, I request the Government kindly to honor the sentiments expressed by the Hon'ble Members of this House. Hence, I request the Government to come forward with a suitable amendment in this regard.

I thank the Hon'ble Chairman for having given me this opportunity to say a few words over this Bill and while supporting this Bill, I also request all the Hon'ble Members of this House to unanimously support it.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, విశాఖపట్నం ప్రధాన కార్యస్థానంగా నిజామాబాదు మరియు కడపలలో క్యాంపస్‌లు నెలకొల్పుతూ ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయం పేరుతో విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టడం వల్ల ప్రభుత్వానికి అన్ని రంగాలలో చిత్తశుద్ధి వుందనే విషయాన్ని ఈ బిల్లు ప్రతిబింబింపజేస్తోంది. చాలా సందర్భాలలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని మనం అంటూవుంటాం. చట్టం ఆ విధంగా తన పని తాను చేసుకుపోవడానికి కావలసిన నిష్ణాతులైన న్యాయవాదులు ఉన్నపుడే, చట్టం నాలుగు కాళ్లతో సమంగా నడుస్తూ సమాజాన్ని ముందుకు నడిపించడానికి అవకాశం ఉంటుంది. అటువంటి అవకాశాన్ని ఈ 3 ప్రాంతాలలో క్యాంపస్‌లను నెలకొల్పడం ద్వారా, స్థానిక విద్యార్థులకు 85 శాతం సీట్లు అందించడం ద్వారా, నిష్ణాతులుగా న్యాయం మీద అవగాహన ఉన్న వ్యక్తులుగా తయారు చేయడం ద్వారా ఈ సమాజానికి మంచి సంకేతాలు ఇవ్వడానికి చక్కని అవకాశం వస్తుంది. ఈ 'లా ' అనేది అందరికీ తెలియాల్సిన అవసరం ఉంది. ఆ రకంగా చేయాలంటే ఇటువంటి యూనివర్సిటీస్ అన్ని ఏరియాస్‌లో ఉండటం వల్ల లా గురించి డిస్కషన్స్ ద్వారా, లా లో చేరకపోయినా, లా లో ఉండే మెళకువలు తెలుసుకునే అవకాశం ఈ యూనివర్సిటీస్ స్థాపించడం ద్వారా అవకాశం ఉంటుంది. ఎప్పుడైతే లా గురించి అవగాహన వుంటుందో తప్పులు జరగడానికి కూడా అవకాశం తక్కువ ఉంటుంది. తద్వారా ఈ సమాజంలో మంచి పౌరులుగా తయారవ్వడానికి, మంచి కార్యక్రమాలు చేయడానికి అదెంతో దోహదపడుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అయితే న్యాయస్థానాలలో ఎక్కువ కేసులు ఉంటున్నాయని అంటే, ప్రజలలో న్యాయస్థానం ద్వారా తమకు న్యాయం జరుగుతుందని తెలుసుకోబట్టే ఎక్కువ కేసులు ఉంటున్నాయి. అయితే న్యాయ వ్యవస్థలో బెంచీలు తక్కువ ఉండటం వల్ల, న్యాయం జరగకుండానే కాలయాపన జరుగుతోందని అంటున్నారు. ఇది చాలా బాధాకరం . కాబట్టి ఇటువంటి యూనివర్శిటీలు పెట్టడం ద్వారా, నిష్ణాతులైన న్యాయవాదులను తయారు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో అటువంటి దురవస్థ నుంచి బయటపడి, న్యాయం కోరిన వెంటనే తక్షణమే న్యాయం దొరికేటట్టుగా న్యాయస్థానాలలో ఆలస్యం తగ్గించడానికి అవకాశం వుంటుంది. ఈ రకంగా బిల్లు పెట్టడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి, వారికి సహకరించినటువంటి న్యాయ శాఖ మంత్రి గారికి, అధికారులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నా నియోజక వర్గం విశాఖపట్నంలో గల యూనివర్శిటీ చాలా చరిత్ర కలిగిన యూనివర్శిటీ. అక్కడ ఆంధ్ర న్యాయ విశ్వ విద్యాలయం పేరిట యూనివర్సిటీ పెట్టడం అనే దానిని అభినందిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన న్యాయ శాస్త్రంలో మంచి పట్టభద్రులను తయారు చేయాలనే సత్సంకల్పంతో నల్సార్ తరహాలో వుండే విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేయడానికి పూనుకున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను. ప్రత్యేకంగా, గతంలో మనం ఎన్ని చట్టాలు చేసినా కూడా న్యాయ శాస్త్రంలో మంచి నిపుణులు లేకపోవడం మూలంగా కోర్టులో చట్టాలన్నీ కొట్టివేయబడుతున్నాయి. దీనిలో మాకు కొంత అనుభవం వుంది. సుమారు 10 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి చట్టాలు 3 చేయడం జరిగింది. ఆ మూడు చట్టాలూ కూడా కోర్టులో నిలవ లేకపోయాయి. అందువల్ల మాకు కడుపు కాలుతున్నది. కాబట్టి, ఇప్పటికైనా గాని రాష్ట్ర ప్రభుత్వం మంచి నిపుణులను తయారు చేయడానికి ఇటువంటి విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం మంచిది. ఇదివరకే నల్సార్ విశ్వ విద్యాలయంలో మంచి నిపుణులు వున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం తప్పని సరిగా కనీసం న్యాయ శాస్త్రం శాఖలో అయినా, నిపుణులైనటువంటి వారిని నియమించి చట్ట రూపకల్పనలో మాత్రం మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఈ సందర్భంగా న్యాయశాఖా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

పెద్దలందరూ కూడా తెలియజేశారు, యూనివర్సిటీలలో భవిష్యత్తులో ఎమ్మెల్సీలకు స్థానం కల్పించాలని ఎన్ని సార్లు కోరినప్పటికీ, ఈ సారి కూడా అటువంటి అవకాశం రాలేదు. ఎందుకు అలాంటి అభిప్రాయం వుందో మంత్రి గారు తెలియజేయాలి. ఏ యూనివర్శిటీలో గాని గతంలో కూడా ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు అవకాశం వుంటూ వుండేది. కాని ఇప్పుడు మాత్రం ఆ అవకాశం లేకుండా వుంది. సాధారణమైన సభ్యులకు కూడా అక్కడ అవకాశం కల్పిస్తున్నారు. ఎమ్మెల్సీలకు మాత్రం అవకాశం కల్పించడం లేదు. కాబట్టి వారి వారి నియోజక వర్గాలలో వుండేటువంటి విశ్వ విద్యాలయాలలో, న్యాయ విశ్వ విద్యాలయంలో కూడా ఎమ్మెల్సీలకు అవకాశం ఇచ్చే విధంగా బిల్లుకు సవరణ తీసుకురావలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 5.30

శ్రీ ఎన్. రాజలింగం : అధ్యక్షా, తమరు న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేశారు. కనుక తల పండిన పరిస్థితులను, సమాజాన్ని అవగాహన చేసుకొన్న వ్యక్తి మీరు, నాకు ఉన్న మిడి మిడి జ్ఞానంతో ,ఈ బిల్ గురించి నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి అవకాశం ఇచ్చినందు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చట్టానికి చెవులు ఉన్నాయి కానీ కళ్లు లేవని గ్రామీణ ప్రాంతాల్లో ఒక సామెత చెపుతారు. కోర్టు విన్న దాన్ని మాత్రమే పరిగణలో తీసుకొని శిక్షలు వేస్తుంది. విదేశీ యులు మన దేశానికి వచ్చి, వారి సామ్రాజ్యాన్ని సుస్థిరం చేసుకోడానికి, విస్తరింపజేసుకోడానికి ఈ చట్టాలను ఆనాడు తీసుకు వచ్చారు. ఈస్ట్ ఇండియా కంపెనీని, భారత దేశంలో వారు ఏర్పాటు చేసి, దీని ద్వారా రాజుల మధ్య, సంస్థానాల మధ్య తగాదాలు పెట్టి సమస్యలు సృష్టించి, న్యాయాన్ని, తమ్మిని బమ్మి, బమ్మిని తమ్మి చేసి యావత్ భారతదేశాన్ని వారు కైవసం చేసుకొనే విధంగా ఆనాడు చట్టాలు చేశారు. మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 60 సంవత్సరాలకు పైగా అయింది. ఆనాటి మన నలందా విశ్వవిద్యాలయంలో ఈ చట్టం లేదు. బనారస్ విశ్వ విద్యాలయంలో ఈ బూటకు చట్టాలు లేవు. మన స్వతంత్ర భారతదేశంలో మన సంస్కృతిని సాంప్రదాయాలను, పరిరక్షించుకోడానికి మన కవి పుంగవులు తదితరుల ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు, సమస్యలను పరిష్కరించుకొనే పరిస్థితి మనకు ఉండేది. కానీ అది లేకుండా, తమ్మిని బమ్మి, బమ్మిని తమ్మి చేసే విధంగా, న్యాయాన్యాయాలు పాటించక, ఎవడు మాట కారి ఉంటే ,వాడి మాటే చెల్లేట్లు, మనపై మనకు ఏహ్య భావం కల్గించే విధంగా, ఆత్మహత్య సాదృశ్యమైన విధంగా, మన చట్టాలను మనం చేసు కొనే స్థితి ఏర్పడుతోంది. మన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు కొట్టుకు పోతున్నాయి. 1999 నుండి 2004 వరకు శాసనసభలో సభ్యునిగా ఉన్నాను. చేనేత విషయం పరిశీలించినప్పుడు, అంతర్జాతీయంగా ఉండే ట్రిటీపర్స్ తెచ్చిన లా అక్కడ లేదు. వారి దేశకాల పరిస్థితులకు అనుగుణంగానే చట్టాలు ఉన్నట్లు నాకు ద్యోతకమైంది. రష్యాలో కూడా వారి దేశ పరిస్థితులను అనుగుణంగానే చట్టాలు చేసుకొన్నట్లు నాగేశ్వరరావు గారి ద్వారా తెలుసుకొన్నాను. అంత ర్జాతీయంగా, ప్రపంచాన్ని దోపిడీ చేసి, సామ్రాజ్య విస్తరణ అభిమతంతో తీసుకువచ్చిన చట్టాలు నేడు లేవు. కనుక మన ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను నిలపాలంటే, మీరు నిష్ణాతులైన, మహోన్నతమైన వ్యక్తులు కనుక ఈ పరిస్థి తుల్లో విశ్వవిద్యాలయ స్థాయిలోనైనా మన సాంప్రదాయాలకు, సంస్కృతికి ఆచార వ్యవహారాలకు న్యాయం జరిగేట్లు, తప్పుని తప్పుగా ఒప్పుని ఒప్పుగా గుర్తించేట్లు చూడాలి. నైతిక విలువలకు విలువ లేని పరిస్థితి ఏర్పడింది. పాపకూ పాలు చేసే వాడు కూడా పాలిటిక్స్ అంటున్నాడు. పాలిటిక్స్ అంటే part and parcel of the చట్టమే. కనుక అభాసు పాలై అవహేళన అయ్యే స్థితి మన దేశంలో ఏర్పడుతోంది. కనుక, ఈ విశ్వ విద్యాలయ స్థాయిలో భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకొని చట్టాలను చేస్తే, మరికొన్ని రోజులైనా మన దేశంలో, మన సంస్కృతి సాంప్రదా యాలు, న్యాయాన్యాయాల స్థితి ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ బిల్‌ని నేను సమర్థిస్తున్నాను. 1981వ సంవత్స రంలో నేను సమితి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు న్యాయ సలహా అనే ఒక మీటింగ్‌కి వెళ్లాను. ఆనాడు ఉన్న హైకోర్టు జడ్జీ, సెషన్స్ కోర్టు జడ్జిలు పాల్గొన్నారు. ఆనాడు ఆ సమావేశంలో కూడా నా అభిప్రాయంగా నేను చెప్పాను. భారతదేశ

సంస్కృతి సాంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా చట్టాలను తయారు చేయాలి. క్రమ క్రమంగా చట్టాల్లో మార్పులు తీసుకురావాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అధ్యక్షా, 13 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చాలా సంతోషం. ఆంధ్ర ప్రదేశ్ లా యూనివర్శిటీని ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం పట్ల సభ్యులంతా హర్షాన్ని వ్యక్తం చేసినందుకు వారికి నా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రఘునాథరెడ్డి గారు మాట్లాడుతూ, దీనికి సైట్స్ ఎర్పాటు చేశారా? ఫైనాన్షియల్ శ్యాంక్షన్స్ ఇచ్చారా అని అడిగారు. ఇప్పటికే విశాఖపట్టణం 50 ఎకరాలు, అదే విధంగా కడపలో, నిజామాబాద్‌లో 50 ఎకరాల భూమిని సెలక్ట్ చేయడం జరిగింది. ఒక్కో లా కాలేజీకి రూ. 60 కోట్లు డబ్బుని ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రొవిజన్‌గా పెట్టడం జరిగింది. నల్సర్ యూనివర్శిటీలో ఉన్న మాదిరిగానే 85,15,10 Extra seats Outside the State ఇతర రాష్ట్రాల వారికి పెట్టారు. మిగతా యూనివర్శిటీల్లో ఇదే విధంగా పెట్టడం జరిగింది. దాన్ని చూసే ఇక్కడా అదే విధంగా పెట్టడం జరిగింది. చాలా సలహాలను సభ్యులు చెప్పారు. లెజిస్లేటర్స్‌కి కూడా అవకాశాలు కల్పించమని అన్నారు. దీన్ని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. ఈ యాక్ట్‌లో ఇన్‌వెస్ట్ మెంట్ విషయం కన్‌సల్టెంట్స్ కోసం పొందుపరిచారా అని శ్రీనివాసులు గారు అడగడం జరిగింది. ఇది యూనివర్శిటి ఫైనాన్షియల్ పొజిషన్‌కి సంబంధించిందే కానీ వేరే కాదని తెలియజేస్తున్నాను. సభ్యుల సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలను పరిశీలించి, దీనికి మంచి రూపాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అన్ని యూనివర్శిటీల్లో రిజర్వేషన్స్ ఏవిధంగా అయితే ఉన్నాయో, అదే విధంగా లా యూనివర్శిటిల్లో కూడా రిజర్వేషన్స్ ఉంటాయి. ఈచ్ సెంటర్‌కి 80 మంది విశాఖపట్టణం, కడప మరియు నిజామాబాద్‌లో ఉంటారని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: the question is:

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: Now, I shall put the Clauses to vote.

**CLAUSES 2 to 49, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: The question is:

"The motion was adopted and Clauses 2 to 49, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

"That Clauses 2 to 49, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI R.CHENGA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2008 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

సా.5.40

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, బిల్లు పాసైనటువంటి సందర్భంగా హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిష్టరు గారికి ఒక చిన్న సబ్మిషన్ అండీ. ఎందుకంటే ఇప్పుడే హిందీ సాహిత్య అకాడమీ ఛైర్మన్ అయినటువంటి పద్మశ్రీ లక్ష్మీ ప్రసాద్ గారు ఒక విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. అది తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. విశ్వ విద్యాలయం అన్నది నన్నయ విశ్వవిద్యాలయం, రాయలసీమ విశ్వ విద్యాలయం, తెలంగాణా విశ్వ విద్యాలయం మూడింటికీ ఒకే పర్యాయం ఆర్డరు ఇచ్చారు. అయితే, రాజమండ్రిలో వున్నటువంటి నన్నయ విశ్వ విద్యాలయంలో తెలుగు శాఖ ఇంతవ రకూ పెట్టలేదు. అది మనమందరం కూడా విచారించవలసిన విషయం. ఎందుచేతనంటే సి.ఆర్. రెడ్డి గారు అక్కడ మొట్టమొదట ఆంధ్ర విశ్వ విద్యాలయం పెట్టినప్పుడు తెలుగు, హిస్టరీ రెండు సబ్జెక్టుతో అక్కడ విశ్వ విద్యాలయం ప్రారంభించడం జరిగింది. 'భారతం వెలసింది రాజమహేంద్ర వరంలో, భాగవతం వెలసింది ఏకశిలా నగరంలో,' అని ఆ నాడు ఎన్‌టి రామారావు గారు చెప్పడం జరిగింది. ఎ.వి. సత్యనారాయణ శాస్త్రి గారు ' ఆగినదల్లా నన్నయ ఘంటము కాదు, గాంగ నిర్ఝర గౌతమీ ప్రవాహ వేగమే గాని' అని అన్నారు. అటువంటి ప్రాధాన్యత గలినటువంటి నన్నయ పేరుతో విశ్వవిద్యాలయం పెట్టడం చాలా హర్షించదగ్గది. అటువంటి పేరుతో వున్న విశ్వ విద్యాలయంలో తప్పనిసరిగా తెలుగు శాఖను ఈ సంవత్సరం నుంచి ప్రారంభించ వలసిందిగా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం . తెలుగు ప్రేమికు లందరూ కూడా కోరుకునే విషయం. ఈ లోపాన్ని వెంటనే సవరించేందుకు హామీ ఇవ్వవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను సార్. పరిశీలించడం కాదండీ.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి : తెలుగు ప్రాధాన్యత మాకు కూడా తెలుసు. తప్పక పరిశీలిస్తాము. తప్పక ఈ విష యమ్మై ఏ విధంగా చేయాలో ఆలోచన చేయాలి కదా. ఆ విధంగా ఆలోచన చేసి చేయడం జరుగుతుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే,

(అంతరాయం)

**GOVERNMENT BILLS**

MR.CHAIRMAN: There are three bills, Bill No. 27, 28 and 30. Now, the Minister will move the bills motion.

**2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాలు (సవరణ) బిల్లు.**

**(శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI KONERU RANGA RAO (MINISTER FOR MUNICIPAL ADMINSTRATION) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill 2008, be taken into consideration.

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill 2008, be taken into consideration".

MR. CHAIRMAN: Motion moved.

2008, ఆంధ్రప్రదేశ్ నగరాభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు
(శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Metropolitan Development Authority (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved.

**2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక ట్రాము మార్గాలు (నిర్మాణం, నడుపుట, నిర్వహణ) బిల్లు.**
**(శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI KONERU RANGA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Tram Ways (Construction, operation and Maintenance) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now dalient features of the bills.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, ఈ బిల్లుల యొక్క ఉద్దేశ్యాలు. ప్రభుత్వం ఇంతకు ముందు పూర్వపు హైదరాబాదు కార్పొరేషన్‌కు మరియు హైదరాబాద్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారటీల ఏరియాలకు సంబంధించిన జీవో ఎమ్ఎస్ నెంబర్. 86 ఎమ్ఎయుడి( ఎమ్.నెం .1 ) శాఖ 3-3-2006 లో హైదరాబాద్ రివైజ్డ్ బిల్డింగ్ రూల్స్ 2006 ను జారీ చేసింది. ఆ తర్వాత రూల్సును విశాఖపట్నం, విజయవాడ , గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్స్‌కు, వుడా విశాఖపట్నం మరియు విజిటియు, యుడిఎ విజయవాడ ఏరియాలకు జీవో ఎమ్ఎస్. నెం . 678 ఎమ్ఎయుడి (ఎమ్.1 ) శాఖ 6-9-2007 తర్వాత వర్తింపజేయడమయింది. ఆ తదుపరి ఈ రూల్సును వరంగల్ మరియు తిరుపతి అర్బన్ డెవలెప్‌మెంట్ అథారటీలకు మిగతా అన్ని మునిసిపల్ కార్పొరేషన్సుకు జీవో ఎమ్ఎస్ నెం . 302, 15-4-2008 ద్వారా వర్తింపజేయడం అయింది. ఇప్పుడు సదరు రూల్సును రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు వర్తింపజేయాలనే ప్రాతిపదికపై, డ్రాఫ్ట్ రూల్సుకు సంబంధించిన నోటిఫికేషన్, ఈ బిల్డింగు రూల్సుపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధించిన వ్యక్తులు లేదా సంస్థల నుండి అభ్యంతరాలు లేదా సలహాలను 15 రోజులలోగా ఇవ్వాలని కోరుతూ తేదీ 10-12-2007 న ఆంధ్ర ప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించడం జరిగింది. ఈ విషయంలో వచ్చిన అభ్యంతరాలను, మరియు సలహాలను దృష్టిలో వుంచుకుని ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ డెవలెప్‌మెంట్ కంట్రోల్ రూల్స్, 2008 తర్వాత తయారు చేయడం అయింది. ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీస్ చట్టంలోని సెక్షన్ 326 కింద ఈ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ డెవలెప్‌మెంట్ కంట్రోల్ రూల్స్, 2008ని జారీ చేస్తున్నందున సదరు చట్టంలోని సెక్షన్ 250 ను మరియు షెడ్యూలు 3 ను తీసి వేయాల్సిన అవసరం ఏర్పడింది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ చట్టం 1965 ను సవరించుటకు ప్రతిపాదించడం అయినది. ఈ సవరణ పూర్తి అయిన పిదప ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ డెవలెప్‌మెంట్ కంట్రోల్ రూల్స్ 2008 జారీ చేయడమైనది. పై నిర్ణయం వెంటనే తీసుకోవలసిందిగా నిర్ణయించినందున అప్పటికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ, శాసన పరిషత్తు సెషన్సులో లేనందున ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ ఎమెండ్‌మెంట్ ఆర్డినెన్సు 2008 ని గవర్నరు గారిచే 14-8-2008 న జారీ చేశారు. ఆ ఆరినెన్సు స్థానే ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది అధ్యక్షా. గౌరవ సభ్యులను ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాం .

ఇది అన్ని ప్రాంతాల అభివృద్ధికి సంబంధించినటువంటిది. ఇప్పుడు వున్నటువంటి చట్టం కాకుండా అన్ని మునిసపాలిటీలకూ వర్తించే విధంగా ఈ బిల్లును ఈ నాడు తీసుకు రావడం జరిగింది. ఈ బిల్లును గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా నేను కోరుతున్నాను.

తర్వాత బిల్ నెం . 28 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ డెవలెప్మెంట్ కంట్రోల్ రూల్స్, మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారటీ యాక్ట్ 2008 , ఎపి యాక్ట్ నెం . 8 ఆఫ్ 2008 లోని సెక్షన్ నాలుగు లోని సబ్ సెక్షన్ 3 యొక్క క్లాజు 22 ప్రకారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవెలప్ మెంట్ అథారటీ, మెట్రోపాలిటన్ కమీషనర్గా స్పెషల్ చీఫ్ సెక్రటరీ లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ కేడర్ గల వారిని నియమించాలి. అయితే, సెక్రటేరియట్లోని డిపార్ట్మెంట్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా సెక్రటరీ శాఖాధిపతిగా వుంటున్నారు. అందువల్ల సెక్రటరీ టు గవర్నమెంట్ స్థాయి అధికారిని మెట్రోపాలిటన్ కమీషనర్గా నియమించుటకు హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవలెప్మెంట్ అథారటీ యాక్టు 2008 అందలి సెక్షన్ 4 సబ్ సెక్షన్ 3 యొక్క క్లాజు 22 ను సవరించవలసి వుంది. తదనుసారంగా, హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవెలప్మెంట్ అథారటీ యాక్టు 2008 అందలి సెక్షన్ 4 సబ్ సెక్షన్ 3 యొక్క క్లాజు 22 ను సవరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ సమయంలో శాసన సభ, శాసన పరిషత్తు సెషన్సులో లేనందున హైదరాబాదు మెట్రోపాలిటన్ డెవెలప్మెంట్ అథారటీ డెవలెప్మెంట్ ఎమెండ్మెంట్ ఆర్డినెన్సు 2008 ఎపి ఆర్డినెన్సు నెంబర్ 11 ఆఫ్ 2008 ని రాష్ట్ర గవర్నరు గారు 16-8-2008 న జారీ చేశారు. సదరు ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, హైదరాబాదు మెట్రోపాలిటన్ అథారటీని ఏర్పాటు చేయడం వల్ల దానిలో వున్నది, గతంలో వున్న ఈ అథారటీకి, ఈ మెట్రోపాలిటన్కి ప్రిన్సిపల్ సెక్రటరీ లేదా స్పెషల్ సెక్రటరీ వుండాలని , దీనికి కమీషనరుగా వుండాలని ఒక క్లాజు వుంది. ఇప్పుడు సెక్రటేరియట్లో సెక్రటరీ కూడా అధికారిగా వుండటానికి డిపార్ట్మెంట్లో అవకాశాలు వున్నాయి.

రెండవది ప్రత్యేకంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీలకోసం మనం చూస్తే అసెంబ్లీలో కొన్ని లేకపోవచ్చు. అయితే కంపల్సరీగా సెక్రటరీని మనం పెట్టం .

సా. 5.50

కాని దీనికి ఒక సౌలభ్యం కోసం, అవకాశం వస్తే, పరిస్థితులను బట్టి, సెక్రటరీ కూడా కమీషనర్గా పని చేయడానికి అవకాశం కలిగించాలనే ఉద్దేశంతో, దీనిని మార్చినాము తప్ప, అంతకంటే, దీనివల్ల ఏవిధమైన పెద్ద ఆలోచన లేదు. ఇది కూడా చిన్న బిల్లు దీనిని కూడా ఆలోచించి, పరిపాలనలో ఆ విధమైన సౌలభ్యం కలిగించడానికి గౌరవ సభ్యులు ఈ బిల్లును కూడా ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

మూడవ బిల్లు, హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాలలో ట్రాఫిక్ పరిస్థితిని మెరుగుపరచడం కొరకు వివిధ రవాణా వ్యవస్థలను మరియు సమగ్ర వ్యూహాలను అధ్యయనం చేయుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసింది. సదరు కమిటీ సిఫార్సుల ఆధారంగా హైదరాబాదు మరియు సికింద్రాబాద్ జంటనగరాలలో BOT అంటే Build Operate and Transfer ప్రాతిపధికన Mass Rapid Transit System MRTS అనే ఒక ప్రాజెక్ట్ను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. తదనుసారంగా, మెట్రో రైల్ ప్రాజెక్ట్ను అమలుచేసేందుకు Hyderabad Metro Rail Limited అనే ఒక ప్రత్యేక సంస్థను ప్రభుత్వం నెలకొల్పింది.

హైదరాబాద్ మెట్రో రైల్ నియంత్రణా విధానాన్ని రూపొందించుట కొరకు, మరియు అవసరమైనప్పుడు రాష్ట్రంలోని ఇతర పట్టణ, స్థానిక సంస్థలలో ఈ తరహా ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయుటకు, ఒక యాక్ట్‌ను రూపొందించుటకు ప్రతిపాధించడమైనది. ఈ బిల్లులో ఎదైనా మునిసిపల్ ఏరియా కొరకు ట్రామ్ వే వ్యవస్థను అభివృద్ధి చేయుటకు, నిర్మించుటకు, యాజమాన్యం చేయుటకు, నడిపించుటకు మరియు నిర్వహించుటకు, Develop, Construct, Manage, Operate and Maintenance కన్‌సెషనల్ రాయితీ ఇచ్చుటకు, ప్రైయివేటు పార్ట్‌నర్‌తో గాని కార్పోరేట్ బాడీలతో గాని, ఒప్పందం కుదుర్చుకొనుటకు నిబంధనలు రూపొందించుటకు వీలుకలుగుతుంది. ట్రామ్ వే సిస్టమ్‌ను నడుపుటకు, ట్రామ్ వే ఆపరేటర్ పేరు పై సమీకరించిన భూమిని లీజుకిచ్చుటకు మరియు లైసెన్స్ మంజూరు చేయుటకు నిబంధనలు రూపొందించుటకు వీలు కలుగుతుంది.

మరియు నిర్ధిష్టపరచిన నిబంధనల ప్రకారం, విధులు నిర్వహించేందుకు, సేఫ్టీ కమీషనర్‌ను నియమించుటకు మరియు శాసన మండలి, శాసన సభలలో ఉంచుటకు గత ఆర్థిక సంవత్సరం యొక్క కార్యాకలాపాల పూర్తి వివరాలతో సేఫ్టీ కమీషనర్‌చే వార్షిక నివేధికలు తయారుచేసేందుకు, కావలసిన నిబంధనలను రూపొందించుటకు వీలుకలుగుతుంది. రూపొందించిన పార్ములా మరియు ప్రయాణ చార్జీల పట్టికను అనుసరించి, నిర్ధష్టపరచిన పరిమితులకు మించకుండా ప్రయాణ చార్జీలను ట్రామ్ వే ఆపరేటర్ వసూలు చేయుటకు, నిబంధనలు రూపొందించుటకు వీలుకలుగుతుంది. ప్రమాదాలు సంభవించినట్లయతే, అట్టి ప్రమాదాలకు నష్టపరిహారం క్లెయింల విషయంలో న్యాయ నిర్ణయం చేయుటకు క్లెయింను క మీషనర్‌ను నియమించుటకై, నిబంధనలు రూపొందించటకు వీలుకలుగుతుంది. ట్రామ్ వే వ్యవస్థలో ఎవరైనా అపరాధములకు పాల్పడితే, అట్టి అపరాధములకు జరిమానాలు విధంచుటకు ఆర్డినెన్స్‌లో ఉంది. ట్రామ్ వే సిస్టంలో భద్రతా సిబ్బంది నియామకం కొరకు నిబంధనలు చేయడమైనది. రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సెషన్స్‌లో లేనందున పై నిర్ణయమును వెంటనే చేయాలని నిర్ణయించినందున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గవర్నర్ గారిచే ఒక ఆర్డినెన్స్‌ను జారీచేయించడం జరిగింది. ఇప్పుడు ఆ ఆర్డినెన్స్‌ను బిల్లు రూపంలో గౌరవ సభ్యుల ఆమోదం పొంది, దానిని చట్టాన్ని చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లు తేవడమైంది. ఇది ప్రజాహితమైనది, భారత దేశంలో కొన్ని పట్టణాలలో ఈ కార్యక్రమం ఉంది. మన హైదరాబాద్ పట్టణం కూడా మహానగరంగా పెరుగుతుంది గనుక, ఈ మహానగరంగా పెరుగుతున్న పట్టణంలో కూడా ట్రామ్ వే అనే ఒక సిస్టాన్ని పెట్టి, ఇటు ఈ పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యను మరియు పొల్యూషన్ అనే ఈ రెండు పెద్ద సమస్యలను, మనం తొలగించుకోవాలనే ఉద్దేశంతోనే, దీని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా బాధ్యత తీసుకొని, కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి గాని, కేంద్రం నుండి గ్రాంట్స్ తీసుకురావడానికి గాని, అన్ని విషయాలలో బాధ్యత తీసుకొని, ఇది ఒక ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌గా ఇక్కడ అమలు జరపాలనే ఉద్దేశంతో వారు చర్యలు తీసుకున్నారు. ఇదిగో కార్య రూపంలోకి వచ్చింది, దీనిని తొందరలోనే అమలు జరపడానికి కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది మహా నగరానికి చాలా అనుకూలంగా ఉండే బిల్లు గనుక, మనం అనేకమైన చర్యలు తీసుకోవడానకి అవకాశం ఏర్పడుతుంది గనుక, గౌరవ సభ్యులందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదించాలని తమరి ద్వారా నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

SRI B.KAMALAKER RAO: Sir, I stand to support these 3 bills; particularly the Mass Transport System. Coming to Bill L.C. 27 which is related to the Building Rules, while appreciating the aims and objects of the Bill, I would like to give some suggestions, through you, to the Minister.

శ్రీ బి.చెంగల్రాయుడుః అధ్యక్షా, సభ్యులు శ్రీ బి.కమలాకర్ రావుగారు తెలుగులో బాగా మాట్లాడుతారు, తెలుగులో మాట్లాడమని చెప్పండి సార్.

మిస్టర్ ఛైర్మన్‌: సభ్యులు శ్రీ బి.కమలాకర్ రావుగారు ఇంగ్లీషు మరియు తెలుగు భాషలలో కూడా బాగా మాట్లాడగలరు.

శ్రీ బి.కమలాకర్ రావు: అధ్యక్షా, అయితే, తెలుగులో మాట్లాడతాను. బిల్డింగ్ రూల్స్ సంబంధించి తీసుకువచ్చిన సవరణ హర్షదాయకమైనదే, కాని దాంట్లో కొంత మార్పు చేస్తే బాగుంటుదేమోనని నా అభిప్రాయం. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా, చిన్న రోడ్లలో కూడా పెద్ద అంతస్థులకు పర్మిషన్స్ ఇచ్చే ప్రక్రియ ఇదివరకు కూడా ఉన్నది కాబట్టి, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని, చిన్న రోడ్ల ప్రక్కన పెద్ద పర్మిషన్స్ ఇవ్వకూడదనే ఆలోచన మంచి ఆలోచన, దానికనుగుణంగా ఈ సవరణ తీసుకువచ్చారు, ఇది హర్షించతగిన విషయమే. అలాగే ఇదివరకు మెట్రోపాలిటన్లకు, జిల్లాలలో ఉన్న మునిసిపాలిటీలకు కలిపి ఒకే రూల్స్ ఉండేవి. ఇప్పుడు దానిని మార్చి మెట్రోపాలిటన్లకు వేరే రూల్స్, మునిసిపాలిటీలకు వేరే రూల్స్ చేశారు, అది కూడా హర్షించతగ్గ విషయం. ఎందుకంటే, జనాభాను బటి, ఇక్కడా రూల్స్ రెగ్యులేషన్స్ వేరే ఉండాలి, అక్కడ రూల్స్ రెగ్యులేషన్స్ వేరే ఉండాలి.

ఈ హైదరాబాద్‌లో పెద్ద రోడ్లలో చిన్న కంప్లెక్స్‌లకు కొన్ని కండీషన్స్ పెట్టారు, దాంట్లో ఏమిటంటే, నాలుగు అంతస్థులే కట్టాలని, ఉదాహరణకు 40 ఫీట్స్ రోడ్డులో 500 గజాలు ఉంటే, దానిలో మూడు లేక నాలుగు అంతస్థులు పెట్టారు. ప్రభుత్వానికి నా యొక్క సూచన ఏమిటంటే, దానికి కావలసిన ఫ్లోర్ ఏరియా ఇచ్చినా.. పార్కింగ్ ఏరియాకు, స్టిప్యులేషన్ ఏరియా కూడా ఎంతో ఉంటుంది, ఇప్పుడు, దానికంటే ఎక్కువ పార్కింగ్ కొరకు ఎవరైనా ముందుకు వస్తే, Community Recreation Centre ను ఇన్‌కార్పోరేట్ చేయడానికి, ఎవరైనా ముందుకు వస్తే, అక్కడ సెక్యూరిటీ స్టాఫ్‌కు క్వార్టర్స్‌ను కూడా ఇన్‌కార్పోరేట్ చేయడానికి ముందుకు వస్తే, అవి అమ్మకానికి కాకుండా, ఆ కాంప్లెక్స్‌లో ఉన్న సాధారణ సౌకర్యాలను ఉంచడానికి అదనపు ఫ్లోర్ కొరకు గాని, అదనపు పర్మిషన్ కొరకు గాని, బిల్డర్స్ ముందుకు వస్తే, ప్రభుత్వం సానుకూలంగా దానిని ఆహ్వానించవలసినదిగా తమరి ద్వారా కోరుతున్నాను.

రెండవది, బిల్లు నెం.28 గురించి, దీంట్లో సవరణను సింపుల్‌గా తీసుకువచ్చారు. ఇదివరకు ఇక్కడ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సెక్రటరీగా ఉన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌కు డా.సి.వి.ఎస్.కె.శర్మ గారు, ప్రస్తుతం మెట్రోపాలిటన్ సిటీకి జూనియర్ ఆఫీసర్ ఎవరో వచ్చినట్లున్నారు.

సా. 6-00

కాకపోతే, మంత్రిగారు చెప్పింది నా అవగాహన ప్రకారం కరెక్ట్ అయితే ఛీఫ్ కమీషనర్ పదవిలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఉన్నప్పుడు అక్కడ కూడా ఒక స్థాయి తక్కువైనా గానీ, అంత కంటె తక్కువ స్థాయి అయిన ప్రిన్సిపల్ సెక్రటరీ అక్కడ ఉండవచ్చునా? అంతకు ముందు ఉన్న హోదా వ్యక్తి గలవారైతే మంచిదని నా ఆలోచన. సెక్రటరీ ఉండవచ్చు, ప్రిన్సిపల్ సెక్రటరీ ఉండవచ్చు, స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఉంటే తప్పు ఏమిటి? డా.శర్మగారు ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్నారు, వారి స్థానంలో ఎస్పీ సింగ్‌గారు వచ్చారు. పొజిషన్‌లో ఎవరున్నా పనిచేయాలి. శర్మగారు అంత పెద్ద ఆఫీసర్ అయినా అదనపు ఛీఫ్ సెక్రటరీగా ఉన్నా, గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కు వచ్చిన తరువాత చాలా బ్రహ్మాండంగా పనిచేశారు. విస్తృతంగా అన్ని విషయాలను తెలుసుకొని ఇంప్లిమెంట్ చేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. అటువంటి సీనియర్ మోస్ట్ ఆఫీసర్‌ను హర్షించాలి తప్ప, అంతకన్నా చిన్న ఆఫీసర్‌ను తీసుకొచ్చి పెద్ద పదవి ఇవ్వడం మంచిది కాదు. ఇందులో ఎలాంటి యాంబిగ్విటీ లేకుండా చూడాలని నేను కోరుతున్నాను.

ఇకపోతే మెట్రో రైలు ప్రాజెక్టు చాలా హర్షించదగిన ప్రక్రియ. మొదటగా ఈ ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ తీసుకొచ్చిందని మనకందరకూ తెలుసు. ఢిల్లీ నగరంలో రవాణా చాలా కష్టతరంగా ఉన్నప్పుడు మొదట ఢిల్లీలో దీనిని చాలా విజయవంతంగా ప్రవేశపెట్టారు. దానిని అనుసరించి ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఒక మంచి ప్రణాళిక తయారు చేసి మెట్రో రైలు తీసుకొచ్చారు. కానీ దీని ప్రత్యేకతేమంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో తీసుకొచ్చారు. First of its kind in the country in implementing world class mass transport without giving any grant and instead of getting any payment from the private development. This is a global record which we have finalised వేరే చోట్ల ప్రభుత్వంనుంచి కొంత ఫీజు తీసుకుంటారు. కానీ మన గవర్నమెంటు ఏమి చేసిందంటే వారే మన గవర్నమెంటుకు కొంత ఫీజు ఇచ్చే సిస్టం మీద తీసుకొచ్చారు. ఇది చాల హర్షించదగిన విషయం . వేరే చోట్ల కూడా మెట్రో రైళ్లు వస్తున్నాయి. పీపీపీ టెండర్ సిస్టంను Planning Commission of India had appreciated our programme and it is advising other states also to follow our system. I strongly appreciate this system and it goes to the credit of our Government. Thank you very much, sir for giving this opportunity.

శ్రీ ఆర్.వెంకటరామిరెడ్డి : అధ్యక్షా, నేను ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఎందుకంటే హైదరాబాదు మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ అయిన తరువాత హైదరాబాదు మహానగరవాసుల కష్టాలు తీర్చడానికి డా.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో మున్సిపల్ శాఖామంత్రి శ్రీ రంగారావుగారు ఈ బిల్లును తీసుకొచ్చారు. మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ మూడు బిల్లులను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ జి.వెంకటరమణారెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఈ మూడు బిల్లులను సమర్థిస్తూ, అందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. రాష్ట్రంలో, హైదరాబాదు నగరంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు మహానగర పరిధి పెరగడాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటుచేస్తున్న ఈ మెట్రో రైలు రాబోయే తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ మెట్రో రైలును మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు, జూబ్లీ బస్ స్టేషన్‌నుంచి ఫలక్‌నుమా వరకు, హబ్సిగూడ నుంచి శిల్పారామంవరకు మూడు భాగాలు విస్తరించేందుకు ప్రతిపాదించినందుకు ధన్యవాదాలు . ఇంతకు ముందు ఎయిర్‌పోర్టు హైదరాబాదు నగరంలో మధ్యలో ఉండేది. కానీ దానిని శంషాబాదుకు మార్చడంవల్ల నగరానికి దూరంగా ఉంది. కావున మెట్రో రైలును ఎయిర్‌పోర్టు వరకు కూడా తీసుకెళ్లినచో విమాన సౌకర్యాన్ని ఉపయోగించుకొనేవారికి ఉపయోగంగా ఉంటుంది కావున మెట్రో రైలును ఎయిర్ పోర్టువరకు పొడిగించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, బిల్లు నం.27 మున్సిపాలిటీలకు సంబంధించింది. 1965 పురపాలక సంఘాల 230 వ పరిచ్ఛేదాన్ని మరియు అనుసూచి మూడును వదలివేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆ పరిచ్ఛేదాన్ని ఎందుకు వదలివేయవలిసి వచ్చింది? ఆ చట్టంలో ఏముంది? దానికి సంబంధించిన వివరణ కూడా ఇస్తే అర్థం చేసుకొవడానికి అవకాశముంది. జనరల్‌గా నాలుగు మాటలు మాట్లాడి భారాలు వేసే పరిస్థితిగా ఉంది. అందులో ఏముందో అర్థం చేసుకొని అధ్యయనం చేయడానికి కూడా అవకాశముంటుంది. మంత్రిగారు దీనిమీద కొంచెం వివరణ ఇవ్వాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో ప్రభుత్వం తెలివిగా ప్రజలమీద భారాలు వేస్తున్నారు. ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటి, ప్రజలమీద అర్థం కాకుండా భారాలు వేస్తున్నది. ఇది కూడా అందులో భాగమేమోనని నా అనుమానం . దీనికి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ప్రజలమీద ఏ రకంగా భారం వేయడం మంచిది కాదు. ప్రజలమీద ఎటువంటి భారం వేసినా అందుకు మేం వ్యతిరేకత తెలియజేస్తున్నాం . ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

బిల్లు నం.28 మరియు 30 ల విషయంలో మాకెటువంటి అభ్యంతరం లేదు. పెద్దలు కమలాకరరావుగారు కొన్ని సూచనలు చేశారు. వాటిని పరిశీలించాలని నేను కూడా కోరుతున్నాను. మెట్రో రైలుకు సంబంధించిన బిల్లును కూడా నేను సమర్థిస్తున్నాను. దానికి సంబంధించిన ఫైనాన్షియల్ మెమోరాండం సభకు సమర్పించలేదు. ఎందుకంటే, ఇది చాలా పెద్ద బిల్లు. ఇటువంటి పెద్ద బిల్లును సరైన అధ్యయనం లేకుండా చర్చించకుండా సభలో పెట్టడం మంచిది కాదు. ఇందులో ముఖ్యంగా ఒక అంశాన్ని తమ దృష్టికి తీసుకొస్తున్నాను. జనరల్ నిబంధనలలో ఖరారు నిబంధనలకు లోబడి, అట్టి ఖరారును పురస్కరించుకుని నియమించబడిన ట్రామ్‌వే ఆపరేటర్ ప్రయాణ ఛార్జీలను వసూలు చేసుకోవడానికి హక్కు కలిగి ఉండును అని ఉంది. ప్రయాణ ఛార్జీలు వసూలు చేసుకొనే హక్కు, ప్రజలమీద భారాలు వేసే హక్కు కూడా వారికి కలిగింది. అట్లా ప్రజలమీద భారాలు వేసే హక్కు వారికి అప్పజెప్పిన తరువాత ప్రభుత్వ అజమాయిషీ ఏమిటి? ఈ విధంగా చట్టంలో అనేక లొసుగులున్నాయి. ఆదరాబాదరాగా ఇంత పెద్ద బిల్లును ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసం . బిల్లును మంజూరు చేయడం వరకు మంచిదే. అంతవరకు సంతోషం . ఇందులో అనేక అభ్యంతరకరమైన అంశాలున్నాయి. కావున వీటిని పునరాలోచించవలసిన అవసరముంది. సమయమంటే ఇంకా ఎక్కువ చర్చించడానికి అవకాశముంటే బాగుండేది కావున పునరాలోచించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.మోహనరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు, ఫలక్‌నుమా నుంచి జూబ్లీ బస్ స్టేషన్‌వరకు, శిల్పారామంనుంచి హబ్సిగూడ వరకు ఏర్పాటుచేసేందుకు బిల్లులో పొందుపరచారు. దీని ఏర్పాటువలన ఎటువంటి వాతావరణ కాలుష్యం ఉండదు. అంతేగాకుండా మంచి రవాణా సౌకర్యాన్ని ప్రజలకు చక్కగా కల్పించబడుతుంది. నగర రోడ్లపై వత్తిడిని కూడా తగ్గిస్తుంది కావున ఇది చాలా చక్కటి బిల్లు అని నేను మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా మెట్రో రైలుపై ఇంకాస్త కసరత్తు చేసి సెక్రటేరియట్ దగ్గరకు, ఉస్మానియా యూనివర్సిటీ దగ్గరకు, సికింద్రాబాదు రైల్వే స్టేషన్‌కు కలిపే విధంగా ఉంటే బాగుంటుంది. ఢిల్లీలోని మెట్రో రైలు చాలా బ్రహ్మాండంగా ఉంది. ఆ పద్ధతిలో ఇక్కడ కూడా పరిశీలించి మిగిలిన ప్రాంతాలను కూడా లింక్ చేయాలని కోరుతున్నాను.

సా.6.10

ఈ బిల్లులో అన్నీ బాగానే ఇచ్చారు కానీ, డబ్బు ఎంత ఖర్చవుతుంది అనేటువంటిది పొందుపరచ లేదు. ఇప్పటికైనా మీ దగ్గర వివరాలు ఉంటే ఎన్ని కోట్లు ఖర్చవుతుందనేది చెబితే ఒక అవగాహనకు రావడానికి అవకాశం ఉంటుంది. ఏది ఏమైనా గానీ మంచి బిల్లులు పెట్టినందుకు రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వాన్ని ముఖ్యంగా రంగారావు గారిని అభినందిస్తున్నాను.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు : అధ్యక్షా, రాష్ట్రంలో పెరుగుతున్న అర్బనైజేషన్ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల్లో భాగంగా ఈ మూడు బిల్లులు కూడా ఉన్నాయని భావిస్తున్నాను. ఈ విధంగా ప్రజల అవసరాలు గుర్తించి వారి కోసం కావలసిన సకల సౌకర్యాలు కల్పించడం కోసం ప్రవేశ పెట్టిన ఈ మూడు బిల్లులను కూడా మనసా, వాచా నేను సమర్థిస్తూ ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తున్నాను. ఉదాహరణకు హైదరాబాదు నగరాన్ని తీసుకుంటే జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. ఈ పెరిగిపోతున్న జనాభా తద్వారా పెరుగుతున్న రవాణా, ట్రాన్స్‌పోర్టేషన్, రోడ్ల బ్లాకేజ్ వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మాస్ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ని ఈ మహా నగరంలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మెట్రో రైలును తీసుకొని

రావడం జరిగింది. ఈ మెట్రో రైలుని తీసుకొని వచ్చే ప్రక్రియలో పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ ఉంటుంది. ఈ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్పులో మెట్రో రైలుని ఎవరైతే ఆపరేటర్ నడుపుతారో అంటే దాంట్లో తప్పనిసరిగా ప్రభుత్వం కూడా ఉంది. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ అని అంటే రేట్లు పెంచే విషయంలో గానీ, తగ్గించే విషయంలో గానీ అక్కడ తీసుకోవలసిన చర్యల్లో గానీ అన్నింటిలో Government is also owner in that. కాబట్టి నాకు తెలిసినంత వరకూ ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తుందనే ఆలోచన మాకు లేదు కాబట్టి తప్పనిసరిగా దీంట్లో ప్రభుత్వం నిర్ణయించే పాత్ర ఉంది కాబట్టి, పార్ట్నర్‌షిప్పుగా ఉంది కాబట్టి తప్పనిసరిగా ఈ బిల్లుని మేము సమర్ధిస్తూ, ఈ ట్రాన్సిట్ సిస్టమ్ నగరానికే కాకుండా రాష్ట్రంలో ఉన్న మిగతా నగరాలలో కూడా అవసరాలకు అనుగుణంగా ఎక్కడెక్కడైతే ఏర్పాటు చేసుకోవాలో దానికి అనుగుణంగా అన్ని అంశాలు ఈ బిల్లులు ఉన్నాయి. కాబట్టి ఈ బిల్లును సంపూర్ణంగా సమర్ధిస్తున్నాను. అలాగే మిగతా బిల్లులు కూడా నగరాభివృద్ధి కోసమే చేస్తున్నారు కాబట్టి, ప్రజల అవసరం కోసం చేస్తున్నారు కాబట్టి ఈ మూడు బిల్లులను అభినందిస్తూ, ఆహ్వానిస్తూ ప్రభుత్వం ప్రజల అవసరం కోసం తెచ్చిన ఈ బిల్లుని, చర్యలను అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన మూడు బిల్లులను సంపూర్ణంగా సమర్ధిస్తూ, ముఖ్యంగా ఆయన ప్రవేశ పెట్టిన మూడు బిల్లుల్లో మెట్రో రైలు గురించి ప్రత్యేకమైన ఫోకస్ పెట్టాలనే ఆలోచనతోటి నేను మాట్లాడుతున్నాను. అధ్యక్షా, హైదరాబాదు నగరం కాలుష్య కోరల్లో చిక్కుకోవడం వలన ప్రజానీకం ఎంత ఇబ్బంది పడుతున్నదో మనందరికీ తెలియనిది కాదు. ఈనాడు ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి వెళ్లడానికి సుమారుగా రెండు గంటలు పట్టే పరిస్థితి ఉంది. మేము ఉన్న అమీర్‌పేట నుంచి అసెంబ్లీకి రావాలంటే ఖాళీ సమయాల్లో అయితే కనీసం గంట పడుతుంది. అదే ఆఫీసుల టైములో అయితే కనీసం రెండు గంటలు పట్టే ఈ పరిస్థితిని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి జంట నగరాల్లో ఉన్నటువంటి ప్రజానీకానికి కాలుష్య రహిత రవాణాని చౌకగా ఇవ్వాలనే ఆలోచనతో తీసుకున్న నిర్ణయం ఎంతైనా ప్రశంసనీయం, హర్షనీయమని నేను నాయొక్క భావాన్ని తెలియచేస్తున్నాను.

ఈ మెట్రో రైలు ప్రాజెక్టుని ఒకసారి చూసినట్లైతే సాధారణంగా build operate and transfer అనే system ని మనం అనేక సందర్భాల్లో ప్రాజెక్టుల నిర్మాణంలో చూశాం. సాధారణంగా ప్రభుత్వం నుంచి కొంత గ్రాంటు ఇచ్చి ఆ కాంట్రాక్టరు కొంత కాలం నడిపించిన తరువాత మరలా మనకు హ్యాండోవర్ చేస్తారు. కానీ దీనిలో ఉన్న గొప్పదనం ఏమిటంటే ఇంత చక్కని రెస్పాన్సు వస్తుందని ప్రభుత్వం గానీ, మనం గానీ ఊహించలేదు కనీసం మన ఊహల్లో కూడా లేదని మనవి చేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ టెండర్లని పిలిపించి దాంట్లో ప్రీ క్వాలిఫైడ్‌గా 5గురిని ఎంపిక చేసి వారిలో ఉన్న నలుగురు దాన్ని బ్రీచ్ చేసినప్పుడు నవభారత్ కన్సార్టియం అనే వారు మన నుంచి ఏ విధమైన గ్రాంటు ఆశించకుండా 35 సంవత్సరాల కాల వ్యవధికి రు.30311 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే విధంగా వారు కోట్‌చేయడమనేది మన ఊహలకు అందని విషయమని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇది ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, ఈ ప్రజానీకానికి గానీ ఎంతో ఉపయోగపడే వ్యవహారమని మనవి చేస్తున్నాను. కానీ ఇంత సౌలభ్యం ఉన్నప్పటికీ మూడు మార్గాల్లో మెట్రో రైలు రూటు వేసినప్పటికీ కూడా ఇంకా కొన్ని ప్రాంతాల్లో వేయవలసిన అవసరం ఉంది. ఇవాళ సభలో ఒక సభ్యుడు లేవనెత్తినట్లుగా నేను కూడా దాన్ని సపోర్ట్ చేయడం జరిగింది. మియాపూర్ నుంచి పటాన్‌చెరుకి కూడా దీనిని పొడిగించాలనే ఆలోచన గానీ చేసినట్లైతే, ముఖ్యంగా పటాన్‌చెరు లాంటి పారిశ్రామిక వాడల్లో నివసిస్తున్న సామాన్యులకు కూడా ఇది అందుబాటులో ఉండడం ద్వారా, అది పూర్తి అయ్యే కాలపరిమితి 2012వ సంవత్సరానికి సుమారుగా 14 లక్షల మందికి ఏ విధమైన కాలుష్యం లేకుండా రవాణా సౌకర్యం కల్పించే విధంగా అతి

చక్కని ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ని ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతైనా మనందరికీ ఆనందదాయకమని మనవి చేస్తున్నాను.

ఇటువంటి చక్కని ప్రాజెక్టు రూపకల్పనలో ప్రభుత్వానికి అదనంగా రు.30311 కోట్లు ఆదాయం వస్తున్నది. కానీ ఈ ప్రైవేట్, పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్పులో రాబోయే రోజుల్లో సామాన్యుడికి భారం కాకుండా ప్రభుత్వం జాగరుకతతో ఉండాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎక్కువ రేట్లు పెట్టినట్లైతే సామాన్యుడికి అందుబాటులో ఉండదు. ఈనాడు రు.30311 కోట్లు ఆ కాంట్రాక్టర్లు మనకు ఇవ్వడం జరుగుతున్నప్పుడు వారి చేతిలో పగ్గాలు ఇచ్చినట్లైతే సామాన్యుడికి భారంగా ఉంటుంది. దయనీయమైన పరిస్థితిలో ఉంటుంది. కాబట్టి ఈ సేఫ్‌గార్డులు, రక్షణలన్నీ కూడా మంత్రి గారు దృష్టిలో పెట్టుకొని ఈ అగ్రిమెంటు విషయంలో ముందుకు వెళ్లాలని మనవి చేస్తూ, మిగిలిన రెండు బిల్లుల విషయాల్లో కూడా నా సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.శేషారెడ్డి : అధ్యక్షా, భాగ్యనగరానికి ఒక మణిహారం లాంటి ఈ యొక్క మెట్రో రైలు అనే మంచి విధానం ప్రవేశ పెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి గారికి చెందుతుంది. అలాగే మన మంత్రివర్యులకు కూడా చెందుతుంది. ఎందుచేతనంటే మిత్రులు రాజు గారు ఇప్పుడే చెప్పారు. బయట నుంచి వచ్చిన మా బోటి వాళ్లకు హైదరాబాదు ఎందుకు వచ్చామా అనిపిస్తుంది. ఒక 5 కిలోమీటర్ల దూరం వెళ్లాలంటే గంట, రెండు గంటలు పడుతుంది. పూర్తి కాలుష్య వాతావరణంలో వెళ్లడానికి కష్టమౌతున్న ఈ రోజుల్లో మెట్రో రైలు మూలంగా కాలుష్యానికి దూరంగా అతి తక్కువ టైములో, అతి తక్కువ ఖర్చు తోటి సామాన్య మానవుడు కూడా వెళ్లేటువంటి అవకాశం కలుగచేస్తున్నటువంటి ఈ మెట్రో రైలుకి నేను ఒక ఎంఎల్‌సీ గా ఆహ్వానం పలుకుతున్నాను. అయితే ఈనాడు మనం చూస్తున్నాం ఒకప్పుడు ఈ ప్రాజెక్టు ప్రారంభించే ముందు ప్రభుత్వం యొక్క కంట్రిబ్యూషన్ చాలా ఎక్కువగా ఉంటుందని ఆలోచించారు, భయపడ్డారు. అయితే అధికారుల యొక్క కృషి వల్ల, ఆలోచనల వల్ల ఈ రోజు ప్రభుత్వం ఇవ్వవలసింది పోయి ప్రభుత్వానికే రు.30311 కోట్లు ఆ కంపెనీ ఇస్తుందంటే, దానిలో కష్టపడిన అధికారులను, వ్యక్తులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అయితే ఈనాడు ఒక ప్రాంతం నుంచి మనం మార్కెట్‌కి వెళ్లాలన్నా, వస్తువుల కొనుగోలుకి వెళ్లాలన్నా చాలా కష్టమౌతున్న ఈరోజుల్లో, ప్రతి మెట్రోపాలిటన్ రైల్వేస్టేషన్‌లో కూడా పెద్ద, పెద్ద కమర్షియల్ కాంప్లెక్సులు పెట్టి అన్నీ రకాల సదుపాయాలు ఏర్పరచడం వలన ఒక ఉద్యోగస్థుడు దారిలో వెళుతూ రైల్వే స్టేషన్‌కి వెళ్లి టికెట్ కొనుక్కుని ఆ మార్కెట్‌కి వెళ్లి ఆ సామాను కొనుక్కుని నేరుగా ఇంటికి వెళ్లే సదుపాయాన్ని కల్పిస్తున్నటువంటి ఇది ఒక మంచి బృహత్తర ప్రణాళిక.

సా. 6.20

అయితే ఇప్పుడే రాజుగారు చెప్పారు ముప్పై మూడు వేల కోట్ల రూపాయలు తిరిగి ఆ కంపెనీ మన రాష్ట్రానికి ఇస్తుందంటే అందులో ఎంత లాభం ఉంటుంది ఒకసారి ఆలోచించి, ఆ లాభం కోసం ప్రభుత్వం ఆలోచించకుండా ధరలను తగ్గించి సామాన్య మానవుడు సైతం ఆనందంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కలుగజేస్తే ఈ మెట్రో రైలు యొక్క లక్ష్యం సార్థకమవుతుంది . అందువల్ల అటువంటి సంతకాలు చేస్తారని ఆశిస్తూ నాకు తెలిసినంత వరకు ఈ యొక్క మెట్రో రైల్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్‌గా M.V.S.Reddy అనే ఒక IAS అధికారి కష్టపడి పనిచేయడం జరిగింది. అతనిని మరియు అతని యొక్క మిత్ర బృందాన్ని కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను .

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు మూడు బిల్లులను ప్రవేశపెట్టారు . మొదటి రెండు బిల్లులు ఏవైతే ఉన్నాయో అందులో ఒకటేమో బిల్డింగుల కన్‌స్ట్రక్షన్ గురించి, దాని మీద కూడా సుధీర్ఘంగా చర్చ జరగవలసి ఉండింది, ఎందుకంటే హైదరాబాదు వంటి మహా నగరంలో ఎక్కడ చూసినా కట్టడాలు బాగా పెరుగుతున్నాయి, ఆ యొక్క కట్టడాలను క్రమబద్దీకరించడం కోసం గాను ఈ యొక్క బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతోంది . అంతే కాకుండా ఇతర మునిసిపాలిటీలలో కట్టడాలు ఒక క్రమబద్దీకరణ జరిగే రీతిగా ఈ బిల్లు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం . అదే విధంగా మా కమలాకర్‌రావు గారు చెప్పినట్లుగా ప్రిన్సిపాల్ సెక్రటరీ, చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉన్నప్పటికి కూడా వాళ్లు ముగ్గురు కూడా ఈ యొక్క హైదరాబాదు మహా నగరంలో ఆ విధమైన అధికారి ఉండటం కూడా ఎంతో సముచితమైన అంశం కాబట్టి మళ్లీ కొన్ని మార్పులు జరిగే ప్రమాదం ఉన్నదన్న భావన వస్తున్నది, ఆ విధంగా జరుగకుంటే బాగుంటందనే మాట మేం కూడా గమనిస్తున్నాం . మూడవది మెట్రో రైల్ ప్రాజెక్టు గురించి దీంట్లో ఇంతవరకు మాత్రం 'న భూతో న భవిష్యత్' అనే రీతిగా ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా ప్రైవేట్ పార్ట్నర్స్‌తోని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్స్‌గా ఈ ప్రాజెక్టు రావడం ఎంతో ముదావహమైన విషయం . అంతే కాకుండా ఒక్క పైసా ఖర్చు కాకుండా అదనంగా రాష్ట్ర ప్రభుత్వానికే డబ్బులు రావడం అనేది ఇంత వరకు మనం చేపట్టిన ఏ పథకంలో కూడా లేదు . ఈ పథకంలో అదనంగా డబ్బు రావడం అంటే ఎంతో గొప్ప విషయం కాబట్టి మంత్రిగారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను అసలు డబ్బు ఎట్లా వస్తుంది అనేది స్పష్టం చేయాల్సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను . ఇక రెండో అంశం గ్యాంగ్వే నిర్మాణంలో ఏదైతే స్థలం కోల్పోతున్నామో ఆ స్థళానికి సంబంధించింది లీజ్ కాంట్రాక్ట్ ఏదైతే ఉన్నదో ఆ యొక్క విధానం ఏ విధంగా ఉంటుంది, అసలు ఆ భూమి సేకరించిన తర్వాత ఆ నిర్వాహకులకు, ఆ కాంట్రాక్టరుకే ఉంటుందా లేక లీజ్ విధానం ఏమిటి అనేది కూడా స్పష్టంగా వివరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను .

ఇక టిక్కెట్ విషయంలో సామాన్యమైన మనిషికి కూడా అందుబాటులో ఉండే రీతిగా టిక్కెట్ ఉండాలి . ఎందుకంటే మేం గతంలో మెట్రో రైలు ప్రాజెక్టు డైరెక్టర్ గారితో మాట్లాడినప్పుడు కేవలం రూ.15/- లోపలనే టిక్కెట్ ధర ఉంటుందని చెప్పారు . కాబట్టి ఆ విధమైన పరిమితమైన రేట్లలో ఉన్నప్పుడు మాత్రం సామాన్య జనానికి ఎక్కువగా ఉపయోగంగా ఉండే అవకాశం ఉంటుంది . కాబట్టి సాధాకరణమైన పబ్లిక్ కన్వీనియన్స్ కొరకు రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఆ రేట్లకు లోబడి ఇంకా తక్కువగా ఉంటే బాగుంటుంది. అంతే కాకుండా కంట్రాక్టరుకే పూర్తి అనుమతిని ఇచ్చినట్లుగా ఈ యొక్క బిల్లులో పొందుపర్చడం జరిగింది . అట్లా జరుగకుండా కొద్దిగా జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ ప్రత్యేకంగా నా నియోజక వర్గంలో ఇంత పెద్ద ప్రాజెక్టు రావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని కూడా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కోనేరు రంగారావుః గౌరవ సభ్యులు అందరూ ఈ మూడు బిల్లులను సమర్థిస్తూనే కొన్ని సందేహాలను, సూచనలను కూడా ఇవ్వడం జరిగింది . అవన్నీ కూడా మేం దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో వ్యవహరిస్తాం . కమలాకర్ రావు గారు ఈ బిల్లు GHMC కి సంబంధించింది కాదు HMDA కి సంబంధించింది . HMDA కమీషనర్‌గా స్పెషల్ చీఫ్ సెక్రటరీ కాని, ప్రిన్సిపాల్ సెక్రటరీ కాని చివరికి సెక్రటరీ స్థాయిలో అయినా సరే ఉండటానికి ప్రొవిజన్ ఏర్పాటు చేస్తున్నాం , ఒక అవకాశం కల్పించాం, అంతే తప్ప వాళ్లు లేకుండా వీళ్లనే వేయాలి అనేది ఏమీ లేదు . ఒక సందర్భంలో ఎప్పుడైనా విధి నిర్వహణకు అధికారులు లేనప్పుడు అక్కడ ఆ క్యాడర్ లభ్యం కానప్పుడు సెక్రటరీ అయినా ఈ విధి నిర్వహణకు అనుకూలంగా ఉండేటట్లుగా పరిపాలనా సౌలభ్యం కొరకు ఏర్పాటు చేశామే తప్ప ప్రిన్సిపల్ సెక్రటరీని, స్పెషల్ చీఫ్ సెక్రటరీని కాదని ఒక్క సెక్రటరీనే వేసుకుని పాలించాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు . అందుకని అవకాశం కోసం ఈ విధమైన బిల్లు తేవడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను .

సభ్యులు కమలాకర్‌రావు గారు అడిగినట్లుగా ఎక్కువగా భూమి చూపించి వాటికి కమ్యూనిటీ స్పేస్ ఎక్కువగా కల్పించిన వారికి తప్పకుండా అవకాశం కల్పిస్తాం . ప్రభుత్వానికి కో-ఆపరేట్ చేసి వారు ప్రభుత్వానికి ఇబ్బంది కల్గించకుండా వారు ఆ విధమైన సహాయ సహకారాలు అందించినట్లైతే వారికి సహాయం చేయడానికి తప్పకుండా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని నేను మనవి చేస్తున్నాను . సభ్యులు వెంకటరామా రెడ్డిగారు పూర్తిగా సమర్థించారు, వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అదే విధంగా సభ్యులు వెంకటరామా రెడ్డి గారే మెట్రో రైలు ఎయిర్‌పోర్టు వరకు పొడిగించనున్నారు, ఫేజ్-2 లో పొడిగించడం చేయాలని అన్నారు . తప్పకుండా ఫేజ్-2 లో సభ్యులు చెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకొని మొదటి దశలో జరుగుతున్నది జరిగిన తర్వాత, జరుగుతుండగానే ఉన్నటువంటి పరిస్థితులను ఆలోచించి రెండవ దశలో గౌరవ సభ్యులు చేసిన సూచనల ప్రకారం తప్పకుండా extend చేయటానికి ఆలోచన చేస్తామని తమరికి మనవి చేస్తున్నాను .

సభ్యులు సీతారాములు గారు Sec.230 ఎందుకు వదిలివేయాలి అని అడిగారు. Sec.230 లో బిల్డింగ్ రూల్స్ ఉన్నాయి . దానిలో ప్రజలకు భారం వేసే ప్రసక్తే లేదు . అందుచేత కొత్త రూల్స్ వస్తున్నాయి కాబట్టి Sec.230 తొలగించవలసి ఉన్నది తప్ప ప్రజల మీద భారం వేయడానికి కాని, ప్రజలకు ఇబ్బంది కల్గించడానికి చేసినటువంటి ప్రయత్నం కాదు అని పెద్దలు సీతారాములు గారికి చెబుతున్నాను . సభ్యులు సీతారాములు గారికి నేను మనవి చేసేది ఏమిటంటే ఈ బిల్లు కేవలం హైదరాబాదుకే సంబంధించింది కాదు . ఫైనాన్షియల్ మెమోరాండం ఇవ్వలేదు అని చెప్పారు . ఇది రాష్ట్రమంతటికీ విస్తరించే విధంగా ఈ బిల్లును పెట్టాం . దీనికి ఎంత ఖర్చు అవుతుంది, ఎట్లా వస్తుంది అని పెద్దలు అడిగారు . వారికి తెలిసింది కనుక ఆ విధమైన మెట్రో రైలు హైదరాబాదుకి సంబంధించినటువంటి మెమోరాండం మా దగ్గర ఉంది . కాని రాష్ట్రమంతటికీ సంబంధించింది కనుక భవిష్యత్తులో వీటన్నింటి మీద మనం ఇవ్వాళ ఫైనాన్షియల్ మెమోరాండం తయారు చేసి సబ్‌మిట్ చేయడం అనేది సాధ్యం కాదు . ఆ ఉద్దేశ్యంతో చేసిందే తప్ప మరొకటి కాదు అని చెప్పి పెద్దలు సీతారాములు గారికి తెలియజేస్తున్నాను . అదే విధంగా సభ్యులు సీతారాములు గారు అడిగారు. చార్జీలు ప్రైవేటు కంపెనీ వాళ్లు వసూలు చేస్తారు వాటిని నిర్ణయించేది మాత్రం ప్రభుత్వమే . ఈ యొక్క చార్జీలను నిర్ణయించడానికి ఒక కమిటీని వేసి మినిమమ్ రూ.8/- , మ్యాగ్జిమమ్ రూ.19/- ఉండేటట్లుగా మేం నిర్ణయించాం . ఆ రేట్లు మాత్రమే వాళ్లు వసూలు చేసుకోవాలి. ఇది నిజంగా ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం . ఇప్పుడు ప్రభుత్వం వారు మనకు రోడ్లు వేస్తారు, ప్రభుత్వం ఆపరేట్ చేస్తారు మనం కూడా కొంత షేర్ ఇవ్వాల్సి ఉంటుంది . అలా కాకుండా చరిత్రలోనే ఒక ప్రత్యేకమైన విధిగా ఇవ్వాళ ఈ నిర్ణయం చేయడం జరిగింది . మనం నిర్ణయించిన రేట్లను మాత్రమే వాళ్లు వసూలు చేయాలి తప్ప వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేయడానికి వీలు లేదు . ఎప్పటికప్పుడు దాని మీద చెకింగ్ ఉంటుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను . సభ్యులు మోహన్‌రెడ్డిగారు సికింద్రాబాదు రైల్వే స్టేషన్‌కు లింక్ ఏర్పాటు చేస్తారా అని అడిగారు సిటీలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్స్‌కు, బస్ స్టాండులకు సాధ్యమైనంత వరకు లింక్ ఏర్పాటు చేస్తున్నాం .

సా. 6.30

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైనాన్స్ వివరాలు రూ. 12,132.00 కోట్లు ఖర్చవుతుంది. అయితే ఇందులో ఒక్క రూపాయి కూడా మనం ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. వారే ప్రభుత్వానికి నిర్మాణం చేసిన తరువాత రూ. 30,311.00 కోట్లు ఇస్తున్నారు. వారే ప్రాజెక్టును నిర్మించుకుని, ప్రభుత్వం వారికిచ్చినటువంటి లీజ్ ప్రకారం పని పూర్తయిన తరువాత వాళ్లు వెళ్లిపోతారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, ఆర్థికంగా ప్రజలపై భారం వేస్తారు కదా.

శ్రీమతి సి.హెచ్. గంగా భవాని: సార్, ఏది మాట్లాడినా వారు వితండవాదంగానే మాట్లాడతారు.

శ్రీ కోనేరు రంగారావు: శ్రీ చేరుపల్లి సీతారాములు గారు, ప్రజల పై భారం వేయడం జరగదు. You are a communist and socialist. When we are going to do something for the people, they must carry some thing. ఏదైనా, ప్రజలకు భారమైతే అప్పుడు మాట్లాడండి. అంతేగాని, ప్రజలపై భారం వేసే ప్రసక్తే లేదు. కనుక ఆ భారం వేయకుండా, కావల్సిన చర్యలన్నీ కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు పఠన్‌చెరు వరకు మెట్రో రైల్‌ను పొడిగించనున్నారా అని అడిగారు. ఈ విషయమై ఉదయం కూడా సభకు తెలియజేశాం. ఇప్పుడు కూడా చెబుతున్నాను. బాలనగర్, పఠాన్‌చెరు, ఇవన్నీ కూడా పరిశ్రమల కేంద్రాలుగా ఉన్నాయి. వారందరికి కూడా అవకాశాన్ని కల్పిస్తూ, మొదటి దశ పనుల అనంతరం ప్రభుత్వం రెండవ దశలో పరిస్థితులను బేరీజు వేసి ప్రజల సౌకర్యార్థం తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారే చార్జీల విషయమై కూడా మాట్లాడారు. నేను ఈ సందర్భంగా చెప్పేదేమిటంటే ప్రజలపై ఏ విధమైన భారం పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంది. అందుకు ఒక వైపు చెకింగ్ కమీషనర్ వుంటాడు. మనమే చార్జీలు నిర్ణయించి, అమలు జరుగుతుందా, లేదా అనే విషయాలను పర్యవేక్షించడం కూడా జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను. శ్రీ యన్. శేషారెడ్డి గారు మాట్లాడుతూ, సాధారణ మానవునిపై చార్జీలు భారం కాకుండా చూడవలెనని అన్నారు. సామాన్య మానవునికి ఎటువంటి భారం పడదని ఇది వరకే చెప్పడం జరిగింది. సామాన్యుడికే కాదు. ఎవరు రైలులో ప్రయాణం చేసిననూ కూడా వారిపై భారం పడదు. అందుచేత, పెద్దలు, సందేహపడనవసరం లేదు. వారిచ్చిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటాం. కనుక ఈ మూడు బిల్లులను కూడా తమరందరు చెప్పినట్టుగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం లీజ్ విషయమై మంత్రి గారు సమాధానం చెప్పవలసి వుంది.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, లీజ్‌కు సంబంధించి, ప్రభుత్వమే లీజ్‌కు ఇస్తుంది. ప్రభుత్వానికి కంట్రోల్ చేయుటకు హక్కు వుంటుంది మరియు ప్రభుత్వానికి హక్కు భుక్తమై వుంటుంది. ఈ నిర్మాణానికి కావల్సిన విధంగా లీజ్‌కు ఇచ్చి లీజ్ పిరియడ్ అయిన తరువాత, లీజ్ పిరియడ్ దాదాపు 35 సంవత్సరాలుంటుంది. వారు నిర్మాణం చేసినటువంటి రైల్వే స్టేషన్ గాని, కట్టడాలు గాని, లేక వారు చేస్తున్నటువంటి పనులైన గోడలు గాని, నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం గాని తదితర సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. వారికి లీజ్‌పై మాత్రమే ఇస్తాం. భూమిపై సర్వ హక్కులు ప్రభుత్వానికే వుంటాయి. మనకు లీజ్ పిరియడ్ 35 సంవత్సరాల కాలం పూర్తిఅయిన తరువాత అన్ని హక్కులు మనవే. అందు చేత ఈ బిల్లుల్ని ఏకగ్రీవంగా సమర్థించిన సభ్యులకు నేను హృదయపూర్వకమైనటువంటి ధన్యవాదాలు, నమస్కారాలు తెలియజేస్తూ గౌరవ సభ్యులు సూచించిన సూచనలను కూడా తప్పకుండా గౌరవిస్తామని నేను మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, ఈ బిల్లును నేను క్షుణ్ణంగా చదివాను. ఎక్కడ చూసినా గాని, మీరు ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చే అవసరం ఇందులో నాకు కనబడలేదు. ఈ సందర్భంగా ఒకటే మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఏమిటంటే, ఆర్డినెన్స్ తీసుకువచ్చి తొందరపాటుగా బిల్లులను ఆమోదానికి వుంచాల్సిన అవసరమేమొచ్చిందని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఇది అతి పెద్ద వెంచర్ కాబట్టి దీన్ని నాకు

తెలిసినంత వరకు, సెలెక్టు కమిటికి పంపించి, సెలెక్టు కమిటితో ఎగ్జామిన్ చేయించి, తదుపరి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ కోనేరు రంగారావు: శ్రీ చుక్కా రామయ్య గారు, బిల్లుపైన కదా మీ అభిప్రాయం. అవసరముంది కాబట్టే దీనికి కావల్సినటువంటి అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు మనం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అది ఏర్పాటు చేయాలంటే తప్పకుండా మనం ఆర్డినెన్స్‌ను తీసుకువస్తేనే మనకు హక్కు కల్గుతుంది. దానిపై అధికారం కల్గుతుంది. ఈ నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్టును తయారు చేయడానికి ప్రభుత్వానికి అధికారం కావాలి కనుక తొందరగా ఆనాడు అవసరాన్ని బట్టి ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగిందని నేను పెద్దలు, శ్రీ చుక్కా రామయ్య గారికి తెలియజేస్తున్నాను. వేరే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఇప్పుడు కూడా దాని వల్ల జరిగిన నష్టమేమి ఉన్నది. ఆనాడు ఆర్డినెన్స్ దానికి ఇప్పించాం. ఈనాడు దానికి కావల్సినటువంటి కార్యక్రమాలను పూర్తి చేశాం. దానిని ఇప్పుడు సభలో సభ్యుల ఆమోదానికై ఉంచాం. దాని వల్ల జరిగిన నష్టం ఏమి లేదు. ఆర్డినెన్స్ ఇచ్చినందువల్ల, ఈ విధమైనటువంటి పొరపాట్లు జరిగినాయని, తొందరగా మీరు ఆర్డినెన్స్ ఎందుకు ఇచ్చారని, ఇప్పుడు సభ జరుగుతోంది కదా, ఇప్పుడు ఇవ్వొచ్చు కదా అంటే, మళ్లీ సభలో పెట్టి దానిపై చర్చించి, ఈ నిర్ణయాన్ని తీసుకోవాలంటే ఇంకా రెండు సంవత్సరాల కాలం పడుతుంది. అందువల్ల ఇది చాలా ప్రిస్టీజియస్ ప్రాజెక్టు కనుక ఈ ప్రాజెక్టును మనం తొందరగా ఫైనలైజ్ చేసుకోవాలి కనుక, ప్రారంభించాలి కనుక మేము ఆ ఉద్దేశంతో ఆర్డినెన్స్‌ను ఆమోదం కొరకు ఉంచి ఆమోదించేటట్టు చేశాం తప్ప, దీనిలో ఏ విధమైన దురుద్దేశం లేదని తమరి ద్వారా పూజ్యులైన శ్రీ చుక్కా రామయ్య గారికి తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: L.A. Bill No. 27. Now the question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: L.A. Bill No. 28. Now the question is:

"That the Andhra Pradesh Metropolitan Development Authority (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Metropolitan Development Authority (Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Metropolitan Development Authority (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: L.A. Bill No. 30. Now the question is:

"That the Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 to 84, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 84, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 84, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2 to 84, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR. CHAIRMAN: Now the House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. on Friday, the 05th September, 2008.

(The House then adjourned at 6.42 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 05th September, 2008)

- - - - -